Registered No. 1118

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 27 ★ మదరాసు 24-1-41 శుక్రవారము MADRAS, FRIDAY JANUARY 24, 1941 ★ No. 288

ఏజంట్లు కావలెను

పట్టుగుడ్డలు, మర్లింగులు, చీరెలు, సూటు వివిధరకములు చిల్లరగా, టోకుగా ఆంధ్ర ఏజంట్లు కావలెను. పూర్తివివరములకు నమూనాలకు వ్రాయుడు.
Golden Eagle Knitting, Ludhiana.

నృత్యము, సంగీతము మరియు కళోపాసకులకు గొప్ప తరుణము.

జనవరి 31-వ తేదీ శుక్రవారంనుంచి ఫిబ్రవరి 5 తేదీవరకు
ప్రతిదినము 2 ప్రదర్శనములు. సాయంత్రం 6-15 గంll మరియు రాత్రి 9-30 గంll

AT SAGAR
-:సాగర్ లో:-
(న్యూ థియేటర్సువారి)
లీలా దేశాయి
మరియు
వారి నాట్యబృందముచే
స్టేజిమీద నాట్యప్రదర్శనములు
జరుపబడును

టాక్సుతో సహా రేట్లు:—రూ. 5, 3-8, 2-4, 1-2, మరియు అణాలు 12.
ఘోషాస్త్రీలకు రూ. 1-2 & 12 అణాలు.

మరియు సెలెక్టు టాకీసు, బెంగుళూరులో 24-వ తేదీనుంచి నాల్గుదినములుమాత్రమే
మైసూరు రంజిత్ టాకీస్‌లో ది 28, 29 తేదీలలో.

కే. సోరా
మొదటి చిత్రం

7 వ వారము

బెజవాడ లక్ష్మి టాకీస్
సికింద్రాబాదు ఇందర్ ,,
కర్నూలు సాగర్ ,,
బెంగుళూరు సాగర్ ,,
5-వ వారము
రాజమండ్రి జయా టాకీస్
మదరాసు క్రౌన్ ,,
4-వ వారము
తెనాలి-శ్రీవెంకటేశ్వర టాకీస్
కాకినాడ క్రౌన్ ,,
3-వ వారము
ఏలూరు-శ్రీరామకృష్ణా టాకీస్
గుంటూరు-శ్రీరాధాకృష్ణా ,,

తదితర ముఖ్యకేంద్రములలో త్వరలోనే విడుదల

భూకైలాస్
G.H.RAO.

అద్వితీయమైన
ద్వితీయవారము

శాంతకుమారి
భానుమతి
హనుమంతరావు
మీరు చూడవలసిన
తెలుగు
సామాజిక చిత్రము.

డిస్ట్రిబ్యూషన్ వివరములకు:—ఫేమస్ ఫిలిము సర్యూట్, నెల్లూరు.

— ఉత్పత్తిదారులకూ, వ్యాపారస్తులకూ అపూర్వతరుణం —
9-వ ఖాదీ స్వదేశీ వస్తు ప్రదర్శనం - నర్సాపురం
6-1-41 నుండి 14-2-41 వరకు భీమవరం, అంతర్వేదిలో జరిగే శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి కల్యాణం దర్శించుటకు ఏటా లక్షలాది యాత్రికులు నర్సాపురంమీదుగా ప్రయాణం చేస్తారు. సమయంలో నర్సాపురంలో స్వదేశీ వస్తు ప్రదర్శనం జరుగుతుంది. కర్తలకు, ప్రకటనకర్తలకు తమ వస్తువుల అమ్మకానికి, ప్రచారానికి, మంచి అవకాశం. కొలది స్టాల్సు మాత్రమే ఖాళీగా వున్నాయి. ఆలస్యం చేయక మీ దరఖాస్తులు ప్రదర్శన కార్యదర్శికి పంపండి.

తెండర్లు

ఆంధ్రాయూనివర్సిటీ, వాల్తేరు

(1) ఆంధ్రాయూనివర్సిటీస్టోర్సు షెడ్, (2) మేస్త్రీల వసతిగృహములు మరియు (3) గార్డుల వసతిగృహములు కట్టుబడికి వాల్తేరు ఆంధ్రాయూనివర్సిటీ రిజిస్ట్రారుగారిచే 1941 సంll ఫిబ్రవరి 10 వ తేదీ సోమవారము మధ్యాహ్నము 12 గంటల వరకు సీల్డు టెండర్లు తీసుకొనబడును. ప్లాన్లు స్పెసిఫికేషనులు రిజిస్ట్రారువద్ద రూ 5/- లు చెల్లించిన పొందగలరు.

అంబరం

మంచి జీతము ధారాళమైన కమీషనుమీద వ్యాపారస్తులకు ఉపయోగపడేజర్దా కొనలేను డిపోబాబాలు టూరింగ్ ఏజంటులు సెల్సుపోస్టు & పబ్లిసిటీ ఫ్రీఫ్రీ, ఫ్రీ ఫ్రీ.
వివరములకు—Bluchills Tea Co, Mettupalaiyam, (Nilgris)

ROXY రాక్సీ
జనవరి 25 తేదీ శనివారం నుంచి ఒకవారం మాత్రమే.
శనివారము & ఆదివారములలో సాయంత్రం 3-15 గంllలకు మ్యాటినీలు.
పదిలక్షల డాలర్లు పెట్టించి తయారుచేసిన అద్భుతమైన వినోదచిత్రము.
LILLIAN RUSSELL
ALICE FAYE విల్లియం రసెల్‌గా నటించినది.
14 పెద్ద రీల్సు చిక్కరు
మ్యాటినీల టైమును గమనించుడు.

శ్రీ బదరీనాథ్ యాత్ర స్పెషల్
కాకినాడ.
1941 సంll ఏప్రిల్ 3 తేదీ కాకినాడనుండి బయలుదేరును. శ్రీరామనవమికి భద్రాచలము, సర్వదానది పుష్కరమునకు బ్రోచ్, లక్ష్మీనారాయణపూజా చంద్రోత్సవమునకు హరిద్వార్, ప్రథమ జ్యోతి దర్శనమునకు బదరీనారాయణము చేరును.
పూర్తి వివరములకు:
శ్రీ గామా జనేరు సూర్య యాత్ర స్పెషల్ ట్రైన్ సర్వీస్ కంపెనీ - కాకినాడ.
ఆర్గనైజర్, వి. కొండయ్య.

తీరని ఘోరమైన శుక్లనష్టములకు వజ్రాయుధం
అమృతరత్నాకర ఫార్మసీ, 53 గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసువారి "వీర్యబంధ్" మాత్రలు నాయొక్క ఘోరమైనదియు, చాలమంది వైద్యులచే నిరాశ చేయబడినటువంటి స్వప్నస్కలనము, మాత్రలద్వారా శుక్లనష్టము పోట్లను 'వీర్యబంధ్' పుచూరు 20 రోజులు సేవించుటచేత సంపూర్ణారోగ్యము కలిగినది. నేను దానిగుణముకోసమై రెండుమాసములు చూచి మరీ యీ యౌగ్యతాపత్రిక సంతోషపూర్వకముగా పంపితిని. (Sd) ఎ. జగన్నాథాచారి, తిరుపతి.
10,000 మందికిపైగా వాడి గుణమును పొందిరి.
పెద్ద సీసా (40 రోజులకు) రు. 3-8-0; సీసా (20 రోజులకు) రు. 2-0-0; అరసీసా రు. 1-4-0. వీ. పీ. చార్జీలు ప్రత్యేకం.
ఉత్తరములు రహస్యంగా యుంచబడును.
సలహా నిచ్చువారు:—డాక్టర్ డి. అప్పారావు, యల్. ఐ. యమ్. పైటాలిటీ & టాన్సిల్సు స్పెషలిస్టు.

మీభాగ్యంలో ఏమి వ్రాసి ఉన్నదో?
అని మీరు తెలుసుకొనవలెనంటే—



ఒక కాగితముమీద ఏదోవొక పుష్పంపేరూ, మీయొక్క పూరా అడ్రెసూ మాత్రం వ్రాసి మాపేర పంపించండి. మేము జ్యోతిషము యొక్క లెక్కప్రకారం రాగల 12 మాసముల హాని లాభాలు, వివాహం, శోకం, సంతానం, కేసూ వగైరా, పరీక్షా, వ్యాపారం మొదలైన వానిని గురించీ, నెలవారీగా మీవర్షఫలం గురించీ వ్రాసి పోస్టుఖర్చుగాక కేవలం 1-4-0 లలో మీ దగ్గిరికి పంపుతాము. ఒక్క పర్యాయం పరీక్షించిచూచినయెడల జ్యోతిషవిద్యలో మేమెంతనిపుణులమైనదీ మీకు విదితమవును.
నోటు—తప్పయినయెడల ఖరీదు వాపసు, అబద్ధమని రుజువుపరచేయెడల అట్టివానికి రు. 100 ల ఇనాము ఇవ్వబడును. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.
మా అడ్రెసు:— ROYAL ASTROLOGER, B. M. HOUSE, (A. P. M.) HOSHIARPUR. N. W. R.



కాలింగు బెల్లు,
అలారం టైంపీసు
యీ క్రొత్తరకపు అందమయిన టేబుల్ అలారం టైమ్‌పీసు కాలింగు బెల్ యేర్పాటుతో అందముగా నుండును.
ఆఫీసులలోగాని లేక గృహములలోగాని వుపయోగించవచ్చును.
తెల్లనిడయలు, నిక్కల్ సిల్వర్ కేసు
రూ 18/-
రెండు సంllములు గ్యారంటీ
ఆర్డరుతో రూ 5/- లు ముందుగా పంపవలయును.
జలాల్ అండ్ సన్సు
(ఇండియా హైదరాబాదు & మైసూరు ప్రభుత్వములవారి కంట్రాక్టర్లు)
హెడ్ఆఫీసు: రతన్ బజారు, మద్రాసు.
బ్రాంచీలు: మౌంట్‌రోడ్డు, మద్రాసు. అబిడ్‌రోడ్డు, హైదరాబాదు.

ఆంధ్రనాటక కళాపరిషత్ — సినిమా కళ

శ్రీ ఓగిరాల వెంకట సుబ్బారావుగారు

ప్రపంచములో నాగరికత, విజ్ఞానము అతిశయించిన కొద్దీ పరిశ్రమలు యినుమడిస్తున్నాయి. పరిశ్రమలు హెచ్చుపడుటంటే యంత్రసముదాయము, కర్మాగారములు పాలకులు ఒక వంక, కార్మిక బృందములు, కష్టజీవులు, పాలితులు వేరొకవంక నిలచి నిరంతరసంఘర్షణలో నలిగిపోవుటేనని నేటి పారిశ్రామిక యుగము ఘోషిస్తోంది. మానవుని విజ్ఞానము ఒకందుకు యేర్పాటైతేదాని పరిణామము వేరొకవిధముగా కనిపిస్తోంది.

ఇక, కళలదైన్య స్థితి పరికిస్తే పోషకులు లేక నామ మాత్రావశిష్టముగానే యున్నవి. కాని శోభ లేదు. నాటకము, కవిత్వము, చిత్రలేఖనము, గానము, శిల్పము—వీటన్నింటిని వేరువేరుగా పోషించి జాతీయ సౌభాగ్యతను కోరే మహారాజులు కాలగర్భంలో కలసిపోయారు. శాస్త్రములట్లు కళలిట్లు విషాదస్థితిలో నుండగా యీ ఫిలింపరిశ్రమ కళావిధులకు పారిశ్రామిక రహదారులకు మొగలో స్థానం యేర్పాటు చేసుకుంది.

పరిశ్రమల్లో ఉండే క్లేశముల పోగొట్టేటందుకు కళ, కళను పోషించేటందుకు పరిశ్రమ అవినాభావ సంబంధం కలిగిన ఉద్యమం యిది ఒక్కటె.

కాని, ఫిలిం నిర్మాతలు సరకు నాణ్యమునకు శ్రద్ధవహించక చిల్లర సాధనాలతోటి సొమ్ము చేసుకోవాలని తొందర పడుచున్నారు. ఎంతసేపు ఆర్థికదృష్టిలోనే చూస్తున్నారు యీ వుద్యమాన్ని.

ఘనూరు పది సంవత్సరములనుండి తెలుగు ఫిల్ములు తయారగుట ప్రారంభమై నేటికి 75 చిత్రములు వెలువడినాయి. ఇంకను, వెలువడ బోతున్నాయి. వీటిలో యే ఒకటి రెండు ఫిల్ములో తప్ప మిగిలినవి ధనార్జన కొరకే ప్రత్యేకింపబడినట్లు కనిపిస్తున్నాయి. అంటె, నిర్మాతలలో కళాదృష్టి లేదని కాని, వారు ఉద్యమాన్ని సక్రమంగా నిర్వహింపలేకున్నారని కాని నా అభిప్రాయం కాదు. అయితే, నిర్మాతలకు, దర్శకులకు కళాదృష్టికూడా హెచ్చుగా వుండాలి. ఏమంటారా? ఫిలింకళకు ప్రాతిపదిక నాటకకళ, ఆనాటకకళే సీతాకోకచిలుకవలె రంగులుమారి యిప్పటికి ఫిలింకళ అయింది.

అందుకొరకే, నాటకకళ ఫిలింకళ చెయి చెయి కలిపి ఘనుడుకు నడవాలి. ఫిలింకళకూ నాటకకళకు యెన్నటికి వైరుధ్యం లేదు. నాటకకళ రంగస్థలంమీద చిత్రించలేని కొన్ని మానసిక పరివర్తనాలు, సైద్ధాంతిక లక్షణాలు, జాతీయ సంపద్విశేషాలు ఫిలిం ప్రదర్శిస్తోంది. ఈ సత్యాన్ని నిర్మాతలు దర్శకులు గమనించి ఫిలింకళను సార్థకం చెయ్యాలి.

కాదనే, కళాప్రపూర్ణుల యొక్కయు, కవితా విశారదులయొక్కయు సంపర్కం ఫిలింకళకున్నా లాభం, రాణింపులేకపోయింది. వారుకూడా యేకారణం చేతనో తమ అమూల్య ప్రతిభాసంపత్తిని దుర్వినియోగం చేసినట్లుగానే కన్పించారు. నానాటికి, ఫిలింకళ 'సహరా' యిసుకతంటె సారహీనంగా తయారౌతోంది.

నాటకకళాపరిషత్

స్మృతిపథంలో మరుగుపడివున్న నాటకకళకు నాటకకళాపరిషత్ జీవంపోయడం యెండిపోవుచున్న తీగె మొదట్లో నీరు సాన చేయడంలావుంది. ఇప్పుడిప్పుడే పునర్జీవం కలిగే సూచనలు కన్పిస్తున్నాయి. ఫిబ్రవరి 1,2,3 తేదీలలో కాకినాడలో వార్షికోత్సవములు జరుగునని పత్రికల్లో చూస్తున్నాము. కాని, నాటకకళాపరిషత్ వారి కృషి ప్రాచీన రంగస్థలమును పునరుద్ధరించుటకు, ఆధునిక పద్ధతులమీద అక్కడక్కడ రంగస్థలమును సంస్కరించుటకు మట్టుకే నిర్ణయమైనట్లు తెలుస్తుంది. మరి, సినిమామాట?

ఫిల్ముల దుష్టితనేవిధంగా బాపవలెననే అభిప్రాయం యిప్పటికీ పరిషత్ వారియెదుట లేకపోయినా, పరిషత్సభ్యులలో చాలవరకు కొంతకాలం రంగస్థలంమీద ప్రవేశించి కాలానుగుణ్యంగా నేడు సినిమాపరిశ్రమలోనికి మారినవారె. వారేపీరు; వీరెవారు. కాని, సినిమాకళను యేవిధంగా పరిషత్ లోనికి తీసుకొని రావాలన్న విషయం పరిషత్ ముందరలేదు. సినిమాకళను వృద్ధిచేసి, కట్టుబిట్టుగు చేయవలెననిగాని, తద్వారా నాటకకళను పునరుద్ధరించాలని కాని సూచనలు లేనట్లు తోస్తుంది.

అందుచే ముందు ముందు నాటకకళాపరిషత్ కూడ సినిమాకళను తన నిర్మాణాంగములోనికి తీసుకొనిరావలసి వుంటుంది. అప్పుడుకాని నాటక, సినిమాకళలు తమసంపూర్ణ వికాసమును సంతరించుకు నవజల్లజేవు.

క్రొత్తసంవత్సరం ప్రారంభమైనది. ఆరంభములోనే పరిషత్సమావేశము జరుగనున్నది. కాబట్టి, యిప్పటికైనా కొన్నిమార్గాలను యేర్పాటుచేసుకోవాలి. సినిమాకళపొచ్చు కళాకల్పనలతో శోభాయమానంగా వృద్ధి పొందవలెనంటె, పరిషత్తువారు తమ ఆశయములను సరవేర్చుకోవాలంటే, నాటకకళాపరిషత్తులో సినిమాశాఖను యేర్పాటును చెయ్యాలి. ఆ శాఖవారు తెలుగులో తీయబోయే చిత్రాలకు కథలను తాము వ్రాయించాలి. లేదా, వ్రాసివున్న కథలను తాము చిమర్శించి సరిగా నున్నవని ధ్రువపరచి నిర్మాణమునకు పదవాలి. ఆవిధంగా తయారుచేసిన ఫిల్ములపై వచ్చే విమర్శలను నాట్యకళ పత్రికలో ప్రకటించి ఆయా లోటు పాట్లను బాధ్యులకు చూపి దిద్దాలి. పరిషత్తు, సినిమా కథారచయితను నెలనేలనుపై యేర్పాటుచేసి వారిచే ఈదిద్దుబాట్లు చేయించాలి, పరిషత్తు చందాలమీదగా గ్రహించే డబ్బునుండి యీకార్యములకు పారితోషిక మిస్తూ వుండాలి. ప్రతి నటి నటుడు పరిషత్తులో విధిగా సభ్యుడై లేనే లేప్పటమ ఫిల్ముల్లో నటించకూడదని, చేరిన ప్రతి సభ్యుడు రూ 5/-లకు తక్కువ కాకుండా సాలుపరిచందా చెల్లించాలని యేర్పాటు చెయ్యాలి: ఈవిధంగా లైసెన్సుపొందిన నటీనటుల కృషికి పెద్దలహితవచనములు వారి అనుభవములు జోడించి తమలో ఉండే లోటుపాట్లను దిద్దుకుంటూ ఉండాలి. ఈ విధంగా పండిత పరిష్కృతమైన భూమికలు, హార్దుపద్దులుగల తారాగణం, ఉన్నరోజున తయారయే 'సరకు' 'అచ్చాణీ'గావుంటుంది. చేరం గొప్పది వస్తుంది. వ్యాపారం లాభసాటిగా వుంటుంది. కళావిశ్వాసం సానతీసినట్టుగా వుంటుంది. ఈ పద్ధతులకు లోబడలేని నటీనటులు పరిషత్తులో సభ్యులుగా ఉండుట హాస్యాస్పదం.

దేశం యే విధంగా చూచినా తీవ్రమైన మార్పులకు లోనవుతోంది, ఏవైపుచూచినా క్రొత్తబాటలె కండ్లకగపడుచున్నాయి. ముఖ్యంగా, ఆర్థిక రాజకీయ రంగాల్లో భారత జాతి ఒక విధమైన తీవ్ర సంచలనలో తలమునకలుగా వుంది.

ఇట్టి పరిస్థితుల్లో తన పూర్వ, వర్తమాన, భావిస్థితిగతులు; అప్పు; ఆస్తి; తెలివి తేటలన్నింటిని ఝుడ్తా వేసుకుని ముందంజవెయ్యడానికి స్థితిగతులు సుగమంగా చూచుకోవాలి. అంటె మన తెలుగు జాతిప్రతి ఆంధ్రేతరుని ఊహాపీఠులో తాండవంచేస్తుండాలి. సమగ్రాంధ్రదేశం - రాజకీయంగా ఆర్థికంగా సాంఘికంగా, ఆధ్యాత్మికంగా, సారస్వతంగా-నిజస్థితులు చిత్రించాలి. ఆచిత్రించే సాధనం- ఉత్తమోత్తమ సాధనం-ఫిలిం అనిపించుకోవాలి. అనేక దేశాలు, ప్రచారక సాధనములు కొరవడడం చేత, సముద్రాల్లో కలసిపోయినవి. అనేక జాతులు తమగోడు చెప్పుకునే దారిలేక, అంతరించిపోయినాయి. కాలక్రమేణ, ఆధునిక విధానం అతిశయించినకొద్దీ యీ ప్రచారకసాధనం మనకు దొరికింది. దాన్ని ఉపయోగించుకోలేకపోవడం అణిముత్యాలను అరచేతినుండి జారవిడవడం.

నాటకకళాపరిషత్ వారు ఈవిషయాన్ని ముఖ్యంగా ఫిబ్రవరి పరిషత్సభలలో చేపట్టి నాటకకళకు సినీమాకళను జోడించే యేర్పాటుచెయ్యాలి. "నాట్యకళ" ప్రచారసాధన హక్కుందికాని, యెక్కడు సహాయంచెయ్యలేదు. ఉత్సాహంతో కార్యాచరణలో దిగదలచుకుంటే సానతీసి క్రొత్తతెన్నులు త్రొక్కవలసిందేకాని, ఏదేటికాయేదు వినోదాలతో ప్రొద్దులుపుచ్చితే ఆత్మవంచన అనిపించుకుంటుంది. ఏమంటే, ఆర్నాల్డు మహాకవి ప్రసిద్ధ సువచనాలను యిక్కడ పొందు పరుస్తున్నాను.

"National progress is the sum of individual industry, energy and uprightness; and national decay is the sum of individual idleness and vice."

కాబట్టి, క్రొత్తసంవత్సరంలో తీయబోయే చిత్రాలు శుద్ధాంధ్రంలో వుండాలి. భావాల్లోను, భాషలలోను, వేషాల్లోను, సంగీతంలోను ప్రతిజాంట్లోను మనజాతీయత ఇట్టిపిరిభూలి. కళాదృష్టిలో జేగీయమానముగా ఉండేచిత్రం, ఆర్థిక పరిభాషలో కిసలైనదనుకు అనిపించుకుంటుంది. ఇసాపరపాధనయాతుంది. ఇంతకన్న సదవకాశము ఆంధ్రనాటక కళాపరిషత్తువారికి దొరకదు. ఫిలిం నిర్మాతలకు దొరకదు. ఆ చంద్రార్కంగా ఉండెదలచిన తెలుగు సినీమాకళ అంతరించిపోదు.

ఆంధ్రనాటకకళాకోవిదులు, పరిషత్సభల సందర్భములో యీ విషయాలకు తమ పునాదులనుదేసి ఆంధ్రకళాసరస్వతికి ఉజ్జ్వలమణిమయ భూషణంగా విరాజిల్లుతుందని నా అనుంశిత విశ్వాసము.

భారత సినిమా పరిశ్రమ

ఆదాయం-ఖర్చు వివరాలు

భారతదేశంలో టాకీలు తయారుచెయ్యటం మొదలుపెట్టి పట్టుమని పదేండ్లయినా కాలేదు. అయినా అప్పటికే ఈ పరిశ్రమ ఎంత అభివృద్ధిచెందిందీ, దేశీయ పరిశ్రమల్లో ఏస్థానం ఆక్రమించుకున్నదీ ఖాన్ బహాదర్ జి. ఏ. దొసానిగారి వుపన్యాసంలో ఈ క్రింది వివరాలనుబట్టి తెలుసుకోవచ్చు.

నేడు ఫిలింపరిశ్రమయొక్క వివిధశాఖల్లోనూ సలహైవేలమంది ప్రజలు పనిచేస్తూవున్నారు. ఈ పరిశ్రమయొక్క పెట్టుబడి పదిహేడుకోట్ల రూపాయలు. టూరింగు సినిమా లన్నింటితోచేరి మొత్తం 1800 సినిమాలు దేశంలోవున్నాయి. సినిమాచిత్రాలు తయారుచేసే కంపెనీలు నలభై. కేవలం సినిమాకే సంబంధించిన పత్రికలు ఎనభైఅయిదున్నవి.

యేటేటా ఫిలింపరిశ్రమకు నలభైలక్షల రూపాయలకు తక్కువకాని రాఫిలిం కావలిసి వస్తుంది. విదేశాలనించి మనం తెప్పించుకునే యంత్రసామగ్రికొనీ, తక్కిన పరికరాలు గానీ మొత్తం అదొక యిరవైలక్షలుంటుంది. ఒక్కొక్క ఫిలిముకు సగటున పోలక్షలు చొప్పున ప్రతిసంవత్సరం హీనపక్షం రెండుకోట్ల రూపాయిలు ఖర్చవుతూ వుంటై.

పన్నులు:

ఇహ పన్నులమూలంగానూ, పబ్లిసిటీ రూపేణా, ప్రకటనవగైరా ఖర్చులకుగాను ఈపరిశ్రమ ఎంతెంత చెల్లిస్తుందో చూడాం. రకరకాల పన్నులూ సుంకాల మూలంగా ఫిలిం పరిశ్రమవల్ల ప్రభుత్వానికి ప్రతేడూ అర్థకోటి రూపాయలకు తక్కువ లేకుండా ముట్టుతున్నవి.

1929 సంవత్సరం మొదలుకొని ఇప్పటివరకూ ఫిలింపరిశ్రమవల్ల ప్రభుత్వంవారు విడుకోట్ల రూపాయలకుపైగా ఆదాయం పొందివుంటారు. అంతకులోగడ ప్రభుత్వంవారికి చెందిన రాబడిని నిర్ణయించటానికి సరైన లెఖ్ఖలు లేవు.

* * *

ఇక ప్రభుత్వంవారు ఈ పరిశ్రమకుగాను, ఖర్చు చేసిన దంతయ్యా అంటే 1927 లో సినిమెటోగ్రాపు విచారణసంఘ నియామకంవల్ల రు 1,93,900 లు వ్యయపరిచారు. అయితే, ఆ నివేదికగాని, అందలి శిఫార్సులు గానీ అన్నీ బుట్టదాఖలైనవేగాని వొక్కటీ అమలు జరపబడలేదు.

రైల్వేలకూ, ఎలెక్ట్రికు కంపెనీలకూ మునిసిపాలిటీలకూ, స్థానిక సంఘాలకూ చెల్లించే పన్నులు, ఖర్చులు వగైరా కాకుండా వార్తాపత్రికల ప్రకటనలకుగాను ఏటేటా రు 45 లక్షలు సినిమా చెల్లిస్తున్నది. వీటన్నిటినిబట్టి ఫిలింపరిశ్రమ మనదేశంలో ఏడవ ముఖ్యపరిశ్రమగా పరిగణింపబడుతున్నది. ఇంతటి వ్యాప్తి, వైశాల్యమూ కలిగిన ఈ పరిశ్రమకు జాతీయనిర్మాణ ప్రణాళికలో ప్రధానస్థానం వుండటం అవసరం.

ఏ మాభంగిమం? అడగండి మద్రాసురాగానే లీలాదేశాయిని.

నాటకకళాపరిషత్తు:

కాకినాడ సభలకు సూచనలు

మల్లాది వెంకటేశ్వర్లు

ఇప్పటికి ఆంధ్రనాటక కళాపరిషత్తు యేర్పడి 9 సంవత్సరములు అయినది. ప్రతి వత్సరము సభలలో అనేక తీర్మానములు తీర్మానించిరి. వాటితోపాటు అల్పాహారబిందులు, భోజనములు, నాటక ప్రదర్శనములు జరుగుచుసేవున్నవి. పలుతావులనుండి ప్రముఖులు అనేకులు నటకాగ్రేసరులు కార్యక్రమములలో పాల్గొనుచుసేవున్నారు. కొప్పరపు ఉద్యోగస్థులుకూడ నిందులకు ఆహ్వానింపబడుచున్నారు. అంతేయుజరిగిన తరువాత ఏమే యంటే ఏమే యని ఎవరి గృహములకు వారు వెళ్లుచున్నారు. సభల ఆనంతరము ఆసభాకార్యక్రమముగాని, తీర్మానములు గాని ఎంతవరకు అమలు సందుంచబడుచున్నవి? ఇంతవరకు జరిగిన సభలను బట్టి నాట్యకళాప్రపంచ మేమయిన మార్పు వహించినదా? అని ఆలోచింప పరిషత్ సభవారిని కోరుచున్నాను.

సినీమాకళ ప్రాధాన్యతను వహించి రోజురోజుకు ముందడుగువేయుచు ప్రపంచదృష్టినే మార్చుచున్నది. అందు మన ఆంధ్రులు కూడ ముందంజవేయుచుండుటకు భావహము. కాని చాలమందికి నాటకాభిరుచి తగ్గుచున్నది. ఈరోజులలో నాటకముచేసిన ఏముంటాభమ్ము? మీచేదెవరు? అనుప్రశ్నలకు తావుగలుగుచున్నది. రానురాను నాట్యకళ అనుకంజ చేయుచున్నది. ఇది పరిషత్తువారు గమనించినటులలేదు. పోనీ గమనించిచేసిన దేమి? పరిషత్తు ఆదేశమునకు తగినటుల నాటకములు వ్రాయుట, తన్నాటకములు ప్రదర్శింపచేయుట మొదలగు ఆదర్శవిషయిక ప్రయత్నము లేమైన జరిగినవా? లేదు. నిర్మాణ కార్యక్రమమునకు కదంగని యీసభలు ఎందుకు? యీప్రదర్శనములేల? సాధారణముగా వంకలుపెట్టుట మక్కిలి తేలికయను విషయము. కాని వంకలుచూపి వానిని సరిచేసి మంచిమార్గమిదియని చూపుబాధ్యత పరిషత్తువారిది. కాని ఏదోనలుగురు ప్రముఖులు సమావేశమయి పద్దాగా కాలక్షేపముచేసి అదిఅట్లా యిదియిట్లాయని అనుకొనిపోవుటకాదు. కాబట్టి పరిషత్తువారు ముందు జరుగబోవు సమావేశములో యీవిషయములన్నియు ఆలోచించి తావుదెవరకు ఏమిచేయుటకుగాను అసలు పరిషత్తును ఏర్పరచి ప్రతిసంవత్సరము సభలు జరుపుచున్నారో గమనించి ముందుముందు

(7-వ పేజి చూడుడు)

విన్నారో లేదో!

తెలుగువారు ఈసారయినా తమ కొప్పతనాన్ని నస్తించాలని ముక్కోటి దేవతలకు మొక్కుతున్నారట బి. యన్. రెడ్డిగారు!

* * *

ఇల్లాలును వీధికెక్కించి, అపవాదులకు తెరుస్తానా అంటున్నాట్ట! ఎంతచెడ్డారైతు బిడ్డడుగనూ రామబ్రహ్మంగారు!

* * *

పరుల నాశ్రయిస్తే ప్రయోజనం లేదని మాతృభూమిలోనే ఎన్నటికైనా మోక్షం వుందని గ్రహించి, తెనాలిరాముడుగా మళ్లీ తెలుగుగడ్డ తొక్కుతున్నాడట హెచ్. యం. రెడ్డిగారు!

* * *

బుచ్చమ్మచేసా లెన్నిచేసినా ప్రజలకు నచ్చటం లేదని పెంకిపిల్లగా మారబోతున్నదట ఆంధ్రాబెట్టి డేవిట్ కాంచనమాల.!

* * *

మళ్లీ పెళ్లాడినా సత్యవంతుణ్ణేసుమీ అని ప్రమాణంచేసి మరి చెప్పాట్ట శాంతాఆప్టేతో యరనుడిపాటి వరదారావుగారు!

* * *

శశాంకుడిలో కళంకంవుంటే వుండొచ్చుగాని నా తారాత్వంలో మాత్రం మచ్చలేనేలేదంటున్నదట పుష్పవల్లి.

* * *

ఎన్నిచేసా లేసినా స్త్రీకి మాతృప్రేమను బోలింది మరొకటి లేదని రుజువు చెయ్యబోతున్నదట కన్నాంబ!

* * *

సినిమాలంటూ వచ్చి స్త్రీల సభ్యతను చిత్రవధ చేస్తున్నవన్నారట అస్త్ర సన్యాసం చేసిన ఆచార్యులవారు రావు బహదూర్ రాఘవులు.

* * *

ఆరునెల్లు కలిసిపనిచేసినా ఆర్తిగావొక్క మాటాడలేదు నాతో కాంచనమాల- సినిమాల్లో చేరటంవల్ల స్త్రీల శీలానికేం భంగం లేదన్నారట- సీతాపతి మాష్టరుగారు.

(రవి)

లీలాదేశాయి నాట్యం

మదరాసులో 31 తేదీనించి

సుప్రసిద్ధ సినిమానటి, నర్తకి అయిన లీలాదేశాయియొక్క నాట్యవిన్యాసాలను సినిమా చిత్రాల్లో చూచేవుంటారు. ఈ నెలాఖరుకు ఆమె తన నాట్యబృందంతో స్వయంగా మదరాసుకు వచ్చి సాగర్ టాకీసులో 31 తేదినించి వరుసగా ఆరురోజులు నాట్యప్రదర్శనా లివ్వబోతున్నది. ఇప్పటికి బొంబయి, అహమదాబాదు, మొదలైన తొమ్మిది నగరాలలో ప్రదర్శనాలిచ్చి విశేషప్రశంసలను బడయజాలింది.

లీలాదేశాయి యొక్క నాట్యకళ స్వయంగా చూచి ఆనందించదగిందేగాని ఏరెండుమూడు నిముసాలో సినిమాలో చూచి సంతోషించవలసింది కాదు. విద్యాపతిలో ఆమె కళాప్రాగల్భ్యం సూచనగానయిన తెలియకపోలేదు.

చెన్నపురి పౌరులకిది జూరవిడువరాని సదవకాశం.

సినిమా పుట

మేలిముసుగుకింద మెరుస్తూన్న చంద్రబింబం

'పూజ' అను హిందీచిత్రంలో ప్రఖ్యాతనటి సర్దార్ అఖ్తార్.

కూచిపూడి నాట్యము

దేశీయులకర్తవ్యము

కూచిపూడి మొదటినుంచీ భరతనాట్యానికి ప్రసిద్ధి. తెనుగు తూర్పు సీమలో ఇరవైయేండ్లక్రిందటివరకూ కూచిపూడిభాగవతాలు జనరంజకముగా నుండినవి. కాని ఇటీవల వెర నాటకాలు, సినీమాలు టాకీలు వచ్చినమీదట ఈ భాగవతాలను ఆదరించేవారు లేరు.

కూచిపూడి అనేది ఒక బ్రాహ్మణ అగ్రహారం. అక్కడి బ్రాహ్మణులు భాషాపాండిత్యముతోపాటు భరతనాట్యంకూడా అభ్యసించినారు. పాండిత్యము కళా రెండూ జంటగా చేరినవి కాబట్టే వారి యభినయం జనాకర్షణగా నుండినది.

హైదరాబాదు సైజామట అగ్రహారాన్ని బ్రాహ్మణాగ్రహారం చేసింది. నవాబులకు నాట్యంఇష్టము. అంతేకాక కళాపోషణలో వారిది ఎత్తినచెయ్యి. లేకుంటే తాజ్ మహల్ ప్రపంచంలో నిర్మాణమే అయ్యుండదు. అగ్రహారం ఉండడంమూలాన జీవనోపాయానికి దిసులేక ఆ బ్రాహ్మణులు నాట్యశాస్త్రం యథావిధిగా అధ్యయనించి ఇన్నితరాలైనా ఆదీపం ఆరిపోకుండా కాపాడుతూ వచ్చినారు.

హిందువులకు భరతశాస్త్రం అభిమాన విద్య. రాజులు రాణులుగూడా నాట్యం నేర్చుకొనేవారు. మాళవిక్నాగ్నిమిత్రం వంటి నాటకాల్లో ఆకాలురాజులు నాట్యానికిఎంత ప్రాధాన్య మిచ్చినారో స్పష్టమవుతుంది. అర్జునుడుగూడా తాండవలాస్యాలుఅభినయించడం నేర్చుకొన్నదేగాక ఇతరులకు నేర్పగలిగినంత పాండిత్యం సంపాదించినాడు. గీతగోవిందం అష్టపదులు వ్రాసి జయదేవకవి తన భార్య పద్మాదేవికే అభినయంనేర్పి కృతార్థుడైనాడు. క్షేత్రయపదాలు అభినయం కోసరకు వ్రాసినవేనని వాని చదివి అభినయింపగా చూచినవారు గ్రహింపగలరు. దేవాలయాలు కట్టిన శిల్పులుగూడ భరతనాట్యం అభ్యసించి రాతిలో వరుసగా అభినయచిత్రాలు చెక్కినారు. ఆ చిత్తరువులు జనానీకము చూచి నేర్చుకొనవనీ అని వారి అభిప్రాయము. హాలేబీడు, బేలూరు దేవాలయములలోని నృత్యచిత్రములు పాశ్చాత్య కళాకోవిదులను గూడ తలలూపజేసినవి.

నాట్యము మన దేవతలకు గూడా ప్రీతి. శివుని తాండవనృత్యం, పార్వతి లాస్యము, ప్రద్యుమ్నుడు, కృష్ణుని రాధాక్రీడ భాగవతములో మిక్కిలినా వర్ణింపబడినది. హనుమంతుడు, వినాయకుడు, రావణుడు గూడ వేరు వేరు నాట్యశాస్త్రములను వ్రాసినారు.

పైవిధముగా మిక్కిలిఉన్నతదశకువచ్చిన ఈనాట్యశాస్త్రము మన దేశంలో క్షీణించిపోయినది. రాజుల ఆదరణ లేకపోయెను. కడుపుకూటికి ఆశురపడువారికి కళాశాస్త్రమెందుకు పనికివచ్చును? ఆనాటి కళానిలా

(6-వ పేజి చూడుడు)

నవ్వులూ - పువ్వులూ ★



'లిల్లియన్ రసెల్' అను చిత్రంలో నాట్యంచేసే నవలామణులు. శనివారంనించీ 'రాక్సీ'లో.

గంటల పంచాంగం

శ్రీ విక్రమ సం॥ పుష్య బ॥ త్రయోదశి
1941 సం॥ జనవరి 25 శనివారం

శ॥ త్ర సా 5-45 మూ ప 9-23 వర్జ్యం ఉ 7-51 మొ 9-23 కు.

బ॥ చతుర్దశి 26 ఆదివారం

ఆ॥ చతు సా 4-47 పూషా ప 8-54 వర్జ్యం సా 4-52 మొ 6-28 కు.

ఆంధ్రపత్రిక
1941 సం॥ జనవరి 24-వ తేది
శుక్రవారము

అమెరీగారి నిశ్చలత్వము

గ్రేటుబ్రిటను అండ్ ది ఈస్టు పత్రికా సంపాదకులగు సర్ ఆల్ఫ్రెడ్ వాట్సన్‌గారితో ప్రస్తుత భారతరాజ్యాంగ ప్రతిష్టంభన విషయమై చర్చించుచు భారతమంత్రి కర్నల్ అమెరీ తెలియజేసిన అభిప్రాయములు ప్రస్తుత భారతరాజకీయములందు ఏవిధమైన మార్పును కలుగజేయునను ఆశ కనుపించుటలేదు. వీరు వెనుకచేసిన సూచనలకు ప్రస్తుతము చేసినసూచనలకు తారతమ్యము ఏమాత్రమును లేదు. గత ఆగస్టు మాసమున రాజప్రతినిధి బొంబాయి ఓరియంటలు క్లబ్బునందు చేసిన ఉపన్యాసమునందలి సూచనలు ఇంకను ఉపసంహరింపబడలేదనియు, భారత ఆశయములను అవి సఫలీకృతము చేయగలవనియు భారతమంత్రి అభిప్రాయపడుచున్నాడు. ఈ విధముగ అభిప్రాయపడుటలో భారతమంత్రి ఆత్మవంచన చేసుకొనుచున్నారో లేక భారతీయులను భ్రమపెట్ట దలచుచున్నారో తెలియుటలేదు. లేనియెడల రాజకీయ పక్షము లన్నియు తిరస్కరించిన రాజప్రతినిధి కార్యనిర్వాహక వర్గ విస్తరణ సూచనను పదేపదే నొక్కిచెప్పటలో ప్రయోజనము, అర్థముప్రస్ఫుటమగుటలేదు. ఆ సూచనను విడువక అదేపనిగ నేకరువుపెట్టుచుండిన, భారతీయ రాజకీయ నాయకులకు విసుగు జనించిగాని, మనోవైకల్యము జనించిగాని, దానిని ఆమోదించెదరని వారభిప్రాయపడుచున్నారేమో కూడ తెలియదు.

భారతసమస్యా పరిష్కారభారము భారతీయులదే ననియు, వారు "నూతనవైఖరి" అవలంబించవలయుననియు అమెరిగారు హెచ్చరిక చేయుటలో వారి భావము ఏమోగాని ఒకసంగతిమాత్రము గమనించినట్లు లేదు. భారతీయులు నూతన వైఖరి అవలంబించుటకు బ్రిటిషు వారుకూడ నూతన వైఖరి అవలంబించవలయును కదా? కాని వారు మాత్రము తాము పట్టిన కుందేటికి మూడేకాళ్లనుచున్నారు. ఈ రెంటికి సమన్వయ మెట్లు కుదురును!

అదియును గాక, భారతసమస్య భారతీయులే పరిష్కరించుకొనవలెనని చెప్పనపుడు అది పరదేశీయుల మెప్పును బడయుట కట్లు చెప్పి యుండిరని ఊహింపవలసి యున్నది. లేనియెడల తిరిగి బ్రిటిషుబాధ్యతను గురించి సంస్థానాధిపతుల ఒడంబడికలను గురించి, ఉద్యోగస్థుల రక్షణల గురించి, ప్రసంగించి యుండరు. భిన్నపక్షములవారికి చిరస్థాయిగా, సమాధానసంతృప్తి కలుగవలెనను అల్పసంఖ్యాక సమస్యలను యెత్తి యుండరు!

వైస్రాయి కార్యనిర్వహణ విస్తరణవల్ల ఆసంఘసభ్యులకు కలుగు అధికార, వ్యవహారబాధ్యతలను గూర్చి, కొందరు దురభిప్రాయపడి విమర్శించిరనియు, వారి నిర్ణయములకు అభిప్రాయములకు సంపూర్ణమైన విలువ ఒసంగబడు ననియు చెప్పిరి. ఈ సూచనలో భావ మిదే అయినయెడల కాంగ్రెసువారు పూనాయందుచేసిన జాతీయప్రభుత్వ సూచనను బ్రిటిషుప్రభుత్వ మెందులకు ఆమోదించలేదు? పైగా బ్రిటనుకు, భారతీయులకు ముఖ్య సమస్యలపై అభిప్రాయ భేద మేమాత్రము లేదని కూడ చెప్పుచున్నారు. అయితే ఇక ఈ ప్రతిష్టంభనకు కారణ మేమి? దేశములోని ఈ అరెస్టులకు ఈ సత్యాగ్రహమునకు అవసర మేమి?

అమెరీగారి విషయముల ఆలోచించినట్లు లేదు. వారు చెప్పినట్లు భారతీయులకు, బ్రిటిషువారికి ముఖ్య విషయములందు భేదాభిప్రాయము లేనియెడల, పరిపాలనాధికారము భారతనాయకుల వశము చేయుటకు బ్రిటిషు ప్రభుత్వమునకు త్రికరణశుద్ధిగా అభ్యంతరములేనియెడల, ఎవరి అంగీకారము లేకపోవుటవలన వైస్రాయి కార్యవర్గ విస్తరణ ఆపియుంచవలసివచ్చెనో వారినందరిని సమావేశపరచి వారితో ఒడంబడికకు వచ్చిన పరిస్థితులు చక్కపడును గాని, అంటీ అంటనట్లుగా ఆయా పత్రికాసంపాదకులతో ఏదో విందు సందర్భమున చేయు ఉపన్యాసములందు సూచనల చేయుటవలన కార్యసిద్ధి కలుగజాలదు.

రోడ్ల అభివృద్ధి

భారతప్రభుత్వసభ్యుడగు సర్ ఆండ్రూ క్లోగారు నిన్న రోడ్డు కాంగ్రెసు సమావేశమును ప్రారంభించుచు, ఈ దేశమున రోడ్ల అభివృద్ధిని గురించి, ఉత్సాహపూరితమగు భవిష్యత్తును చిత్రించిరి. దేశమందలి ప్రతివ్యక్తియు, ధన నిర్ధనభేదము, ఉద్యోగ ఉద్యోగేతరవిచక్షణ, వృత్తి విచక్షణలు లేకుండ, తమశాలములో కొంతభాగమును, రోడ్లనిర్మాణమునకు వినియోగించిన యెడల, రోడ్లసమస్య చాలవరకు పరిష్కారమగునని వారు నుడివిరి. విషయ ప్రాధాన్యతను నచ్చజెప్పుటకుగాను వారిటుల నుడివియుందురని తలంచినను, దానియందు కొంతవరకు నిజము లేకపోలేదు. ప్రస్తుతము, గ్రామస్థులలో లక్షలకొలది ప్రజలు, పనిలేక యల్లాడుచున్నారు. వ్యవసాయకులకు సాలున సగకాలము తగినంత పని యుండుటలేదు. సొమ్ముచెల్లింపవలెననినయెడల వారికి కష్టముగ నుండునుగాని, వచ్చి పనిచేసిపెట్టుటయనిన వారికి కష్టము గాజాలదు. స్థానికప్రజలు సమష్టిప్రయోజనముకొరకు కలసి పనిచేయుచో, ధన రూపమగు పెట్టుబడితో నెక్కువ ప్రసక్తి లేకుండగనే దేశమునందలి గ్రామములన్నియును చక్కనిబాటలతోడను రోడ్లతోడను విలసిల్ల గలవు.

ప్రస్తుత మీదేశము, రోడ్లసౌకర్యమున చాల వెనుకబడియున్నది. ఈ రాష్ట్రమున నూరు చదరపు మైళ్ల విస్తీర్ణమునకు కోయంబత్తూరు వంటిజిల్లా లో 69 మైళ్లు, కర్నూలు వంటి జిల్లాలో 14.3 మైళ్ల రోడ్లు మాత్రమే గలవు. సగటున నూరు మైళ్లకు23మైళ్లకంటె యెక్కువరోడ్లు లేదు. భారతదేశపు మొత్తముమీద లెక్కగట్టిన యెడల నిది ఇంకను తగ్గును. 89041 చ.మై. వైశాల్యము గల బ్రిటనునందు 180 వేల మైళ్ల పొడుగుగల రోడ్లు గలవు. దీనినిబట్టి భారతదేశ మెంత వెనుకబడియున్నదో తెలియగలదు. దేశముయొక్క వాణిజ్య పారిశ్రామికాభివృద్ధికి రోడ్లు చాల అవసరము. చాల గ్రామములకిపుడు సరియగు రోడ్ల సౌకర్యములు లేకపోవుటవలన స్థానిక మగు పంటసరకులకు సరియగు వెలలు లభించుటలేదు. ఇతర ప్రాంతములనుండి తెచ్చుకొనవలసిన పదార్థములకు చాల హెచ్చువెలల చెల్లింపవలసివచ్చుచున్నది. రోడ్లు లేకపోవుటచే ప్రజలు యెడ్లబండ్లు పడుచున్న అవస్థలకు అంతు లేదు.

ఇట్టి స్థితికి, కొంతవరకు ప్రభుత్వము వారవలంబించుచున్న విధానమే కారణము. పట్నములకు రోడ్లసౌకర్యములనుగురించి వారిటీ వలవరకును ఎక్కువశ్రద్ధ వహించుచుండిరి. ఆయాప్రాంతముల ఆవశ్యకతనుబట్టి చూచినచో పట్టణములపై వెచ్చించుచున్నంత మొత్తమును, గ్రామసీమలపై వెచ్చించుటలేదు. ఇపుడైనను మోటారుబండ్ల వ్యాపారము వచ్చిన 'పిమ్మటనే, గ్రామములకు రోడ్లను నిర్మించు విషయమున అధికారుల కెక్కువ శ్రద్ధ గల్గినది.

ఈదేశమున రోడ్లయభివృద్ధి విషయమున కొందరు గన్నరుచుశ్రద్ధకు కేవలము పల్లెటూళ్ల ప్రజలపై అభిమానమే కారణ మని చెప్పుటకు వీలులేదు. గ్రామములకు రోడ్లుపడుటతో బాటు, విదేశీయ దిగుమతులు కది మంచిరహదారి యగుచున్నది గ్రామములయందలి సంపద, క్రమముగ పట్టణములకును అచటనుండి విదేశములకును పోగలదు. రోడ్లు పడినవెంటనే మారుమూలలకు మోటారుబస్సులు, బైసికిళ్లు, ఇతర విదేశీయసరకులు ప్రవేశించుటయే ఇందుకు నిదర్శనము. భారతప్రభుత్వపు కన్‌సల్టింగు ఇంజనీయరగు కె. జి. మిచెలుగారుగూడ రోడ్లనిర్మాణమునుగురించి ప్రసంగించునపుడు, యుద్ధానంతరము వచ్చిపడు క్రొత్తబస్సులకు గల్గువ్యాపారము మాటయే వారికి తోచినదిగాని, గ్రామప్రజల సౌకర్యములు వారిదృష్టి నాకర్షింపకుండుట గమనింపదగి యున్నది. జాతీయార్థిక దృష్టియందు ప్రస్తుత దేశస్థితియందిది పూర్తిగ లాభకరము గాకపోయినను దేశీయ పరిశ్రమలు అభివృద్ధిపొందుటతో నీ లోపము చాలవరకు తొలగిపోవును. అందుచే గ్రామములకు రోడ్లసౌకర్యములవ్యాపింపజేయుటకు స్థానికసంస్థలును ప్రజలును గూడ పూనుకొనుటవసరము. రాష్ట్రీయ ప్రభుత్వములు గూడ, ప్రతి గ్రామమును రోడ్లుకందుబాటులోనికి దెచ్చుటకు నొక కార్యక్రమము నిర్ణయించుకొని కృషిసల్పుచో, నిది అంత కష్టసాధ్యము గాజాలదు.

ఇండియా మంత్రి ప్రకటనము

భారతీయుల అసంతృప్తి

ప్రభుత్వ వైఖరి యెడల సర్ నృపేంద్రసర్కారు అసమ్మతి

భారతీయుల కిది సవాలు - యం. యన్. రాయి

వాగాడంబరముతో కూడిన ప్రకటన - సర్ శివస్వామిఅయ్యరు

కలకత్తా, జనవరి 23:—

భారతదేశమునందలి అన్నిపార్టీలవారును తమ విభేదములను తామే పరిష్కరించుకొనవలెను. వారట్లుచేయనిచో మేమేమియు చేయజాలమని ఎమెరీగారు చెప్పుటవలన రాజ్యాంగాభివృద్ధి నరికట్టుటకు మైనారిటీలకు మంచిఅవకాశము కలుగుచున్నది అని అమెరిగారి ప్రకటనను విమర్శించుచు నిదివరకు రాజప్రతినిధి కార్యనిర్వాహక సభ్యుడుగానుండిన సర్ నృపేంద్రనాథ సర్కారుగారు చెప్పిరి. ఆయన ఈ క్రిందిభావములు ప్రకటించెను. "మీసమస్యలపై మీకు ఒడంబడిక కుదురుచో మాకు సంతోషము. లేనిచో తమకు న్యాయము, ధర్మము అనితోచినట్లు బ్రిటిషు ప్రభుత్వమువారు చేయుదురు అని లార్డుండుఫెరిలు సభలో ప్రధాని, ఇండియా మంత్రి చెప్పియుండిరి. కాని యిప్పుడు ఈవైఖరి మార్చుకొనబడెను. మీరు ఒడంబడనిచో రాజ్యాంగాభివృద్ధియుండదు. భారతదేశము విషయమై మాధర్మమును నిర్వర్తించు బాధ్యతను మేము వదలుకొనెదము అని వారిప్పుడనుచున్నారు. అన్నిపార్టీలవారు ఒడంబడిక చేసుకున్నగాని రాజ్యాంగాభివృద్ధి యుండదని చెప్పినచో 1935 సం॥పు ఇండియా శాసనము గావింపబడియే యుండదు. ఆగస్టులో రాజప్రతినిధిగావించిన ప్రకటనను గొప్ప రాజకీయ పార్టీలవారు నిరాకరించుట శోచనీయము. ఒక ముఖ్యవిషయతుతో దాని నంగీకరింపవలసినది. విస్తరింపబడిన కార్యనిర్వాహకవర్గము మంత్రివలె వ్యవహరింపవలెననియు, ప్రభుత్వ పాలసీకి సంబంధించిన అన్ని విషయములలోను సదరు కార్యనిర్వాహకవర్గమువారి అభిప్రాయమును కనుగొనవలెను అను మరతు కోరవలసినది. ఆ మరతును ప్రభుత్వమువారు నిరాకరించుచో రాజప్రతినిధిని నిరాకరించుట న్యాయమే. కాంగ్రెసు, జిన్నా, బ్రిటిషు ప్రభుత్వము వారు ముగ్గురు తమపట్టును వదలనప్పుడు అమెరీగారు చేసిన ప్రకటనవల్లను, వానిపై విమర్శలుచేయుటవలనను ప్రయోజన మావంతయు లేదు.

ఎమ్. ఎన్. రాయ్‌గారు

కలకత్తా, జనవరి 23:—

ఇండియామంత్రి గావించిన ప్రకటనను భారతదేశనాయకులకు సవాలుగా నున్నదని ఎమ్. ఎన్. రాయ్‌గారు తలచుచున్నారు. ఆయన ఈ క్రింది అభిప్రాయములు ప్రకటించెను

కాంగ్రెస్ వారు అవకాశములను జారవిడిచినమాట నిజమే. కాని ఎమెరీగారు ప్రకటన గావించుటకు పూర్వమే యితరభారతనాయకులు ఒకమార్గము నవలంబించియుండిరి. కలకత్తాలో జరిగిన డిమాక్రాటిక్ యూనియనువారు స్పష్టపరిచియుండిరి. నేరమును భారతీయులపైమోపిన ప్రయోజనములేదు. ప్రభుత్వవైఖరిపై సర్వము ఆధారపడియుండును. కాంగ్రెస్‌వారు పెట్టు ఆటంకములను లక్ష్యపెట్టక, ప్రభుత్వమువారు యితరుల తోడ్పాటు గైకొనవలెను. ఫాసిజమును ప్రతిఘటించుటకు యుద్ధములో భారతదేశము బాధగా సహాయముచేయవలెనని మేము కోరుచున్నాము. ఈ తోడ్పాటు గైకొనుచో బ్రిటిషువారి నుండి భారతీయులకు అధికారము యిచ్చు స్థితి యేర్పడును. మేము కేవలము భ్రమపడుచుంటాపిపోక, నిజస్థితులు గుర్తించియున్నాము. ఫాసిజమువలన కలిగిన ఉపద్రవమును తొలగింపమేము కంకణము గట్టుకొని యున్నాము. భారత రాజకీయసమస్య పరిష్కారము పటుపు ఆటంకము అధికారుల ఉదాసీన భావమే. అని రాయిగారు చెప్పిరి. (అ. ప్రె.)

సర్ శివస్వామిఅయ్యరుగారు

మద్రాసు, జనవరి 23:—

ఎమెరీగారి ప్రకటనవిషయమై మితవాద నాయకుడు సర్ పి. ఎస్. శివస్వామి అయ్యరుగారు ఈక్రింది అభిప్రాయములు తెలిపిరి:—

భారతదేశము ఏకముగా నుండవలెను. ప్రతివారికి తమ విజ్ఞానము నభివృద్ధి చేసుకొను అవకాశము ఉండవలెను, అని ఎమెరిగారు చెప్పిన మాటలు అందరికిని సమ్మతములే. కాని ఈ మాటల అర్థమును మరునపరుచు వాగాడంబరము ప్రకటనలో కలదు. దాని అర్థము బోధపడుటలేదు. పాకిస్థాను ప్రభుత్వమువారికి అనంగీకారమని తలతును. వినవారామాటనుస్పష్టము చేయవలెను. మహమ్మదీయుల విజ్ఞానమునకు హిందువులు నష్టము కలుగజేయలేదు. ఎట్లు నష్టము చేసిరో తెలిసికొనుట అవసరము. మహమ్మదీయులకు తగిన రక్షణలా సంగుటగూడ నాకు సమ్మతమే. ఎట్టి రక్షణలు కావలెనో స్పష్టముగా తెలియవలెను. మంత్రివర్గములలో మహమ్మదీయులకు కొన్ని స్థానములు ప్రత్యేకింపవలెనని వారు కోరుచోనందుకు నాకు ఆక్షేపణ యుండజాలదు. కాని మెజారటీ నిర్ణయములను నిరాకరించుట పనికి రాదు. వివిధ సమస్యలను మెజారటీవలన నిర్ణయింపవలసియున్నది. ప్రత్యామ్నాయ లేపనగా, మెజారటీ నిర్ణయము, లేదా బాహుబలమువల్ల నిర్ణయము గావించుట, లేక సరసమైన రక్షణ లేర్పరుచుట.

ఈ క్రింది విషయములను గూర్చి ప్రభుత్వమువారు స్పష్టముగా ప్రకటింపవలెను. (1) సైన్యములను భారతీయుల వశము గావించుట (2) ఇతర అధినివేశములవలె భారతదేశము పరిశ్రమల నభివృద్ధి చేసుకొను అధికారము కలిగియుండుట (3) యుద్ధము ముగిసిన ఒకటి రెండు సంవత్సరములలో భారతదేశమునకు అధినివేశ ప్రతిపత్తి యిచ్చుట.

(అ. ప్రె.)

ట్రిబ్యూన్ పత్రిక అసంతృప్తి

లాహోరు, జనవరి 23:—

గ్రేట్ బ్రిటను అండ్ ది ఈస్టు అను పత్రికా సంపాదకునికి ఎమెరీగారు గావించిన ప్రకటనవల్ల ఇండియాకును భారతదేశమునకును అనుకూలభావ మేర్పడునని మాకు నమ్మకములేదు. అని సంపాదకీయ వ్యాసములో ట్రిబ్యూన్ పత్రిక వ్రాయుచున్నది. మరియు పత్రికయిట్లు వ్రాయుచున్నది.

ఇండియామంత్రి వాగ్వైరచనలో మార్పున్నను ఆయన కార్యపద్ధతులలో మార్పేమియులేదు. భారతీయులకోర్కె సరసము కాదని ఎమెరీగారనుటలేదు. భారతీయులకు అధికారము సంప్రదింపజేయుట తనకు యిష్టమేకాని సంస్థానాధిపతుల క్షేమము, ఉద్యోగీయుల క్షేమము రక్షింపబడవలెనని ఆయన చెప్పుచున్నాడు. భారతదేశ రక్షణము విషయమై తమకు బాధ్యతకలదని ఆయన చెప్పుచున్నాడు. ఈప్రయత్నమున భారత జనసామాన్యమునకు నష్టము వాటిల్లినను ఆయనకు చీమకుట్టినంత మాత్రమైనను నొప్పియుండదు. భారతదేశము ఏకమనియు, ఈఐక్యములేనిది భారతదేశమునకు శాంతియుండదనియు ఎమెరీగారు చెప్పినమాటతో నందరు నంగీకరింతురు. ప్రతివారి విజ్ఞానము అభివృద్ధియగు నవకాశము లుండవలెనని గూడ నేకీభవింపని వారుండరు అని పత్రిక వ్రాయుచున్నది. (అ. ప్రె.)

సర్ మహారాజ సింగుగారి అసంతృప్తి

లక్నో, జనవరి 23:—

ఎమెరీ చెప్పినదానిలో క్రొత్తయేమియు లేదు భారతదేశముయొక్క ఏకత్వమునుఆయన చాటుట నాకు సంతసము కలిగించుచున్నది. మతభేదములను తొలగించుకొన జాలనందుకు ఆయన మనలను విమర్శించుచున్నాడు. కాని ఆయన ప్రకటనలో విమర్శింపదగిన విషయము లనేకములుకలవు అని ఎమెరీ ప్రకటన విషయమై మితవాద నాయకుడు సర్ మహారాజ్ సింగుగారు చెప్పిరి. దేశములోని పార్టీలవారిని సమావేశపరిచి, అందరికి అంగీకారము కలుగునట్లు ఆయన చేయవలెను. ఒడంబడికకు దురనిచో అప్పుడు వారు తమఅభిప్రాయమును ప్రకటింపదగుదురు. యుద్ధమైన తొంతకాలములోగా భారతదేశమునకు అధినివేశప్రతిపత్తి యిత్తుమని వారు ప్రకటింపవలెను అని మహారాజ్ సింగుగారు చెప్పిరి. (అ. ప్రె.)

కాంగ్రెసు నాజీసహాయం చేయుటలేదు

సత్యాగ్రహ పరమార్థ విచారణ

కోర్టులో వినోబాభావే స్టేటుమెంటు

వార్ధా, జనవరి 24:—

నిన్న కోర్టులో వినోబాభావే యీ కింది విధంగా ఒక స్టేటుమెంటు చేసిరి:—

నేను యీకోర్టుయెదుట హాజరయ్యే గౌరవము, ఆనందము నాకు లభించినప్పుడు కాంగ్రెసు నాపై పెట్టిన కార్యక్రమము క్రొత్తగ నుండెను. కారాగారములో మూడు మాసము లీ విషయమై యేకాకిసుండి ఆలోచించితిని. నేను చేసిన పని యుక్తమనే విశ్వాసము నాకు కల్గినది. ఏమి చెప్పినా, యేమి చేసినా కాంగ్రెసు ఉద్యమము శాంతి ఉద్యమమే. ప్రపంచము వినని యెరుగని సంరంభములో నుండగా శాంతిని స్థాపింపగోరుతున్నది. కాంగ్రెసువాదు లందరకును ఒకే యుద్దేశము లేకపోనెదరు. నిజమేకావచ్చును. కాంగ్రెసు గౌరవాన్ని నిలువబెట్టుటకు కాదన సక్కరలేదు. సత్యాగ్రహు లందరును కలసి చేసేపని సంరంభము యొక్క స్వరూపమును నిర్ణయించునుగాని వ్యక్తుల భిన్నాభిప్రాయములు నిర్ణయింపవు. భారతదేశ మంతయును కాంగ్రెసును అనుసరించు నంతటి మార్పువచ్చునని, యీసంరంభం అంతరించునని కాంగ్రెసు వారనుకొనుటలేదు భారతదేశాన్నంతను తమ పక్షమునకు మార్చుకోలేనంతమాత్రమున కాంగ్రెసు తన పవిత్రకార్యమునుండి విరమించజాలదు. ఈ శాంతకార్యమునందు గల విశ్వాసమును సత్యాగ్రహముద్వారా కాంగ్రెసు భారతదేశమున కంతపును, ప్రపంచమునకును ప్రకటింప బూనినది. ఆ కార్యామపరమునందే భారతి స్వాతంత్ర్య మార్గముగలదు. అదియే జనసామాన్యమునకు తెలిసినయంశ భారతదేశమునకు స్వాతంత్ర్యము లభించునపుడు ఈ భూమియందు పరాధీన జాతులన్నింటికిని నాజీ ఫాసిస్టువలలో చిక్కుకొన్న ఐరోపీయ మానవజాతులన్నింటికిని స్వాతంత్ర్యము లభించగలదు. అందుచేత కాంగ్రెసు యుద్ధమును నిరోధించుటతో నియంతృ ప్రభుత్వములకు దోహదుడుచున్నదనుట మహాపచారము. బ్రిటిషు ఇంపీరియలిజమును కాంగ్రెసు నిరోధిస్తున్నది. అంతకెన్నో రెట్లు నియంతృరాజ్యములను నిరోధించుచున్నది. అయితే యిది సాత్వికనిరోధము. అహింసతో కూడినది. మానవునికెవనికిని హానిచేయకుండుటయే దీని పరమార్థము. అందుచేత బ్రిటిషుప్రభుత్వము యీబంగారమువంటి స్వల్పసత్యమును గ్రహింపనంతకాలము, దీనిని బోధించుట నేరమని యెంచినంతకాలము నావంటి కాంగ్రెసువాదులు సంతోషముతో శిక్షకు పాత్రులుకావలసినదే. ఇప్పుడు కావలెనని నావంటి మానవులు యీ నేరమును జేయునపుడు సాంఘికముగను రాజకీయముగను యిది యొక సుగుణముగను ధర్మముగను యెంచియే చేయుచుందురు. శిక్షను సంతోషముతోనే భరించెదరు.

అహింసయొక్క అపారశక్తి

గాంధి మహాత్ముని అభిప్రాయం

ఢిల్లీ, జనవరి 23:—

భౌతిక ప్రపంచంలో శాంతిని నెలకొల్ప గల శక్తి అహింసకు వుండాలని ఢిల్లీనుంచి ఒక పత్రికా సంపాదకుడు మహాత్ముణ్ణి వ్రాశాడు. భౌతిక ప్రపంచంలో అహింసకు ప్రభుత్వాధికారం కలుగగానే భౌతిక పరత్వం మరుగుపడుతుంది. అహింసతో కూడిన యుద్ధంలో ప్రయత్నం, సాత్తులు నీతి యివేవి వ్యర్థంకావని మహాత్ముడు వ్రాశాడు.

జి. లక్ష్మీనారాయణగారి శిక్ష

మదరాసు, జనవరి 24:—

శ్రీ జి. లక్ష్మీనారాయణగారు, మైలాపూరు లేలుకు సర్కిలులో ఉపాధ్యాయులుగ నుండినవారు నేడు దయం మైలాపూరులో లజపతిపార్కు, యుద్ధప్రతిపాదన ప్రచారం చేసినందున అరెస్టు చేయబడిరి. ప్రధాన మేజస్ట్రేటుగారు వారికి 6 నెలలు కఠినశిక్ష విధించి, సి. క్లాసు ఒడంగిరి.

★ వ్యాఖ్యలు - విమర్శలు ★

మద్రాసు లాకాలేజీ ఆంధ్ర విద్యార్థులు ఏర్పాటుచేసిన ఆంధ్రవార మహోత్సవంలో ఉపన్యసిస్తూ శ్రీతల్లాప్రగడ శివశంకరశాస్త్రిగారు కల్చరంటే-రసికత అనవచ్చున్నారు. ఈరసికతఅనేది లలితకళలన్నీ నేర్చుకుంటేనే గాని అలవడదన్నారు. లలితకళలు త్రివిధములగు మాలిన్యాలను పోగొడతాయిట.

* * *

లలితకళ నేర్చుకుంటే రసికత వస్తుందన్నారు. రసికత వల్లత్రివిధములైన మాలిన్యాలు పోతాయన్నమాట. లలితకళలవల్ల గాని రసికత అబ్బదు. ఈకళలవల్లనే వారుచెప్పిన మూడురకాల (మనోవాక్కాయ) మాలిన్యాలూ పోతాయి. కాబట్టి రసికతవల్లగూడా అవి పోవాలిమరి.

* * *

రసికత రావటానికి వాస్తుశాస్త్రం, చిత్రలేఖనం, కవిత్వం, సంగీతం కావాలన్నారు. అయితే వాటిపఠనవల్ల వచ్చేరసికత ఎలాంటిదనూ అంటే, రమణీయవర్తనం అలవరుచుకోటమే అన్నారు.

* * *

అయినా ఈరమణీయవర్తనం అంటే ఏమిటా అని చూస్తే 'క్షణేక్షణే యన్నవతాముపైతి తదేరూపం రమణీయతాయాః' అన్న కాళిదాసుమాట జ్ఞాపకానికి వచ్చింది. నిమిషం నిమిషం కొత్త బురఖాలు తగిలించేదా రసికతకు ఫలితం? లేక, నిఘంటువుల సహాయాన్ని కోరితే', ఆనందకరమైనది, గుణకరమైనది సుందరమైనది' అంటూ మందుల గుణగణంలా కనిపించింది.

* * *

క్రాస్‌వర్డు పజల్సులాగా రమణీయ వర్తనం పిట్టలను అతికి, సుందరమయినదో రుచికరమయినదో మనోహరమయినదో అయిన నడవడి అని తేలుద్దాం.

బాగానేవుంది. మనోహరమయిన నడవడి అంటే ఏమిటేమరి? ఇక్కడ నిఘంటువులూ నిరుక్తాలూ నోరు మెదపవు. వాటిని ఏంచేసినా అవిహారీలే దచ్యుతాలేదన్నట్టు మూగనోం పడతాయి.

* * *

ఈ నడవడి అనేది మనోహరమయిందో, వికారమయిందో మరొకరు నిర్ణయించుట అనేసమస్య అడ్డుపడుతుంది. నడవడి మంచిదా, చెడ్డదాఅనేది సంఘం అనేదేగా నిర్ణయించేది; కాక, ఎవరికి వారేనా?

* * *

ఫలానావాడినడవడి ఏ మీ బాగా లేదని ఒకరంటే, అది తమకు సంబంధించినంతవరకూ, తమదృష్టికి తోచినంతవరకేగా? కాబట్టి మనోహరమైన నడవడిఅంటే మామూలుగా అంగీకారమైనదని అర్థం చెప్పకోవాలిసాస్తోంది. అంటే బతికినేరవడం అని పించింది. ఈ ఒకముక్క చెప్పటానికేనా శాస్త్రులవారు ఇంత ద్రావిడ (కాదు మహాంధ్ర) ప్రాణాయామం చేశారని అనుకోబోతే, వాచారంభణం వికారోనామధేయం, మృత్తికేత్యేవసత్యం అనేది గుర్తుకొచ్చింది.

* * *

ఆల్బేనియాలో గ్రీసుసైనికుల ప్రతాపానికీ, బ్రిటిషు విమాన, నౌకాదళాల తాకిడికి తట్టుకోలేక ముసోలినీ సైన్యాలు లోకుముడుచుకుంటున్నాయి. లిబ్యాలో జనరల్ వావెల్ ముందుకు చొచ్చుకపోతున్నకొద్దీ ఇటలీసైనికులు పిక్కబలం చూపుతున్నారు. ఈ పలాయనప్రకాండ అయినా ఆట్టేకాలం సాగేట్టు తోచదు. బ్రిటిషుసైన్యాలు ఇదే విధంగా, ఈ వేగంతోనే విజయయాత్ర సాగిస్తే ముసోలినీ ముసలమ్మఅవటం ముమ్మాటికీ నిశ్చయము.

"ఫ్రాన్సు పడిపోయింది. వున్నదంతా హిట్లరు ఎగర తన్నుక పోతాడేమో" నని అసహాయ యైన గ్రీసుమీద కెగబడ్డాడు అమాంతంగా ముసోలినీ. ఎగబడి మెళ్లోసుసదిగబడ్డాడు. మధ్యధరా సంద్రంలో ఇహమాట దక్కదని గ్రహించి, 'లా వొక్కింతయు లేదు, ధైర్యము విలోలం బయ్యె.....నీవే తప్ప యిసోపరం బెరుగ మన్నింపందుసర్ దీనునిన్ రావే, కావవే, బ్రోవవే అంటూ మళ్లీ హిట్లరు దగ్గరికి పరిగెత్తాడు.

* * *

గురువు హిట్లరు శిష్య పరమాణువు ముసోలినీకి ఏం వుపదేశించాడో చిదంబర రహస్యముగానే వుండిపోయింది. అదేమైనా, జర్మన్ విమాన దళాలు సిసిలీ మొదలయిన ఇటలీ సైనిక కేంద్రాలను ఆక్రమించుకోటం చూస్తే ముసోలినీ ఇటలీని చేచేత నాటలకు దత్తము చేస్తున్నాడని అనుకోక తప్పదు.

* * *

వీధిలో ఒకఅరుసుమీద ఒకబిచ్చగాడు కూర్చొని దారినిపోయేవారందర్నీ బిచ్చంఅడుగుతున్నాడు. 'చితికిపోయినవాణ్ణిబాబూ' అంటూ రాసివటం వొహటి అతని మెళ్లో వేళ్లాడుతూవుంది. ఒక ముసలామె పాపం ఆసటంమీద రాసినమాటలు చదువుకొని ఒక పావలా వాడి ఎల్బీలో పడేసి ముందుకు సాగింది.

నాలుగైదు నిమిషాలు దాటిం తర్వాత అదే బిచ్చగాడు ఆ వీధిని పరుగెత్తడం చూసి ఆ ధర్మం చేసిన ముసలమ్మ ఆతణ్ని నిలదీసి "చితికిపోయినవాడివంటివే? నువ్వలా పరుగెత్తుతున్నావే?" అని అడిగింది.

అందుకా భిక్షకుడు చెప్పిన సమాధానం: "అమ్మా చితికిపోవటం అంటే ఆర్థికంగా కాదు. ఆర్థికంగా చితికిపోయినవాణ్ణి."

అఖిల దక్షిణ భారత
పారిశ్రామిక ప్రదర్శనము
బెజవాడ
ఫిబ్రవరి 14 — మార్చి 25
పరిశ్రమలు - న్యాయామములు - వినోదములు
హాటలు - నృత్యములు మొదలైనవి.
స్టాల్సుకు, ప్రాస్పెక్టస్‌కు,
యస్. హెచ్. ఉప్పాల్,
ఆర్గనైజరు పేర వ్రాయుడు.

ముచ్చటైన 3 వ వారము
శ్రీదుర్గాకళామందిరము
బెజవాడ.
24-1-41 శుక్రవారం
మొదలు
ఫీమన్ ఫిల్మ్సువారి క్రొత్త
తెలుగు టాకీ
ధర్మపత్ని
DHARMA PATNI
(IN TELUGU)
మిస్ శాంతకుమారి, రాజు, భానుమతి, మిస్టర్ హనుమంతరావు, కుటుంబరావు, వగైరా.

ఉచితము
రు 20,000 ఖరీదుగల బహుమతులు
శుద్ధమైన మా మందు "పారిస్ బ్యూటీ" (రిజిస్టర్డు) శరీరమున ఏ భాగమునందున్నవి. డుకులనైనను తొలగించును. దీనిని వాడినా తావు జీవితకాలమున మళ్లీ వెంట్రుకలు పెరుగవు. చర్మము మృదువుగాను, మెత్తగాను, అందముగా నుండును. సీసా ఖరీదు రు 2-0-0 పోస్టేజి అదనము.
ఈ మందు అందరికి తెలియునటుల చేయుటకుగాను ప్రతి సీసా మందు కొన్నవారికి అందమైన రిస్టు వాచ్, సాగసైన (సెల్యులాయిడ్) ఫౌంటెన్ కలము బహుమతిగా యివ్వబడును. గడియారము, కలము గట్టిగా ఆదముగా నుండును. 10 సంవత్సరాల గ్యారంటీ. ప్రతి గడియారము, కలముతో పాటు గ్యారంటీఫారము పంపబడును.
హెచ్చరిక:— పరీక్షనిమిత్తము ఒక సీసా మందు కొనదలచినవారు రెండు సీసాలు మందు కొనే వారికి మాత్రమే గడియారములు, రెండుకలములు తప్పకుండా లభించును. లేకుండా పంపబడును.
వుత్తరము ఇంగ్లీషు వ్రాయుడు.
THE INDIAN TRADING CO.,
A. P. Hoshiarpur, (N. W. R.)

మాకు తోడ్పడుడు
ప్రతి గృహము సుఖముగా
నుండునట్లు చేయుటకు
మాతో కలియుడు
వెంటనే
—ఒక రూబీ పాలసీ—
తీసికొనుడు
RUBY GENERAL INSURANCE Co.Ld.
Head Office CALCUTTA.
జీవితము, అగ్ని, మోటారు
మరియు పనివాండ్ర
నష్టపరిహారము వగైరా
భీమాలు చేయబడును
మద్రాసు బ్రాంచి:
12, తంబుచెట్టి వీధి.
పో. బా. 195. ఫోన్ 3581.
మేనేజరు:—
ఇ. నటేశన్.

మాటమంచిదైతేవ్వం
పన మేహాము, మేహపొడులు మధ్యం, చ[illegible] రోగములు, కీళ్లనొప్పులు, మొ॥ వాటిని [illegible] పించును 20 ఔన్సు డబ్బి 1/4 పి 0-7-0 పి [illegible] ండ్ కో, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా. No. 5.

మా హైదరాబాదు లేఖ

హైదరాబాదు ఆర్థిక మహాసభ

మధిరతాలూకా ప్రజలకు అన్యాయం జరిగిందా?

రైలుపట్టాలమీద రాయినుంచినందులకు శిక్ష

(స్వకీయవిలేఖిని)

హైదరాబాదు, జనవరి 21:— సుప్రసిద్ధ పత్రికాప్రముఖులు, కంట్రాక్టరులు, దాతలు సంఘసేవాపరాయణులునగు చీకోటి వీరన్నశ్రేష్ఠిగారిమరణమునకు విచారము తెలిబుచ్చుటకు యీ నెల 18 వ తారీఖున సికందరాబాదులోని జంషెడ్ హాలులో శ్రీ హనుమయ్య నుష్ఠగారి అధ్యక్షతక్రింద సభ జరిగెను. శ్రీ రాజనరసింహశాస్త్రిగారు అప్పయ్యశాస్త్రిగారు దత్తాత్రేయులుగారు, యం. యస్. శర్మగారు కీర్తిశేషుని గుణగణములనుగురించి అతని సత్కార్యములనుగురించి ఉపన్యసించిరి. మరణమునకు విచారమును దెల్పుతీర్మానము సభికులందరు నిలబడి గావించిరి.

రైల్వేలైనుమీద రాయినుంచుట

హనుమయ్య లక్ష్మయ్య అనుయిద్దరు హరిజనబాలకులు మీటర్ గేజి సెక్షనును మీదనున్న గొల్లపల్లిదగ్గర రైలుపట్టాలమీద రాయిపెట్టి అక్టోబరు 1940 నాటిరాత్రి రైలును క్రిందపడవేయుటకు ప్రయత్నించిరను నేరముక్రింద సికిందరాబాదు సిల్లాజడ్జిగారను దివాన్ బహదూరు లోబోగారు హనుమయ్యకు ఒక సంవత్సరం కఠినశిక్షవిధించిరి. లక్ష్మయ్య నుండి సత్ప్రవర్తనకై రెండుసంవత్సరములకు ముచ్చెలికా తీసుకొనుమనిరి.

మల్లాపురందగ్గర తుంగభద్రకు ఆనకట్ట

తుంగభద్రానదియొక్క నీరును కొంతవరకు ఉపయోగించుకొనుటకు వీలగుటకై మల్లాపురందగ్గర ఆనకట్ట నిజాం ప్రభుత్వమువారు కట్టబోవుచున్నారని తెలియుచున్నది.

మూడవ హైదరాబాదు ఆర్థిక మహాసభ

నిజాంప్రభుత్వంలో పి. డబ్ల్యు. డి. శాఖామంత్రులగు రాజాధర్మకీర్తన్ బహదూరుగారు ఆర్థిక మహాసభా ప్రారంభోత్సవము యీ నెల 18వ తేదీన గావించిరి. వారు తమ ఉపన్యాసమునందు సంస్థానములోని ప్రజల ఆర్థికస్థితి బాగుచేయుటకును, వ్యాపారమును, పనివి అభివృద్ధిగాంచుటకును పరిశ్రమల స్థాపించవలెననియు, ప్రస్తుతయుద్ధపరిస్థితులు అందులకుతగిన అవకాశములనొసంగుచున్న పనియు, పంచవర్ష ప్రణాళిక పెట్టుకొని పాటుపడవలెనని చెప్పిరి.

సిమ్మట రిటైర్డు చీఫ్ ఇంజనీరగు నవాబు అహసన్ యావర్జంగుగారి అధ్యక్షతక్రింద మహాసభ జరిగెను. అధ్యక్షులు ప్రజలు గ్రామాలనదలి పట్టణములలో మూగకుండ చేయవలెననియు, స్థానికపరిశ్రమలకు సలహా నిచ్చి సహాయపడుటకు ఒక రిసర్చికమిటీ స్థాపింపవలెననియు చెప్పిరి.

సంవత్సరోత్సవ నిజాం ప్రభుత్వ ఇన్‌ఫర్మేషన్ బీరో డైరక్టరుగారగు హబీబు రహమాన్‌గారి అధ్యక్షత క్రింద ఆర్థిక మహాసభ 19 తారీఖున మరల సమావేశమైంది. వారి ఉపన్యాసంలో జాగ్రత్తతోను మెలకువతోను నిజాం రాజ్యాన్ని పరిశ్రమలతో నింపివేయుటకు ఆలోచించవలెనని సెలవిచ్చిరి.

నిజాం ప్రభుత్వం - మధిరతాలూకా ప్రజలు

బాదాపు ఆరు సంవత్సరాలక్రిందట రైల్వేబస్సుల సర్వీసుకొరకు మధిరతాలూకాలో క్రొత్తరోడ్లను వేయించిరి. ఆరోడ్లకొరకు రైతులనుండి తీసుకొన్న భూమికి ప్రతిఫలము యింకా సుట్టనట్లు తెలియుచున్నది. ఈమధ్య రైతులు అనేక మహజరులు పట్టుకొనగా ఎకరం రెండువందల రూపాయలమేరలు మూడువందలు చేయుచున్నట్టి సారవంతమైన భూములకు ప్రభుత్వం వారు ఎకరానికి రు 50/- నూ॥ యిస్తామని రైతులకు నోటీసులు పంపినట్లును, రైతులు అందులకు ఒప్పుకొనక ప్రభుత్వమువారికి మరల దరఖాస్తు పెట్టుకొనినట్లు తెలియుచున్నది.

మామిడితోటల యజమానులు

తునిలో మార్కెటింగు ఆఫీసరు అధ్యక్షతను సమావేశ మగుట

అనకాపల్లి యలమంచిలిలో ప్రధానసంఘముల నేర్పరుప తీర్మానము

తుని, జనవరి 20:— చెన్నపురి రాజధాని మార్కెటింగు ఆఫీసరుగారగు శ్రీ రావుబహద్దరు కె. గోపాలకృష్ణరాజు గారి ఆధిపత్యమున, తునిపురమున కేంపువేయుచున్న శ్రీ యస్. సీతారామపాత్రుడు యల్. ఎ. జి. అసిస్టాంటు డైరక్టరు ఆఫ్ అగ్రికల్చరు, రాజమండ్రివారి ఆహ్వానమున, నేడు సాయంత్రము 4 గంటలకు యిచ్చట మామిడితోటలు పెంచుచున్నవారి సమావేశము జరుపబడెను. యీ సభకు డిప్యూటీ డైరక్టరు ఆఫ్ అగ్రికల్చరు, కాకినాడ, విశాఖపట్నం అసిస్టాంటు డైరక్టరుగారు, రాజమండ్రి డిప్యూటీ రిజిస్ట్రారు వారున్న, తోటకామందులలో ప్రముఖులును విచ్చేసిరి.

ఈ జిల్లా ప్రసిద్ధి కెక్కియున్న మంచి మామిడిపళ్ల రకములను అమ్మి చెలామణి చేయుటకు మార్గముల సభివృద్ధి పొందించుటకు యీ పురమందు కేంద్రసంస్థను స్థాపించిన కలుగు లాభములనుగూర్చి శ్రీ పాత్రుడు గారు ముచ్చటించిరి. ఇతరమైన పంటలకు పనికిరానిచోట్ల మామిడితోటలను వ్యాపింపచేయుటవలన లాభములను అవసరమును గూర్చి నొక్కివక్కాణించిరి.

తీర్మానములు

యీ క్రింది తీర్మానములు ఆమోదింపబడినవి.

(1) ఆయాప్రాంతములందు మామిడితోటలు గలవారి లాభముకొరకు, అనకాపల్లి, యలమంచిలి గ్రామములలో తోటలు పెంచువారి ప్రధాన సంఘములను ఏర్పాటు చేయుటకున్ను, యిప్పుడు రాజమండ్రి పిఠాపురములలోఉన్న సంఘములను కేంద్రసంస్థకు సంబంధ మేర్పర్చుటకున్ను తీర్మానించబడినది.

(2) తునిలో కేంద్రసంస్థ నేర్పర్చి అందలి సభ్యత్వము ప్రధాన సంస్థల మెంబర్లకును ఇతర ప్రత్యేక వ్యక్తులకును తావిచ్చుచు, ముఖ్యముగ మామిడిపళ్ల బజారమ్మకమును, సమన్వయించుచు స్వాధీనపర్చుకొని క్రమ విక్రయములను సమర్థవంతియం దుంచుటకున్ను తీర్మానించవలసినది.

(3) ఈ వచ్చే మామిడిపళ్లకాలములోగా పనిని పూనికతో శ్రద్ధవహించి చేయుటకు తీర్మానించవలసినది.

(4) అనకాపల్లి యలమంచిలిలో ప్రధాన సంఘముల నేర్పర్చినతోడనే తునిలో కేంద్ర సంస్థకు ప్రత్యేక వైదాల నేర్పాటు చేయుటకు తీర్మానించవలసినది.

(5) సంబంధము గల డిపార్టుమెంట్లవారి నందరిని యీ ఏర్పాట్లు చేయుటకు ప్రత్యేక స్టాఫ్‌ను నియమించుటకు కోరవలసినది. ఈ మధ్యకాలములో యీ ప్రాంతములలో పని చేయుచున్న ఉద్యోగులు, ఒక కమిటీ సహాయముతో అవసరమగు ప్రారంభప్రయత్నాలు చేయుటకు తీర్మానించవలసినది.

(ఒ. వి.)

పాలకొల్లు విద్యార్థుల సమ్మె

పాలకొల్లు, జనవరి 22:— స్థానిక పురపాలకోన్నత పాఠశాలలో స్కూలుఫైనలు క్లాసులోని 52 విద్యార్థులలోను 7 గురు విద్యార్థులను స్కూలుఫైనలు పరీక్షకు పంపరనిన్ని ఇంకా 7 గురిని పంపక పోవడం ఉద్దేశ్యంలో వున్నట్లు విద్యార్థులకు తెలిసి నిన్నను బడికి వెళ్లకుండ మానివేసినారు. కొద్దిమంది మాత్రం వెళ్లినట్టు తెలిసినది.

హెడ్మాష్టరుగారును, తతిమ్మ ఉపాధ్యాయులును యీ పరిస్థితి ఆలోచించి 'డిటెన్షన్' పద్ధతి తీసివేసెదమని చెప్పిన మీదట యీ గొడవ విద్యార్థులందరు పాఠశాలకు వెళ్లినట్లు తెలిసినవి. (స్వ. వి.)

ఆంధ్రోదయ రాజ సంఘము

మచిలీపట్నం, జనవరి 22:— ఆంధ్ర ముదిరాజ సంఘము ద్వితీయ సమావేశము చినలింగాల, నిడివాడ, చేరుగుర్తి పాడు గ్రామములలో యీనెల 19, 20 తేదీలలో మారుటూరు గ్రామంలో పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ గాలం వీరరాఘవయ్య గారి అధ్యక్షతక్రింద జరిగినది.

శ్రీ చోడిశెట్టి వెంకటకృష్ణారావు గారు ముదిరాజసంఘపు పూర్వచరిత్రను వివరించుచు మాట్లాడిరి.

జనరల్ సెక్రెటరీ శ్రీ పిట్టా రఘునాథరావుగారు సంఘపతనమునకు కారణములు, సంఘపు నిర్మాణ కార్యక్రమాన్ని గురించి మాట్లాడిరి. (ఒ. వి.)

రాజకీయ ఖైదీలకు తరగతి భేదము లుండకూడదు

సంద్యాల మహిళాసభ తీర్మానములు

సంద్యాల, జనవరి 21:— శ్రీ మహాత్మాగాంధిగారితో త్వరలో రాజీకి గడంగి ప్రభుత్వమువారు ప్రస్తుత రాజకీయ ప్రతిష్టంభనను సంతమొందింపవలసినదనియు, జైలునందున్న రాజకీయ ఖైదీలకెల్లను ఒకటే తరగతి యొసంగి, వుచిత సౌకర్యముల నొసగుచు వలసినదనియు ప్రభుత్వమువారిని కోరుచు స్థానిక మహిళా సమాజమువారు శనివారం సాయంత్రమున శ్రీమతి యలుకూరు సుబ్బరత్నమ్మగారి అధ్యక్షతను సమావేశమై తీర్మానించిరి.

భారతదేశమున స్త్రీలకును పురుషులతో బాటు సమాన రాజకీయ, ఆర్థిక హక్కుల నొసంగుచును, స్త్రీలకును ప్రభుత్వపుద్యోగములందు పదవుల నొసంగ ప్రభుత్వమువారు త్వరలో చట్టములు గావించవలసినదిగా మరియొక తీర్మానము గావింపబడెను. శ్రీమతి యెర్రగోని వెంకటరత్నంగారు పైతీర్మానముల ప్రతిపాదించి విషయముల విశదీకరించిరి.

బెంగుళూరునందు గత మాసమున జరిగిన అఖిలభారత మహిళాసభ తీర్మానములు, యితర విషయములను గూర్చియు, మహిళా పుద్యమమును గూర్చి యుపన్యసింపబడెను. (స్వ. వి.)

ఇచ్ఛాపురం తాలూకా రైతుమహాసభ

ఇచ్ఛాపురం, జనవరి 21:— తే 19-1-41 దిని రాజపురం గ్రామములో మధ్యాహ్నం 2 ఘంటలకు శ్రీయుత పిన్నింటి రామన్నశర్మ, బల్లెడి అప్పలస్వామి, ఎంపరాజయ్యరెడ్డి యీపిరి పురుషోత్తం లక్కోజి భరతాచారి మరి అనేకమంది రైతు ప్రముఖులు సమావేశమై తాలూకా కాంగ్రెసు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీయుత లక్కోజి భరతాచారిగారు దీర్ఘముగా యుపన్యసించినారు.

యీ సంవత్సరము మదరాసు ప్రభుత్వమువారు రైతుల కివ్వవలసిన శిస్తురిబేటు రైతులంతా పొందవలెననిన్ని, తిలోగుసు రైతులకు చెందని గ్రామాలవారు వెంటనే కార్యాలయానికి తెలియచేయాలని గామాలవారిని కోరుచు యీ తాలూకాలో యర్రగోరాడ పుట్టుగ పాడియా పుట్టుగ గ్రామాలలో మంచినీరు లేక చేలకొలంది ప్రజలు ఇప్పకష్టాలు అనుభవించుచున్నారు. కాన ఆయా గ్రామాలకు వెంటనే తగిన నీటి వసతులుకల్పించవలసినదిగా విశాఖపట్టణం జిల్లా కలక్టరు వార్ని కోరుచు తీర్మానములు గావింపబడెను.

నూతన కార్యవర్గము

యీ దినవారిని 1941 సం. కార్యవర్గ సభ్యులుగా యెన్నుకోవడమయినది.

(1) పైల శింహాద్రిరెడ్డిగారు, (ధర్మపురం ప్రెసిడెంటు)

(2) పిన్నింటిరామన్నశర్మ.(రాజపురం) వైస్ ప్రెసిడెంటు.

(3) లక్కోజి. భరతాచారి (రాజపురం) ప్రధానకార్యదర్శి.

(4) బోర్లజగన్నాయకులు (బార్లపుట్టు గ) సహాయ కార్యదర్శి.

(5) బల్లెడి అప్పలస్వామి సహాయ కార్యదర్శి. (ఒ. వి.)

జగ్గయ్యపేటలో నూలువడకు పాఠశాల

జగ్గయ్యపేట, జనవరి 22:— ఇదివరలో ప్రకటింపబడిన ప్రకారము నూతన పద్ధతులపై ఏకులుచేయుట, నూలు వడకుట యందు సందిగాను తాలూకాలోని యువకులకు తర్ఫీదు నొసంగు పాఠశాల 19-1-41 తేదీ నుంచి ప్రారంభింపబడినది.

శ్రీ అసుముల రామగోవిందశర్మగారి పాఠశాలను తెరచిరి.

శ్రీ నుండా సన్యాసిరాజు నుష్ఠగారు దరఖాస్తు సంఘం ఆంధ్రశాఖ యొక్క (ప్రచారకులు) శిక్షణ యొసంగుచున్నారు. యీపాఠశాల యందు మగ్గమునేయుటపై మంచి ఏకులు తయారుచేయుట దేశవాళీ రాట్నము వడికిన రాట్నము, యరవాడ రాట్నము, మగరాట్నములపై నూలు తీయుట, నూలు యొక్క బలము, నెంబరు కోసుగోలు భరత నిర్ణయించుట, శుద్ధపరుచుట, అమ్మకములు చేయుట, నడుపు మజూరీలు క్రమముగా వడుకువారికి చేయుటకు పలయు సాధనములు తెలుపబడును. (ఒ. వి.)

ఆంధ్రదేశ వార్తలు

పాలకొల్లు

జనవరి 22:— 19, 20 తేదీలను శ్రీకాకుళము తాలూకా కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ వేదనభట్ల నరసింహాచార్యులుగారు, చిట్టివలస, పైలాడ, రామచంద్రపురము, ఆనందపురము, కొండవలస, మునగవలస గ్రామాదులలో సంచారముచేసి, నిర్మాణ కార్యక్రమ ఆవశ్యకత, రాట్నపరిశ్రమ, నేతపరిశ్రమ స్వదేశవ్రతాచరణ ఆవశ్యకత మున్నగువాని గూర్చి ప్రజలకు బోధించిరి. (స్వ.వి.)

చీరాల

జనవరి 22:- చీరాలలోని విఠలనగరమున శ్రీ పాండురంగ మందిరములో ధనుర్మాస ప్రారంభమునుండి భక్తాగ్రగణ్యులగు శ్రీకూర్మదాసుగారి ప్రయత్నఫలితముగా అక్కడ నిర్మించిన అలంకారమగు పందిరిలో నిత్యము తరంగకాలక్షేపములు ప్రభాతసేవలు అతివైభవముగా జరుపబడుచున్నవి.

ఫిబ్రవరి 10, 11, 12 తారీఖులలో సామ్రాజ్యపట్టాభిషేకము జరుగునని ప్రకటింపబడినది. (స్వ. వి.)

భీమునివట్టణము

జనవరి 21:— బోడవరం కాపురస్తులు సువర్ణఘంటాకంకణాంకితులగు శ్రీ పసుపులేటి హనుమంతరావు భాగవతారుగారు సంపూర్ణరామాయణం సూరికథా కాలక్షేపములను సుమారు పెలరోజులు గావించి పురజనుల మన్ననలను బడసిరి.

ఈ సం॥ సంక్రాంతిపండుగలలో జూదము చాల తగ్గిపోయినది. పోలీసు సబు ఇన్‌స్పెక్టరు శ్రీ పి. సోమసుందరంగారు తీసుకొన్న గట్టిచర్యచే జూదము మాన్పింపబడుట కడుశ్లాఘనీయము.

యుద్ధనిధి సహాయార్థము 18 తేదిని హైస్కూలు హాలులో 'రంగూనురౌడీ' అను లేనుసు నాటకప్రదర్శనమును జనాబు రషీద్ పాహెబు బి. ఏ. గారు ఏర్పాటుచే సిరి. సుమారు రూ 1000 నాటకమునకు వసూలైనట్లును, ఖర్చులు పోను నికరం రూ 800 లాకలెక్టరుగారికి అందజేయబడెనని తెలియుచున్నది. (స్వ. వి.)

హిందూపురం

జనవరి 22:— బళ్ళారి సర్కిలుకు చెందిన వ్యవసాయశాఖ అసిస్టెంటు డైరెక్టరుగారు గడచిన శుక్రవారమునుండి ఇచ్చట మకాము చేయుచున్నారు. వారు స్థానిక వ్యవసాయ శాఖ ఆఫీసును పరిశీలించిరి. ప్రస్తుతము ప్రతి శుక్రవారము ఇచ్చట జరుపబడుచున్న వ్యవసాయ ప్రదర్శనమును గూడ పరిశీలించిరి. వారు స్థానిక వ్యవసాయశాఖ ప్రదర్శకులతోబాటు చుట్టు గల గ్రామములకు వెళ్లి వ్యవసాయ శాఖవారు రైతులు జరుపుచున్న వ్యవసాయమును పరిశీలించి సలహాల నొసంగుచున్నారు.

ల్యాండు మార్టిగేజు బ్యాంకుల డిప్యూటి రిజిస్ట్రారుగారగు శ్రీ యస్. రామరావు పాయుడుగారు మూడుగోజులనుండి ఇచ్చట మకాముచేసి లేపాక్షి, కొడికేపల్లి గ్రామములకు వెళ్లి అచ్చట గల ప్రజలకు, బాలురకు సహకార విషయములను బోధించిరి. ఇచ్చట గల ల్యాండు మార్టిగేజు బ్యాంకును తనఖీ యొనర్చి 20-1-41 మధ్యాహ్నము ధర్మపరమునకు వెళ్లిరి. (స్వ. వి.)

బరంపురం

జనవరి 21:— గత 19-1-41 వ తేదీని మధ్యాహ్నము 3 గంటలకు బరంపురం పోస్టాఫీసులో గంజాంజిల్లా పోస్టల్ యూనియన్ వారి ఆధ్వర్యంలో జనరల్‌బాడీ సమావేశము జరిగెను.

ఈదినమున తెలుపబడినవారు కార్యనిర్వాహకవర్గసభ్యులుగా ఎన్నుకోబడిరి.

అధ్యక్షులు:—ఎస్. ఆర్. పట్నాయకు ఎడ్వొకేటు.

సహాధ్యక్షులు:—సి. హెచ్. పెడయ్యా వారి (హెడ్ పోస్టుమాస్టరు బరంపురం).

కార్యదర్శి:— బచ్చు లక్ష్మీనరసింహారావు.

సంయుక్తకార్యదర్శి:— ఎమ్. వి. రెడ్డి నాయుడు.

సహాయకార్యదర్శి:—పి. ఎస్. పాత్రుడు బి. ఏ.

ఆడిటర్:—ఎ. రామారావునాయుడు.

కోశాధికారి:— ఆర్. సీతారామయ్య నాయుడు.

సహాయకోశాధికారి:—ఎస్. రత్నాలు.

రసుల్‌కొండ సబ్‌జైలులో ఒక దొంగ చేంతాడుతో జైలులోనే ఉరిపోసుకొని చచ్చిపోయినందున, ఆకారణము తెలుసుకోలేకపోయినందున జైలునాగ్గరు అయిన జనాధర్మరావు అను వానిని ఉద్యోగములో నుండి తీసివేసిరి. (స్వ. వి.)

ఎవరు ఆశీర్వదించినా సరే!

అన్ని పొగడ్తలు తేనీరుకే
గొప్పవిషయము తలుచుకుంటే ఎంత సంతోషమో తేనీరు తలపుకువచ్చినా అంతే! సంతోషాస్పదమైనది. పెండ్లిండ్లకువచ్చిన అతిథులకు తేనీరు ఇవ్వకపోతే కళ్యాణశోభ తగ్గును.

హిందూదేశపు టీ
తప్పక త్రాగవలెను

టీ చేయు క్రమము:—శుద్ధమైన వేడినీరు. కొంచము వేడి చేసిన శుద్ధమైనపాత్ర. ఒకస్పూన్ టీ యొక్కొక్కరికిన్ని, మొత్తముగా నొక స్పూన్ యధికముగాను పాత్రలోవేసి, బాగుగా మరుగుచున్న నీటిని పోయవలెను. 5 నిమిషములు తాళి గిన్నెలలోపోసి పాలు చక్కెర చేర్చవలెను.

ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్పాన్‌షన్ బోర్డువారిచే ప్రకటింపబడినది IK 114



ప్రొద్దుటూరు

జనవరి 22:— కడపజిల్లా జడ్జీగారను శ్రీ బాలసుబ్రహ్మణ్యఅయ్యరుగారి రిచ్చటిమున సబుకోర్టు తనిఖీజేయుటకు నిన్నటిదిన మిచ్చటికి వచ్చియుండిరి. ఇచ్చటి బాయిసంఘము వారు వారి కపకారమందు గావించిరి. సాయంతనము జార్జికాలనీలో క్లబ్బుకు వచ్చి అచ్చటి సభ్యులతో నిష్టాగోష్ఠిగా మాట్లాడిరి.

మునిసిపల్ మీటింగు

నిన్నటిదిన మీయూరిప్రధానసంఘపు సాధారణ సమావేశము శ్రీ కొప్పరపు సుబ్బయ్యశెట్టిగారి యధ్యక్షతక్రింద జరిగినది. మామూలు కార్యక్రమము ముగిసిన తరువాత లోకలుబోర్డుల డిప్యూటీ యిన్స్పెక్టరుగారి తనిఖీ రిపోర్టు రికార్డుచేయబడెను. అందు సూచింపబడిన లోపములు సవరించుట కంగీకరించిరి. కొత్తగా యిటీవల సంఘపుటేయుటకు యిచ్చుచున్నవి వాడుబిల్లు యిచ్చుట, చర్చింపబడెను. విద్యుచ్ఛక్తిపట్లను లగ్గించుటను సాధ్యముకాదని ప్రాంతీయ కంపెనివారి బాలు చదువబడెను. యధానుకూలు ఒకటికి రు 0-1-4½ యిచ్చుటకు ఆధ్రియన్నము మానుకొనవలెనను మరి తీర్మానింపబడెను. కొలువలాగాట తొలగించుటకు రు 15)- మంజూరుచేయబడెను. (స్వ. వి.)

బ్రిటనుకు ఆయుధసహాయము అర్థరహితము

అమెరికాపై ఏ దేశము దండెత్తజాలదు

ఆయుధసహాయపు బిల్లును గురించి కర్నలు లిండ్బర్గుగారి సాక్ష్యము

మూడు నెలలలో యుద్ధములోదిగవలసివచ్చునని జనరల్ జాన్సనుగారిభయం

వాషింగ్టను, జనవరి 23:—

అమెరికా సంయుక్తరాష్ట్రములు ఇతర దేశములకు యుద్ధసామగ్రి అప్పుగా సప్లయి చేయుటకు అధ్యక్షుని కధికార మిచ్చు బిల్లును గురించి విచారించుచున్న స్థాయిసంఘము, నెదుట కర్నల్ లిండ్బర్గుగారు నేడిట్లు సాక్ష్యమిచ్చిరి:—

యుద్ధవిజయముకన్న సంధిశ్రేయస్కరము

ఈ యుద్ధములో పోరుచున్న దేశములు రాయబారములు జరిపి సంధిచేసికొనుటే ఉత్తమము. జర్మనీ ఇటలీలకు, బ్రిటనుకు యుద్ధము తుదివరకు అనగా ఏదో ఒకపక్షము విజయమందువరకు కొనసాగుచో ఆలోపుగా యూరోపు పూర్తిగా నాశనమగును.

బ్రిటనుకు సహాయము చేయుట నిష్ప్రయోజనము

మనము బ్రిటనుకు చేయుచున్న సహాయం వల్ల బ్రిటను గెలువదు. బ్రిటనుతోపాటు అమెరికా సంయుక్తరాష్ట్రములు యుద్ధములో దిగినగాని జర్మనీ ఇటలీలు ఓడిపోవు. లేదా ఆ దేశములలో విప్లవములు అంతఃకలహములైనను బయలుదేరవలెను. అమెరికాసంయుక్తరాష్ట్రములు యుద్ధములోదిసుట నష్టకరము, దిగకుండ కేవలము ఆయుధసహాయము పంపుచుండుట నిష్ప్రయోజనము కాబట్టి బ్రిటనుకు ఆయుధసహాయము పంపుటకు నిశ్చయించుట గొప్ప తప్పిదము.

బ్రిటనుపట్ల అభిమానమున్నదానని స్థాయి సంఘ సభ్యులుప్రశ్నింపగా "ప్రజలపట్ల నాకనురాగము కలదుగాని వారి ఆశయములపట్ల కాదు" అని లిండ్బర్గ్ గారు జవాబుచెప్పిరి.

జనరల్ జాన్సన్ గారి భయము

జనరల్ హుగ్. ఎస్. జాన్సనుగారనంతరమిట్లు సాక్ష్యమిచ్చిరి:—

"మనము జాగ్రత్తపడనిచో, ఆ యుద్ధసహాయపు బిల్లును అనుసరించుచో, యిప్పటికి 30 నుండి 90 రోజులలోపుగా, యుద్ధములోదిగి ఆఫ్రికా ఉత్తరతీరమునగాని, పడమటితీరమునగాని పోరుచుండవలసివచ్చును. బ్రిటనుతో కలసి మనదేశము యుద్ధసన్నద్ధమగుటకే యీబిల్లు దారితీయుచున్నది."

ఎరిట్రియాలో బ్రిటిషు సైన్యం 50 మైళ్లు వెళ్లుట

టొబ్రూకులో 14 వేల మంది ఖైదీలను పట్టుకొనుట

బ్రిటిషు విజయము ప్రాముఖ్యమైనది కాదని ఇటాలియను పత్రికల వాదము

కెయిరో, జనవరి 24:—

ఎరిట్రియా రంగంలో బ్రిటిషువారు 50 మైళ్లు చొచ్చుకొని వెళ్లినారు. ఎరిట్రియా సరిహద్దులోపల 5 వేల చదరపు మైళ్లభాగమును ఇటాలియనులు ఖాళీ చేసినరని అంచనా వేసినారు.

పారిపోవుచున్న రెండు ఇటాలియను సైన్యడివిజనులు బిషియా, సరెంటుకు పడమట 15-20 మైళ్లలో రక్షితస్థానములను ఆక్రమించుచున్నవి. తక్కిన సైన్యము బ్రిటిషు సైన్యం వెంటాడుచుండగా, అక్కడికి వడిగా నడుస్తున్నవి. బ్రిటిషువారు ముందుకు వెళ్లికొద్దీ, నడచుట కష్టమైనదేశం కనబడుచున్నది.

టొబ్రూకులో 14 వేలమంది ఖైదీలను పట్టుకొనుట

కెయిరో, జనవరి 23:—

టొబ్రూకులో 14 వేలమందికిపైగా ఖైదీలు పట్టుకొనబడిరని బ్రిటిషు సైన్య ప్రధానస్థానమువారు ప్రకటించారు. వారిలో ఒక కోర్కమాండరు, ఒక డివిజన్ కమాండరు, మరి యిద్దరు సేనానులు, ఒక ఆడ్మిరలు, అనేక పెద్ద సైనిక, నాకోద్యోగులున్నారు. ఇతర వస్తువులు, అన్నిరకాల ఫిరంగులు 200 పట్టుకొనబడినవి.

బ్రిటిషు జనసమ్మతము 500 లకు తక్కువే శత్రుజనసమ్మతము ఇంకా పూర్తిగా తెలియదుగాని, ఇప్పటికే 2 వేలమంది గాయపడిన వారు ఖాళీచేయబడిరి.

అబిసీనియాలో మెటెమ్మాకు తూర్పున శత్రువుపై ఒత్తిడి బాగా జరుగుచున్నది. కెనియాలో సామ్రాజ్య సైనికగస్తీలు తిరుగుచున్నవి.

టొబ్రూకుపతనం ముఖ్యం కాదని ఇటాలియనుపత్రికల వాదం

రోము, జనవరి 23:—

టొబ్రూకుపతన ప్రాముఖ్యతను కొంచెపరచడానికి ఇటాలియనుపత్రిక గొప్ప యత్నంచేసినది. దానిని పట్టుకొనుటవల్ల యుద్ధగ్రమము మారదు. ఆఖరు విజయము పొందువరకు పోరాడుటకు ఇటలీ కృతనిశ్చయమై యున్నది అని ఆ పత్రికలు గట్టిగా చెప్పుచున్నవి.

యుద్ధవర్గములలో, "అమిత బలిష్టమైన శత్రుసైన్య నివహములతో పోరాడి, వాటికి విస్తారంగా జనవస్తువులు కలిగించిన టొబ్రూకు దుర్గరక్షకుల స్థైర్యమును గురించి ఎక్కువ నొక్కి చెప్పారు.

జపాను మధ్యవర్తిత్వము

విచీ ప్రభుత్వము ఒప్పుకొనుట

తాయి సైన్యములను వెనకకు తరిమితిమని ఇండో-చైనా ప్రకటన

లండను, జనవరి 23:—

తాయిలాండు-ఇండోచైనా తగాదాలలో మధ్యవర్తిగా నుంటానని జపాను తెలిపిన మాటను విచీ ప్రభుత్వము సూత్రప్రాయంగా అంగీకరించినదని లియాన్సు రేడియో తెలిపినది. తాయి ప్రభుత్వముతో చర్చలు సాగించడానికి టోకియోలోని ఫ్రెంచి రాయబారి జపాను ప్రభుత్వానికి అధికారం ఇచ్చాడు.

తాయి సైన్యములను వెనుకకు తరుముట

హనాయి, జనవరి 23:—

కాంబోడియాలో తాయి సైన్యములు ఒక పోటు దీయవలెనని ప్రయత్నించగా వాటిని వెనకకు తరుమగొట్టినామని ఇవాళ ఇండోచైనా గవర్నరు జెనరలు డికోస్ ప్రకటించాడు. సామ్రాంగ్ ప్రాంతమున ఫ్రెంచి సరిహద్దు సైన్యదళముపై దాడియత్నం జరిగెనట.

5-వ ఇండోచైనా రెజిమెంటుయొక్క మూడవ పటాలము పట్టుకొనబడినదని అమెరికాలో ప్రకటింపబడిన వార్త నిజంగా దని మరొక ప్రకటన చేసాడు.

బ్రిటనుపైకి శత్రువిమానాలు రాలేదు

జర్మనుస్థానాలపై బ్రిటిషు విమాన చర్యలు

లండను, జనవరి 24—

గురువారం రాత్రి చాలా సేపటివరకు లండనులో విమానదాడి హెచ్చరిక మ్రోగలేదు. గత నాలుగురాత్రిళ్లకూడ విమానదాడి లేదు. గురువారం రాత్రి దేశంలో ఏ యితర ప్రాంతానికికూడా శత్రువిమానములు రాలేదు.

బ్రిటిషు విమాన చర్యలు

లండను, జనవరి 23:—

నిన్న (బుధవారం) రాత్రి వాతావరణం బాగులేకున్నా, బ్రిటిషు బాంబర్లు చిన్న జట్లుగా వెళ్లి, డసెల్డార్ఫు ప్రాంతంలోను, రూరులోని ఇతర ప్రాంతములలోను కొన్ని లక్ష్యములపై బాంబులు వేసినవి అని విమాన మంత్రివర్గ ప్రకటన తెలుపుచున్నది.

నిన్న పగటి పరిశీలనాయాత్రలో, శత్రు నావలపై అనేకబెబ్బలు తీయబడినవి. గత 24 ఘంటలలో ఒక బ్రిటిషు విమానము నష్టమైనది.

రాత్రిదాడిలేని నాల్గోరోజు

లండను, జనవరి 24:—

నిన్న గురువారం రాత్రిగూడా విమానదాడి లేకుండా గడచిపోయినది. వరుసగా యిప్పటికి నాల్గురాత్రిళ్లు శాంతంగా గడచినవి. ఇతరత్ర యెక్కడాగూడా దాడి జరగలేదు. వైమానిక మంత్రి సర్దంవారు ప్రకటన చేస్తూగూడా చెప్పదగ్గ విశేషాలేమీ లేవన్నారు. బుధవారంరాత్రి తూర్పు దేశభాగాలమీద, కొద్దిగా విమానసంచలనం జరిగింది. ఆదివారంనుంచి దేశమంతటా రాత్రిళ్లు విమానదాడిలేనట్లే చెప్పవచ్చు.

గ్రీసు కమించుటకు ఇటలీ క్రొత్తయత్నము

యుగోస్లావియా సరిహద్దు ద్వారా సైన్యములను పంపుచుండుట

చాలా యుద్ధసామగ్రిచేర్చుచున్నారు

ఏథెన్సు, జనవరి 23:—

యుగోస్లేవియా సరిహద్దుద్వారా గ్రీసులో ప్రవేశించుటకై ఆ సరిహద్దువద్దకు క్రొత్తగా కొన్ని ఇటాలియను సైనికడివిజనులు పంపబడుచున్నవి. నాలామంది సైనికులను విమానములపై నిచ్చటికి చేర్చిరి. చాలా యుద్ధసామగ్రి వచ్చి చేరినది. ఆల్బేనియాలో యుద్ధముజరుగుచున్న ప్రదేశములో మధ్యభాగములో 5 వేల అడుగుల ఎత్తున కొండమీదగల కోటలను గ్రీకులుస్వాధీనపరుచుకొని ఇటాలియనులను తరిమివేసిరి. ఉత్తరభాగములో మూడు ఇటాలియను సైనికదళము వెనుకకు త్రిప్పవలసి వచ్చెను. చాలామంది ఇటాలియను సైనికులు మరణించిరి.

భారత ప్రధాన సేనాని

సర్ అబినులేక్ గారు

కొత్త భారత ప్రధానసేనాని కరాచిచేరుట

కరాచీ, జనవరి 23:—

ఇప్పుడు భారత ప్రధానసేనానిగా వున్న సర్ రాబర్టుకాల్సుగారికి బదులుగా భారత ప్రధానసేనానిగా నియమించబడిన జనరలు సర్ క్లాడు జే. ఇ. అబినులేకు కే. సి. బి. గారు యీ వాళ్ళ సాయంకాలం కరాచీరచ్చారు. సింధురాష్ట్రీయ సేనానాయకుడు బ్రిగేడియరు, హెచ్. ఇ. పి. కేరింగు, సింధు గవర్నరు మిలిటరీ శిక్షకుడు మేజరు ఎల్. ఎస్. బాట్లో, సింధు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సి. బి. బి. క్లీగార్లు మొదలైనవారు అబినులేకుగారికి స్వాగతమిచ్చారు. సింధు గవర్నరు పంపిన తంతివార్తను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అబినులేకుగారి కందజేశాడు. గవర్నరు యిప్పుడు సింధులో ఉత్తరభాగంలో సంచారం చేస్తున్నాడు. పదవశెలూచీ రెజిమెంటు కొత్త సర్వసేనానికి గార్డుఆఫ్ హోనరుగా యేర్పడ్డారు. (అ. ప్రె.)

ఆదివారం పనిలో చేర్తారు

న్యూఢిల్లీ, జనవరి 24:—

క్రొత్త భారత ప్రధాన సేనాని సర్ క్లాడ్ అబినులేకుగారు ఢిల్లీలో జనవరి 26 ఆదివారం చార్జి పుచ్చుకుంటారని తెలుస్తున్నది. అ. ప్రె.)

కున్మింగుపై జపాను విమానదాడి

మిలిటరీ స్థానములు నాశనమగుట

టోకియో, జనవరి 23:—

దక్షిణ చైనారాష్ట్రమైన యూనాన్ యున్యాపట్టణమును, బర్మారస్తా ఆకోసనసనుండు కున్మింగుపై జపాను విమానదాడులు బుధవారంనాడు జరిగినవి. "ఆపట్టణంలోని ప్రతి మిలిటరీ స్థానముకూడా నాశనమయినవని" జపానీయులు చెప్పుకొన్నారు.

హంగరీ యుద్ధమంత్రి బర్లినుచేరుట

బర్లిను, జనవరి 23:—

హంగేరియను యుద్ధమంత్రి, విటెజ్ బార్తా సేనాని ఇవాళ ఇక్కడికి వచ్చాడు. విటెజ్ సేనాని అతిథిగా నుండునని అధికార జర్మను వార్తాసంఘము తెలుపుచున్నది. రేపు అతడు రిజర్వు సైన్య సర్వాధికారి లెఫ్టినెంటు జెనరల్ ఫ్రాంను కలిసి మాట్లాడుతాడు. జర్మను సర్వసేనాని జెనరల్ వాన్ బ్రౌచిష్‌కు బదులు ఫ్రాం మాట్లాడుతాడు.

జపాను వైఖరి

తూర్పుఇండీసు జవాబు

బటేవియా, జనవరి 21:—

నెదర్లాండు, తూర్పుఇండీసు తన సర్వాధికారాన్ని ఎవరికీ త్యాగం చేసుకోన వీలులేకుండ గట్టిగా నిలబెట్టుకొనునని ఆర్థికవ్యవహార డైరెక్టరు వాన్‌మూక్ చెప్పాడు.

మట్సువోకా ఉపన్యాసం గురించి ప్రస్తావించి, తక్కిన దేశాలతోపాటే జపానుతో కూడా స్నేహంగా ఉండాలని నెదర్లాండ్సు యిండీసు ప్రయత్నించుచున్నదని వాన్‌మూక్ అన్నాడు.

ఆర్థిక విషయములలో ఈ రాజ్యము మిత్రమండలితో, తటస్థులతో వ్యాపారం జరపవలసియున్నది. యుద్ధం జరుగుచున్నా, ఈ రాజ్యం ఎనుపతి తూర్పు ఆసియా రాజ్యాలుగాని ఇతర రాజ్యాలకు నూటికి 90 రుంతులు పెట్లుచున్నదన్నాడు. అందువల్ల, భూతి ఆర్థిక వ్యవహారములను నిర్ణయించాడు.

రష్యా అమెరికా సంబంధము

ఎగుమతి నిర్బంధము తొలగుటచే స్నేహము వృద్ధిచెందవచ్చును

మాస్కో, జనవరి 23:—

రష్యాకు విమానములు పంపగూడదని యునైటెడు స్టేట్సు విధించిన 'నైతిక నిషేధము' ను తొలగించుట సోవియటు రేడియోలో తెలుపబడినది. కాని యీవాళ పత్రికలు ప్రకటించనందున వాటిలో ప్రకటింపబడలేదు. అధికారవర్గములు అందు గురించి ఏమీ చెప్పుటలేదు. కాని, ఈ నిషేధము రద్దుచేయుట, వ్లాడివాస్టాక్‌లో అమెరికను కాన్సులేటు జెనరలు ఏర్పాటుచేయుట బట్టి సోవియటు-అమెరికా సంబంధములు కొంత బాగుపడునని తోచుచున్నది.

అమెరికా రాయబారి

పాలు రాజకుమారుని చూచుట

బర్లిను, జనవరి 24:—

కర్నల్ డోనవన్ గురువారం మధ్యాహ్నం యుగోస్లావియా రీజెంటు, పాలు రాజకుమారుని దర్శించెనని బెల్గ్రేడునుండి జర్మనువార్తాసంఘమునకు వార్త వచ్చింది. తర్వాత, డోనవన్ ఉపప్రధాని డాక్టరు మాచెక్ విదేశాంగ మంత్రి మార్కోవిచీని చూచి మాట్లాడాడు.

జర్మనుపతాకను చించివేయుట

అమెరికా నావికులకు శిక్ష

సాన్ ఫ్రాన్సిస్కో, జనవరి 24:—

గత శనివారం జర్మను కాన్సులేటు భవనమునుండి స్వస్తికా పతాకను చించివేసిన, యిద్దరు యునైటెడ్ స్టేట్సు నావికులకు ఇక్కడి మునిసిపలు జడ్జి 90 దినాల శిక్ష విధించి, దానిని అమలుపరచక నిలిపివేసెను. వారినురించి తనుచర్యతీసుకొంటామని నౌకాదళాధికారులు తెలిపినందున వారిని అప్పజెప్పారు. పతాకోదంతమునకు స్టేటుశాఖవారు ఈవరకే జర్మనీకి వివరము తెలుపుకొన్నారు.

రుమేనియాలో సైనిక నియంత్రృత్వము

జనరల్ ఆంటొనెస్కూ యేర్పడుచుట

తిరుగుబాటు అణచివేయబడెను; కాని చాలాచోట్ల నికను ప్రతిఘటన యున్నది

రుమేనియాకు జర్మనీగారంటీ; ఇంగ్లండుపై ఆరోపణలు

లండను, జనవరి 23:—

రుమేనియాఅంతటను శాంతి నెలకొల్పబడినట్లు నేడు మధ్యాహ్నము 1-15 గం బుఖారెస్టు రేడియో ప్రకటించెను. సైన్యము జనరల్ ఆంటొనెస్కూ నుండి మాత్రమే ఉత్తరువులు గైకొనుచున్నట్లు సదరు రేడియో ప్రకటనము తెలుపుచున్నది.

ఇంకను కొంత ప్రతిఘటన కలదు

రుమేనియా రాజధాని నగరమగు బుఖారెస్టునందును, రాష్ట్రములందలి గ్రామ, పట్టణములయందును తిరుగుబాటుదారులు అణచివేయబడిరని లండను నందలి రుమేనియా రాయబారవర్గము వారు చెప్పుచున్నారు. రుమేనియాలో శాంతి నేర్పరిచి, క్రమప్రభుత్వమును నిర్వహింప జనరల్ ఆంటొనెస్కూ బద్ధకంకణుడై యున్నట్లు వారుచెప్పుచున్నారు. బుఖారెస్టు రేడియోను వశపరుచుకొన్నప్పుడు తిరుగుబాటుదార్లు చెప్పిన అబద్ధములను వారు నిరాకరించుచు మొదటి నుండియు సైన్యము ఆంటొనెస్కూకు అనుకూలముగానే యుండెనని చెప్పుచున్నారు. 'జనరల్ ఆంటొనెస్కూగారును, ఆతని సైన్యమును రుమేనియాలో శాంతి నేర్పరిచిరి. బుఖారెస్టులోను, రాష్ట్రములయందును యింకను కొంత ప్రతిఘటనమిగలదు. కాని యితర ప్రదేశములలో శాంతి యేర్పడియున్నది.' అని రాయబారవర్గమువారు ప్రకటించుచున్నారు.

ఈ వారమునందు జరిగిన విషయములను సంహవాలో కనముగా వించుచు, మంగళవారం ఐరన్ గార్డులలో లీజనరీలు (వాలంటీరుదళములు) ప్రభుత్వము లీజనరీల ప్రభుత్వముగానేయుండవలెనని కోరుచు అల్లరులు ప్రారంభించిరని రాయబారవర్గమువారి ప్రకటన తెలుపుచున్నది. కొన్నిసందర్భములలో సేన ఆత్మరక్షణకై ఆయుధములు ఉపయోగింపవలసి వచ్చినను వీధులలో పోరాటము జరుగలేదు. బుఖారెస్టులో యిద్దరు తిరుగుబాటుదార్లు, ప్లోలెస్టీలో నలుగురు, బ్రెయిలాలో 16మంది చంపబడిరని ప్రకటన తెలుపుచున్నది.

ఆంటొనెస్కూ నియంత్రృత్వమేర్పరుచుట

లండను, జనవరి 23:—

రుమేనియాలో జనరల్ ఆంటొనెస్కూ సైనిక నియంత్రృత్వ మేర్పరిచెనని యుగోస్లావ్ పత్రిక 'జెత్రేమా' వ్రాయుచున్నది. తిరుగుబాటులను చక్కబరుచుటకు జనరల్ ఆంటొనెస్కూ ఐరన్ గార్డులతో రాయబారములు జరుపుచున్నట్లు యుగోస్లావియానుండి వచ్చిన వార్తలను బుడాపెస్టు రేడియో ఉల్లేఖించెను. ప్రతిఘటన చూపువారిని నిరాయుధులు గావించునప్పుడు తుపాకులు కాల్చు నవసరము కలుగవచ్చుననియు, ప్రజలు వీధులలో నుండరాదనియు రుమేనియా రేడియో ప్రకటించెను. బుఖారెస్టు, ఇతర పెద్దపట్టణములలోను పోరాటమింకను జరుగుచున్నది. కాని తిరుగుబాటుదార్ల వశమైన రుమేనియన్ బ్రాడ్‌కాస్టింగు సంస్థనీభవనము తిరిగి రుమేనియా సైనికుల వశమయ్యెను. కొద్దిరోజులలో మరల తిరుగుబాటు జరుగునని యుగోస్లావియాలో తలంపబడుచున్నట్లు బుడాపెస్టు రేడియో అనౌన్సరు చెప్పెను.

ఇంకను తిరుగుబాటుదారులు ప్రబలముగా నుండుట

బెల్గ్రేడు, జనవరి 23:—

సరిహద్దునుండి వచ్చిన వార్తలవలన బుఖారెస్టులోనుహాలు, పోలీసు హెడ్‌క్వార్టర్సు యింకను తిరుగుబాటుదార్ల వశమునకున్నట్లు తెలియుచున్నది. ట్రాన్సిల్వేనియాలోని ఆరాడ్, టెమిసోరా, మరినాల్గు పట్టణములు ఇంకను తిరుగుబాటుదార్ల వశమునకే యున్నవి. పోస్టువ్వాగా ఉత్తరములు రాకపోయినను సరిహద్దు యింకను తెరువబడియున్నట్లు వార్తవచ్చినది. ప్రభుత్వమువారిచే మరల నాక్రమింపబడిన బుఖారెస్టు స్టేషనునుండి మూడునిమిషముల కొకసారి శాంతికై విజ్ఞాపనములు గావింపబడుచున్నవి.

జర్మనుగారంటీ; ఇంగ్లండుపై ఆరోపణ

లండను, జనవరి 23:—

ఈ కష్టకాలములో జర్మనుప్రభుత్వము రుమేనియాను వదలిపెట్టదు అని 'నేడు యూషు డిస్లా మాటికా' పత్రికా విలేఖరి తెలుపుచున్నాడు. రుమేనియాలో బ్రిటిషు గూఢచారులే ఈ అల్లరులకు కారకులనియు, బుఖారెస్టులో జర్మను ఆఫీసరును చంపినది గూడ వారేననియు తన వ్యాసములో విలేఖరి తెలుపుచున్నాడు. రుమేనియాలో నిరుద్యోగులు గాను జర్మనులతో డ్వాటు వెందుకు కోగుచున్నారో వ్యాసకర్త తెలుపుట లేదు.

లండను, జనవరి 23:—

రాత్రి ప్రొద్దుబోయు జనరల్ ఆంటొనెస్కూ బుఖారెస్టులో తన అధికారమును స్థాపింపగలిగెను, అని లండనందలి రూటరు డిస్లా మాటికా కరస్పాండెంటు తెలుపుచున్నాడు. మరియు ఆయన ఈ క్రిందివిధముగా చెప్పుచున్నాడు:— "తిరుగుబాటుదారులు వశపరుచుకొనియుండిన పోలీసు కార్యస్థానము, ఇతర ప్రభుత్వభవనములు తిరిగి ప్రభుత్వవశమయ్యెను. కాని బ్రసాల్ రేడియోస్టేషను యింకను తిరుగుబాటుదార్ల వశమునకేయున్నది. నిన్నంతయు బుఖారెస్టులో వీధులయందు విశ్రాంతి లేకుండ పోరాటము జరుగుచునే యుండెను. రాష్ట్రములలో రాకపోకలు ఆగిపోయెను. రైళ్లు, సైనికులరక్షణతో నడిచెను. రాష్ట్రములలో స్థితిగతులు శాంతముగా నున్నట్లు కనబడెను. శాంతి నెలకొల్పుటయందు జర్మను సేనలు రుమేనియా సైనికులతో ప్రతిరుగువార్త ప్రచురపడలేదు. బ్రిటిష్ గూఢచారులు ఈ అల్లరులకు కారకులని గావింపబడిన ఆరోపణ సత్యముకాదు. ఈ అల్లరులవలన బ్రిటిష్‌వారికి కలుగు లాభమేమియులేదు. ఎందువలన నన్నగా, ఇరుపక్షమువారును జర్మనులను, ఆక్సిసు రాజ్యములను పొగడువారె, ఇరుపక్షములవారును జర్మనులతో డ్వాటు ఆశించువారే. ఇట్టి సందర్భమున రుమేనియాలో తిరుగుబాటువలన బ్రిటనుకేమి లాభములగును? బల్గేరియాలో జర్మను సైనికులున్నారనువార్త ధ్రువపరుపబడలేదు. చాలమంది ప్రవీణులు మాత్రముండవచ్చును.

అబిసీనియా చక్రవర్తి అబిసీనియా ప్రవేశము

ఇథియోపియను జెండా నెగురవేయుట

సుడానులో సన్మానము

లండను, జనవరి 23:—

పూర్వ అబిసీనియా చక్రవర్తి హెయిలీ సెలాసీగారు తిరిగి అబిసీనియా ప్రవేశించిరి. రాయల్ ఎయర్‌ఫోర్సువారి బాంబరు విమానములో జనవరి 15 వ తేదీనే సూడన్-అబిసీనియా సరిహద్దుకు వెళ్లినట్లు ఆతని విమానమును రక్షించుటకు బ్రిటిష్ సైబర్లు వెంటనున్నట్లు భాగ్దూంవార్త తెలియుచున్నది.

ఆయనను ఆయనతోడుగు లిద్దరు, సూడానులోని బ్రిటిషు సైనికాధికారులు కలుసుకొనిరి. అబిసీనియా దేశభక్తులు స్వాగతమొసంగిరి. పురోహితు లాశీర్వదించిరి. ఇథియోపియా పతాకమును చక్రవర్తి యెగురవేసెను. అంతట ఆయన అబిసీనియా దేశములోనికి ప్రయాణమైపోయెను.

కడపటి వార్తలు

ఆర్. బి. తిలకు ప్రాయోపవేశం

మహాత్ముని సలహా

న్యాయస్థాన సహాయం పొందరాదా ఉపవాస మెందుకు?

అమ్రోటి, జనవరి 24:—

పూనాలో ప్రాయోపవేశం చేస్తున్న ఆర్. బి. తిలక్ విషయంలో అమ్రోటిలోని జైవ్వాన మహారాష్ట్ర పత్రిక ఉదయ సంపాదకులు యస్. ఆర్. భామక్ జయకరుగారు గాంధిమహాత్ముని అభిప్రాయం అడుగగా శ్రీ మహాదేవ దేశాయిగారిట్లు వ్రాసారు:—

మహాత్మాజీ అనివరకే లేనఅభిప్రాయాన్ని మహారాష్ట్ర రాష్ట్రీయ కాంగ్రెసు అధ్యక్షునకు తెలియజేసెను. ప్రాయోపవేశం ప్రారంభించేముందు తిలకు గాంధిజీ ఒప్పందల కోరలేదట. ఆవిధంగా తిలకు ఉపవాసంచేసి చచ్చిపోవ సంకల్పించుట గాంధిజీకేమాత్రం యిష్టంలేదు. ఎవరైనా కేసరి మహారాష్ట్ర ట్రస్టీలలో లోపాలున్నయ్యని భావించే యెడల న్యాయస్థానాలకు పోయిపరిహారాల పొందవచ్చునని గాంధిజీసలహాయైయున్నది.

(జ. ప్రె.)

తిరుత్తని సత్యాగ్రహులు

అరెస్టులు, శిక్షలు

తిరుత్తని, జనవరి 24:—

తాలూకాకాంగ్రెసు సంఘాధ్యక్షులును సంఘాయితీబోర్డు ఉపాధ్యక్షులును అగు శ్రీ దొరస్వామిశెట్టిగారును, తాలూకా కాంగ్రెసు సంఘసభ్యుడగు శ్రీ జయరాంశెట్టిగారును నేడు సత్యాగ్రహం చెయ్యబోగా వారిని అరెస్టుచేసి యిరువురకాంలోనున్న జాయింటు మేజస్ట్రీటు గోవిందనాయరుగారి ఎదుట హాజరుపెట్టిరి. వారు దొరస్వామిశెట్టిగారికి అయిదుమాసములును, జయరాంశెట్టిగారికి నాలుగుమాసములును శిక్షవిధించి సి క్లాసు నిచ్చిరి. (స్వ. వి.)

ఫ్రెంచి పార్లమెంటు

లండన్, జనవరి 24:—

ఫ్రెంచి పార్లమెంటులో 200 మంది సభ్యులుందురు. వీరికి బహుశః 'కన్స్టిటిట్ గ్రూప్ కాన్సిలు' అను పేరుపెట్టబడును. ఈ సభ చేయవలసిన పనులు గజెట్టులో ప్రకటింపబడును. చాల అవసరమైనప్పుడు మాత్రమే ఈ సభ సమావేశపరుపబడును. అని జర్మన్ న్యూస్ ఏజన్సీకి విచీ వార్త తెలుపుచున్నది.

నోటీసు

మద్రాసు స్మాల్ కాజ్ కోర్టు

దావా నెం. 10555/1940

వాది:— కె కదిర్వేలుపిళ్లై

ప్రతివాదులు:— బి. లక్ష్మయ్య శెట్టి, కె. యం. రామయ్యశెట్టి

వాది, పై దావాను రూ 46 15-9 ను ప్రతి [illegible] పై వసూలు చేయుటకు [illegible] చేసి, [illegible] 28-1-41 తేదీని [illegible] కోర్టు కెడవ [illegible] ప్రతివాదులు [illegible] నియోగ [illegible] ఎక్కువసార్లు [illegible] తీర్పునేరుబడును.

[illegible] న్యాయవాది [illegible],
వాది అడ్వకేటు.

లెండర్

మద్రాసు కార్పొరేషన్ స్పెషల్ [illegible] పార్టుమెంటు

మరుందడ్డు కట్టుటకు టెండర్లు

సె. 34, 39 & 40 క్లాస్ కాంట్రాక్టుప్రకారం ప్రజాబాహుళ్యార్థమై మరుందడ్డు కట్టుటకుగాను 1941 సం॥ ఫిబ్రవరి 8 తేది శనివారం సాయంత్రము 3 గంటలవరకు కమిషనరుచే ప్రత్యేక టెండర్లు తీసుకొనబడును.

టెండర్లు నిర్ణీతఫారములలో పంపవలెను. సరుకు భారములు స్పెషల్ ఇంజనీరుగారి ఆఫీసులో చూచి వాటికి రూ 3/-లు చొప్పున జెల్లించిన పొందవచ్చును.

సె. 34, 39 మరియు 40 క్లాస్ కాంట్రాక్టులకు సంబంధించిన టెండరుదార్లు కార్పొరేషన్ బిజిలో పై కాంట్రాక్టుటెండర్లకు వరుసగా రూ 400, రూ 500, మరియు రూ 200 లు కలిగినవారుగా చెల్లించి పరరు [illegible] రసీదును టెండరుతో జతపర్చవలయును.

ఇతర వివరములు స్పెషల్ ఇంజనీరుగారి ఆఫీసునకు తెలుసుకొనవచ్చును.

మద్రాసు కార్పొరేషన్ స్పెషల్ ఇంజనీరు,
22—1—1941. } టి. పుల్లారెడ్డి, కమిషనర్.



హిందుస్థాన్ సేవాదళపు వారపు ప్రారంభోత్సవమును నిన్నసాయంకాలము శ్రీమతి అమ్ము స్వామినాథనుగారు జరిపిరి.

సంగీతం

రాఘవాచారి, పద్మావతిదేవిగార్ల ఉపన్యాసాలు

సందర్భశుద్ధిలేని సంగీతం సంకటమే—దేవి

సినిమాలు స్త్రీలసభ్యతను నిరసించి వికృతాకారంగా చూపుచున్నవి—రాఘవ

మదరాసు, జనవరి 24:—

లూకాకాలేజివారి ఆంధ్రవారోత్సవం నాల్గవ రోజు సమావేశమునకు నిన్నసాయంకాలం రోజునన్న అత్యధికంగా ప్రేక్షకులువచ్చి యుండిరి. బహుశః సూర్యకుమారి సంగీత కార్యక్రమంలో ప్రకటింపబడుటే కారణమయ్యియుండును. సభకు శ్రీమతి కె. పద్మావతిగారు అధ్యక్షతవహించి యుండిరి. రావుబహదూరు టి. రాఘవాచారిగారు, రెడ్డిసు సీతాపతిగారు మరికొందరు పెద్దలు సభకువచ్చి యుండిరి.

నేటి విషయం సంగీతం, సంగీతంబాగా తెలిసినవారు పాడగలిగినవారు అధ్యక్షత వహిస్తే బాగుంటుంది, కాని అవిరాంగా తెలియని తనను విద్యార్థులు కోరినందున ఉత్సాహంతో అధ్యక్షత వహిస్తున్నానని తెలిపి పద్మావతిదేవిగారు అధ్యక్షురవహించి తొలుదొల్త యిట్లు క్లుప్తంగా తెలిపిరి.

సంగీతానికి సృష్టికర్తకు సంబంధంగలదు. అమాయకులను పిల్లలు పశువులు గూడ సంగీతంచిని ఆనందిస్తాయి. దేహానికి స్నానశుద్ధివిధిలో మనస్సుశుద్ధికి సంగీతం అటువంటిది.

ఇపుడు మంచిసంగీతం సభవారందరు వినవున్నారుగావున, వాని ఆనందం ఏమిటో స్వయంగ తెలుసుకోగలరని నుడివిరి.

తరువాత విమలకుమారి నాల్గు సినీమాటల్లు, బసవరాజుహారి కోకిల గీతంపాడి వినిపించిరి. ప్రబల సత్యనారాయణగారి ఆర్కెస్ట్రాసహాయాన్ని హేమలతాదేవిగారుగూడు పాటలు వినిపించిరి. ఇంతలో ఎల్ల లెదురుచూచుచుండిన శ్రీమతి సూర్యకుమారిగారులో నుండివచ్చి కరతాళధ్వనులు చెలరేగ, ఆర్కెస్ట్రామధ్య కూర్చొని జాబిల్లిపాట, ఇలశాశ్వతమా ఈ దేహం అనేపాట ఆత్రావ్యాంగాపాడి, "ఎక్యూజు మీ ఫర్ టు డే" అని లేచి వెళిలిపోయిరి.

సభ్యులంతా విస్తుపోయి మాచుచుండగా సభా నిర్వాహకుల కోరికపై మరల విమలకుమారి త్యాగరాయకీర్తనలు పాడసాగిరి.

రాఘవాచారిగారు

సభ్యులు పలువురు రాఘవాచారిగారిని ఉద్యమంపమని గోలచేయగా వారులేచి, ఆంగ్లమున యీ తెరుపరితీ ఇలిరి.

విద్యార్థులు గోలచేయుట కిటీయున్నది. నేనీ కాలేజిలో చదువుచున్నపుడు, (బహుశా మీరెవ్వరు పుట్టకయేయుండరు) ఆడపిల్లలు కూర్చుని యిట్లు గోలచేసినవారిని. అప్పటికును సంగీతంలేదు, కాని ఆర్కెస్ట్రాలు లేవు. అయితే అప్పటికంగీతం యింతకన్న బాగుండేది (నవ్వు) ఈ సభవారు పాటలు పాడుటకు ఆహ్వానించినందుకు ఆభినందిం చున్నాను. మంగళారతూగ పాడతారుగాని వారు పాడుతున్నపుడు చూడలేము.

నృత్యంలో కూడ అంతే. ఉదయశంకరు నున్నవారి నృత్యం చూచేను. కాని, నాకు స్త్రీల నృత్యమే నచ్చింది. ఈలెండు కళలు వారి సొమ్ము.

భావప్రకటనా నటనకు సంగీతం అడ్డు తగులుతుంది. సంగీతమే ఏమిటి మాటలు గూడ అడ్డు వస్తాయి. ఉత్తమ భావప్రకటనకు నిరాకలం చాలవని గారిక్కు మహనీయుడు తెలిపియున్నాడు.

గాంధిగారు చెప్పినట్లు దేముడు, సత్యం సౌందర్యం కలసి ఉంటాయి. కాని "ఆజాకల్" దినాలలో దేముని బదులు దురాశయు, సౌందర్యం బదులు రూపాయలణాల పైసలు, సత్యం బదులు అద్వైతు పైజు మెంటు స్థావరమేర్పరచుకొన్నవి. (హర్షము) ఎంత ఎక్కువప్రకటన చేస్తే అంత పెద్ద స్టారులు లేదా స్టారులు అవుతారు. సినీమాలలో ప్రదర్శింపబడునది బూటకపు సౌందర్యము. భారతసంఘంయొక్క మర్యాదయు, కొప్పతనము యీ సినీమాలవలన నాశనం చేయబడుచున్నవి. మనస్త్రీజనయొక్క సభ్యత నిరసింపబడి వికృతాకారములో ప్రదర్శింపబడుచున్నది. కనుక మీరెవ్వగు సినీమాలకు పోరాదనియే నా సలహా. మీరు నాతో ఏకీభవించకపోవచ్చును.

రూపాయలప్రైసులలో సంగీతం ఉంది. బాయరులకు అదియే ఎక్కువ యిష్టము ఉంటుంది. కాని ఆంధ్రదేశకళ అంతమాత్రంకాదు. సౌందర్యోపాసకులు, స్వాతంత్ర్యేచ్ఛగలవారు ఎందరో బాయరులున్నారు. దేశాన్ని అభివృద్ధిచేయని కళ నిష్ప్రయోజనము. సంగీతం విశ్వమయ్యను సభ్యతను పెంపొందించాలి. ఆధ్యాత్మిక చింతనమేగల ప్రాచ్యజనులలోనే సంగీతంఉండాలని కోరుకొన్నారు. సామాన్య ప్రజలకుగూడ సంబంధించిన సంగీతం ఉండాలి" అని చెప్పిరి.

సంగీతం - సంకటం

అధ్యక్షురాలు సభను ముగించుచు సంగీతం ఆనందకరమే కాకుండా సంకటంగాకూడ [illegible] ఉంటుందని. ఆంధ్రులలో అసహనం ఎక్కువ. "సోహనా సంజకుమారి" అని పిలుపుపాడినమట్టు లెచ్చి, "చాలు యీ సరసాలు, చాలు" అనిపించు సినీమాలలో ఎక్కువ స్తే, యిదేమి సరసలంటా అని దిగులేస్తుంది. భావాని కనుగుణములగు సంగీతం ఉండాలి. కొన్ని సందర్భాలలో సంగీతానికి శ్రుతికూడ ప్రతిబంధకం అనుకుంది. లీలావతిజేమంలో "నిదురపో నిట్టిపాపా" అని మెల్లగా పిల్లను నిదురపుచ్చుటకు పాడవలసి వచ్చినపుడు, సంగీతం లయమూచుకొని పాడాలంటే, "నిట్టిపాపా" అని ఒత్తి దీర్ఘం తీసినకొద్దీ తబలావాడు ధన్ అని కొడితే, ఆ పాప నిదురపోయేదా? ఇలాంటి అసందర్భాలు కొన్ని ఉంటాయి. అవి గమనిస్తూఉండాలి.

ఆంధ్రులు ప్రతియేడు యిలాంటి ఉత్సవాలు జరిపి ఆంధ్రోద్యమానికి దోహదమొసగాలని కోరిరి.

తరువాత సభ్యుల కోర్కె మేరకు శ్రీ పద్మావతీదేవిగారు ఎంపిక పాటలు కొన్ని శ్రుతిపలదని వారిని పాడిరి.

కార్యదర్శి శ్రీ. లక్ష్మయ్యగారు అందరికి వందనము లర్పించుటతో సభ ముగిసెను.

హిందూస్థాను స్కౌటువారం

బాలభటాదర్శంగూర్చి అమ్ముస్వామినాథనుగారు

మదరాసు, జనవరి 24:—

హిందూస్థాన్ స్కౌటువారం ప్రారంభోత్సవమునుగాయ పేటపర్వెంట్సుఆఫ్ ఇండియా సొసయిటీ మందిరమున శ్రీమతిఅమ్ముస్వామినాథనుగారు జరిపిరి. ప్రార్థనానంతరం వి. ఎస్. రత్నసభాపతి మునల్యారుగారు యీ ఉత్సవ ఉద్దేశమును వెల్పుచు, ఉద్యమము గూర్చి ప్రజలకు తెలుపుటకును, ముందువత్సరపు కర్తవ్యం గూర్చి బాలభటులకు ఉత్సాహం కలిగించుటకును యిది వుద్దేశింపబడినదని తెలిపిరి.

శ్రీమతి అమ్ముస్వామినాథనుగారు, బాలభటోద్యమము సైనికుల శిక్షణ తరగతిగా మారనున్నదని ప్రజలలో అపోహ ప్రబలుచున్నదనియు, అది తొలగు మానసనేవయే దీని ఆదర్శమనియు, హిందూస్థాను సంఘంవారు స్పష్టపరుచవలెననిరి. తమది సైనిక సంస్థ కాదు. దేశాభిమానం పెంపొందించు సంస్థయనియు బాల బాలికలు అర్థం కావాలనిరి. భారతీయులమని వారు గర్వం చెందాలి. ప్రత్యేక మతాభిమానాలు పాకికుంకరాదు. మంచి పౌరులుగా శిక్షణపొందాలి.

వాడ్రేవు వెంకయ్యగారు వందనము లర్పించుటతో వందేమాతరం పాటతో సభముగిసెను. ముందుగా అల్పాహారములవిందు జరిగెను.

ఉద్యోగుల మార్పులు

మదరాసు హైకోర్టుమాస్టరుగా నున్న ఆర్. సత్యమూర్తిగారిని ఇండియా ప్రభుత్వ ఆర్థికశాఖోద్యోగ ఐదేండ్లపాటు పంపిరి. న్యా॥ వి. పాండురంగరావుగారు ఫిబ్రవరి 6 తేదీనుండి ఒక నెల సెలవొసంగబడిరి.

పాఠశాలలకు గ్రాంటులు

ఎలిమెంటరీ పాఠశాలలకు గ్రాంటులు మే, ఆగస్టు, నవంబరు, ఫిబ్రవరి, నాల్గు మాసాలలో నాల్గు వాయిదాలుగ యిచ్చుచుండవలెనని ప్రభుత్వంవారి ఉత్తరువు గజిటులో ప్రకటించబడెను.

ఆ. గోవిందాచారిగారి అస్వస్థత

తిరుచనాపల్లి, జనవరి 21:—

ఆత్మహూరి గోవిందాచారిగారు ఎం. ఎల్. సి., తిరుచనాపల్లి జెయిలు ఆస్పత్రిలో నుండెజబ్బుకై చికిత్స నొందుచున్నారు. తిరుచనాపల్లి ఆస్పత్రిలో ఎక్సరేఫోటో తీయించిరి. 12 పానులు తగ్గిపోయిరి.

సాటిలేని గాథ! బాంబేటాకీస్ వారి

"బంధన్" Bandhan

రోజు రెండాటలు శనివారం ఆదివారం సాయింత్రము గం. 3-15 లకు మాటినీలు.

జనవరి 24-వ తేదీ శుక్రవారం నుంచి

నటులు:- లీలా చిట్నీస్, అశోక్‌కుమార్.

6-వ వారము

స్టార్ లో

రాబోవు చిత్రము:-లీలాదేశాయి, నాజం నటించిన న్యూ థియేటర్సువారి 'నర్తకి' 'NARTAKI'

"దేవుడున్నాడు!"

"బహిష్కారమా! నాకా! దైవంపేరట అమాయకుల దండించి డబ్బు గుంజుకునే మహంతులు, పూజారులూ, పదేళ్లపిల్లని పెళ్లాడి దానిజీవితాన్ని ధ్వంసంచేయటానికి వెనుదీయని అరవైయేళ్ల మునలి పీనుగా, పతివ్రతవంటి భార్య యింట్లో వుండగా సానిదాని పంచపట్టి ఊగులాడే బడిపంతులూ—వీళ్ళా నన్ను బహిష్కరించేది? చేసేవి మాఖస్మానాలు, దూరేవి దొమ్మరగుడిసెలు. ఇట్టితుచ్ఛులు, నీచులు, వంచకులు, అనీతిపరులయొక్క వర్తనాలు నాకు తెలుసు. వాటిని నడివీధి పెట్టడమే నా నవ్యతత్వం. వీరి బహిష్కార మేమి చేస్తుందో చూస్తాను. దేవుడున్నాడు."

—నవ్యతత్వార్థధాముడు

తెనాలి రాముడు

త్వరలో మీపట్టణానికి వచ్చి దర్శనంచేస్తాను

కూచిపూడి నాట్యము

(2-వ పేజీ తరువాయి)

సనులు గమనించినచో దేశ మెంత ఐశ్వర్యవంతమై యుండినదో ఊహింపవచ్చును.

మన మెంత సవ్వి వెక్కిరించినా బయలు నాటకాలు ఆనెనుకటి వాసనను కాపాడుతూ నిలువబెట్టినవి. కాని శాస్త్రీయాభ్యాసము, తగిన శిక్షణ లేకపోవుటచేతను, అక్షరజ్ఞులు గాని పెంటుజనులచే నివి ఆడబడుచుండుట చేతను, వానిలోని కళ నశించినది. కొన్నాళ్ల క్రిందటవరకూ వేశ్య లీకళను కొంతవరకు సాధించుచూ వచ్చినగాని వారికి తగిన శిక్షకులు లేని కారణముచేతను నేర్చుకొన్న విద్యను ఆదరించు అభిమానులు లేకపోవుట చేతను వృత్తిమర్యాదలు, ఇలువగుచు నేని కాడిపెలందగును వేశ్యలుగా వ్యవహరింపబడుచుండుటచేతను వారిలోగూడ ఈకళ అంతరించిపోయినది. ఎవరో కొందరు వృద్ధులకు తప్ప మనదేశములో నిట్టికళ యుండినదని గూడ ఇప్పటివారికి తెలియదు.

రైతుబిడ్డ టాకీలో ఈ కూచిపూడి భాగవత నాట్యదృశ్యమును చూచి సరసులు ముగ్ధులై మనలో నిట్టికళ యింకను మిగిలియున్నదా అని ఆశ్చర్యపడిరి. హిందూపురములో జరిగిన నాట్యకళాపరిషత్తులో వీరి ప్రదర్శనం జరిగి ప్రేక్షకులు ఆశ్చర్యచకితులైనారు. కొనఊపిరితో ఉన్న ఈ కళను పునరుద్ధరించవలెననే ఉత్సాహం అందరికి కలిగింది.

అనంతపురం కాలేజీ హాలులో శ్రీ వేదాంతం లక్ష్మీనారాయణశాస్త్రులుగారు తమ కొమారుడు శ్రీ జనార్దనశర్మచేత భరతనాట్య ప్రదర్శనం చేయించిరి. మిగిలి ఉండే ఇద్దరు ముద్దుగు కూచిపూడిభాగవతులలో నీ శాస్త్రులగారొక్కరు. కాని వారు కొమారుని కిచ్చిన శిక్షణము ఆ బాలుడు నాయికావేషముతో అభినయించిన తీరు ప్రేక్షకుల నానందసాగరమగ్నులుగా చేసినది.

ఈ కళ పునరుద్ధరింపబడవలసినదైతే ఇట్లు బరువిడ్డగు వ్యక్తు లెంతపట్టి పోరాడినా సాధ్యముగాని పని. విద్యావంతులు ధనవంతులు కొందరొక్క సమాజముగనేరి ఈకళాభ్యాసము, ప్రచారము గావింపవలెను. ఇంతవరకు కూచిపూడివారు బాలురకే ఈ అభినయము నేర్పుచున్నారు. బాలికలకుగూడ నేర్పినగాని ఈకాలమున రక్తి యుదయింపదు. నాటకములలోగూడ పురుషులు స్త్రీపాత్రముల ధరింపరాదని నిషేధింపబడు ఈకాలములో అతిలలితమైన స్త్రీజన సహజములైన భావములను పురుషులెంత నిపుణముగా ప్రదర్శించినను లోపముగానే యుండును. అంతేగాక బహిరంగ ప్రదర్శనములు ఒక్కవిధేత జరిగినచోటలఅతెంతచక్కగా చేసినను విసుగు జనించుట సహజము. ముగ్ధరు నలువురుకలిసి అభినయించినచో భావమానముగా నుండును.

రాయలసీమలో అన్నిచోట్లను కూచాలునికి తగిన ప్రోత్సాహమిచ్చి ప్రదర్శనము లేర్పరచి ఈకళ పునరుజ్జీవించుటకు ప్రయత్నింతురుగాక యని కోరుచున్నాము.

స్త్రీపురుషు లీనాట్యము నేర్చుకొనుట వలన ఇంకొక ఉపయోగముగూడ ఉన్నది. ఇంతకంటే లలితమును సౌష్ఠవమునైన దేహపరిశ్రమ ఇంకొక్కటి యుండదు. ఇది ఆరోగ్యకరము, ఆయుర్వృద్ధికరము.

పాశ్చాత్యులు చేసేదు పరిశ్రమలో మోటు తనమున్నది. కండెల్సు చేసినా దండాలు తీసినా అందులో అందములేదు. రాక్షసవృత్తిగనుగా నది కనబడును. కాని నాట్యములవలన దేహ పరిశ్రమతోపాటు రసికత కళాభిరుచినిగూడ అలవడును. (సాధన)

శ్రీ త్యాగరాజ దినోత్సవం

రేపు 25 వ తేదీ సాయం 5 గం. మెరినా లోని పెనెటు భవనమందు శ్రీ త్యాగరాజుల వారి దినోత్సవం జరుపబడును. మదరాసు ప్రముఖసంగీత విద్వాంసులు, పురుషులు, స్త్రీలు, శ్రీ త్యాగరాజు వారిపాటలు కొన్నిటిని వాడెదరు.

మదరాసు శిక్షలు

సురేంద్రబాబుకి 6 నెలలు

మదరాసు, జనవరి 24:—

బి. సురేంద్రబాబు నేపలు యువజన సమితి కార్యదర్శి నిన్నను చాకలిపేటలో సత్యాగ్రహంచేయగా పోలీసువారు అరెస్టు చేసిరి. ప్రధాన మేజస్ట్రీటు విచారణచేసిరి. డిఫెన్సు నిబంధనలప్రకారం ఆతడు నేరమంగీకరించి, మేజస్ట్రీటుగా రడుగ తనకు 1½ లక్ష ఆస్తియుందని తెలిపెను. 6 నెలలు కఠినశిక్ష తాత్కాలికంగా నితరగతి ఒసంగబడెను.

జామీను నిరాకరించుట

ఎస్. సుబ్రహ్మణ్యశర్మ, టి. శ్రీనివాసమంత్రావు, పి. రామమూర్తి, సి. ఎస్. సుబ్రహ్మణ్యం, ఉమాపతిరావు గార్లు రాజకీయ నిర్బంధితులు, విచారణ ముగియువరకు జామీనుపై విడుదలచేయవలెనని కె. భాష్యంగారు దాఖలు చేసిన పిటిషన్ను ప్రధాన మేజస్ట్రీటు అభ్యాసాలిగారు, మొన్నటిరోజున నిరాకరించిరి.

యుద్ధసహాయార్థం టాకీప్రదర్శనం

యుద్ధసహాయార్థం విశ్వమోహిని అను తెలుగుటాకీ రేపు 26 వ తేది సాయంకాలం 6-30 గంటలకు అమ్మంకరై లక్ష్మీటాకీసులో ప్రదర్శింపబడును.

శ్రీ వేణుగానసభ

పైనభ యామవాస్యనాడు రేపు 26 వ తేదీ సాయంకాలం 5-30 గంటలకు గోవిందప్పనాయుని వీధియందలి పాండ్యమహాసభలో యీ క్రిందివారిచే సంగీతప్రదర్శనం జరుపబడును. శ్రీ ని. కుమారస్వామి అయ్యగారు (గాత్రం) శ్రీ రత్నవేలు మెంబ్రాగు (వీణ) శ్రీ రామ్నాడు యీశ్వరయ్యగారు (మృదంగం)

లండను మార్కెట్టు

(రూ. స్పె. కేబిల్)

లండను, జనవరి 23:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో కాఠిన్యధర తక్కువగానుండెను. నూనెవాటాలు పారిశ్రామికములు, యితరసంటలు, విదేశబాండ్లు నెలలు మందంగానుండెను. వాల్‌స్ట్రీటు వ్యాపారం నిలుకడతోనుండెను.

విదేశధరలు

(యూటరు ప్రత్యేకసర్విస్)

లండను వెండి బంగారు

లండను, జనవరి 23.—

	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-3/16	23-3/16
వాయిదా	23-1/8	23-1/8
బౌన్సుబార్ బంగారు పౌ.	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

లండను, జనవరి 23:—

	కడపటిధర	నేటిధర
రూపాయిపత్రములు 3½%	పౌ 68½	68½
కాన్‌సోల్సు 2½%	పౌ 77½	77½
కన్వర్షనులోను 3½% 1961	104½	104½
యుద్ధపత్రములు 3½ 1952	పౌ 103⅝	103⅝
ఫండింగులోను 4% 1960/90	113⅞	113⅞
విక్టరీ బాండ్లు 4%	పౌ 112¼	112¼
చార్టర్డుబ్యాంకి ఐ.ఎ.అండ్.సి.	8-3/4	8-3/4
ఈస్టరను బ్యాంకు	పౌ 5/-	5/-
హాంగ్ కాంగ్ ప్యాంగేబ్యాంకు	82/-	82/-
నేషనల్ బ్యాంకుఆఫ్ఇండియా	31½	31½

న్యూయార్కు దూది

న్యూయార్కు, జనవరి 23:—

	కడపటిధర	నేటిధర
జనవరి 1941	10.39	10.41
మార్చి	10.42	10.43
మే	10.31	10.34
జూలయి	9.87	9.91

మధ్యరకము } 7/8 Staple
హాజరు } 15/16 ,, 10.69 10.85

March(Highost)10.41 at 10.00 A. M.
,, (Lowost (10.34 at 10.46 A. M

న్యూయార్కు మారకం

నూయార్కు, జనవరి 23:—

	నెనుకటి ముగింపు	నేటి ముగింపు
టి. టి. న్యూయార్కు	లండను మీద	
	4.03-1/2	4.03-1/2

బొంబాయిపంటలు

బొంబాయి, జనవరి 23:—

గోధుమలు	(మే)	రూ. 3-15-6
అవిసెగింజలు	(మే)	5-0-0
వేరుసెనలు	(ఫిబ్రవరి)	26-7-3

(అ. ప్రె.)

వేరుసెనగలు

చెన్నపురి జనవరి 24:—

(351 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

మెషిన్‌పప్పుఆఫీసురకం	20-15-0 21-9-0
స్థానిక రకం	రూ 20-4-0 20-12-0

గ్రామకొనుగోలు

వేరుసెనగనూనె(ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి)	
పొండుచ్చేరి అండు కడలూరు కడప, పొద్దుటూరు రెడి	47-0-0
చెక్కురకం	50-0-0
టెంకాయనూనె కాండి కొచ్చిరకము 500 పౌనులు గలది నెల	
కొలంబో	59-0-0 59-8-0
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు	
ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది	72-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, జనవరి 24:—

ప్యాకీ	27-12-9
మాండీయూ బస్తా 1-కి	27-12-9
ఉయ్యూరు చక్కెర 9 మణుగుల	27-8-9
కాన్పూరు	స్టాపలేదు

మదరాసు వెండి బంగారు ధరలు

చెన్నపురి, జనవరి 24:—

సవరను 1-కి (బోపుధర)	28-9-0
సవరను 1-కి (చిల్లరధర)	28-9-6
మింటుబార్ గోల్డు తు॥ 1-కి (రెడి)	41-15-6
,, ,, (వా)	42-1-6
గోల్డుమూసా తులము 1-కి	41-8-6
నీమవెండి తులము 100-కి (రెడి)	63-12-0
వెండి ,, (వాయి)	62-13-0
వెండితులము 1-కి	0-10-6

మద్రాసు రేడియో

(26-1-1941)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మరియు 41.27 మీటర్లు) ఉదయం : 7-30 గం. "స్వాగతం" (రికార్డులు.) 7-35 గం. తెలుగులోవార్తలు. 7-45 గం. తమిళమునవార్తలు. 7-55 గం. అంబికాపతి, సతీ సురళి టాకీ రికార్డులు. 8-10 పిల్లలకై ప్రసారం (తెలుగు) 8-40 గం. యుద్ధ సహాయ్య యత్నం గూర్చి ఆంగ్లమున ఆల్బర్టు జేసునాథన్ గారి ప్రసంగం. 9-0 గం. లవకుశ టాకీ నాటకం. 10-0 గం. యూరోపియను సంగీతపు రికార్డులు. 10-30 గం. ముగింపు.

(211 మరియు 31.35 మీటర్లు.) మధ్యాహ్నం 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ యం. ఆబ్రహాముభాగవతరు (గాత్రం) 2-0 గం. శ్రీ సి. పంచనాదేశ్వరశాస్త్రి (ఫిడేలు) 2-30 గం. గ్రామఫోను రికార్డులు 7-45 గం. తమిళమున వార్తలు. 2-50 గం. తెలుగులో వార్తలు. 2-55 గం. వాద్యసంగీతము. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయంకాలం 4-0 గం. యం. అబ్రహాముభాగవతరు (గాత్రం) 4-30 గం. యూరోపియను సంగీతం రికార్డులు. 5-0 గం. శ్రీ సి. పంచనాదేశ్వరశాస్త్రి (ఫిడేలు) 5-45 గం. జంత్ర సమ్మేళనం. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. గంగావతరణం (తెలుగు నాటిక). 6-30 గం. పి. జి. వెంకటేశన్ (గాత్రం) 7-0 గం. స్రోతలనుండి లేఖలు 7-10 గం. క్లారియనెట్ (బలరామ్ పార్టి) 7-20 గం. తెలుగులో వార్తలు. 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీమతి యం. యస్. మోహనాంబాళ్ (గాత్రం) 8-30 గం. శ్రీ పి. జి. వెంకటేశన్ (గాత్రం) 9-0 గం. ఆంగ్లమున ప్రసంగం. 9-10 గం. గ్రామఫోను రికార్డులు. 9-15 గం. స్థానిక వార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. స్థియూరో పియను సంగీతం. 10-30 గం. ముగింపు.

(60.98 మీటర్లు.) సాయం : 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలోవలె. 5-45 గం. విరామం.

(87.34 మీటర్లు.) 6-0 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలో వలె. 9-30 గం. శ్రీమతి యం. యస్. మోహనాంబాళ్ గాత్రం) 10-0 గం. ఏ. ఐ. ఆర్. విద్వాంసుల వాద్య సంగీతము. 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1 వ ప్రసారం. (396 మీటర్లు.) ఉదయం: 7-30 గం. సంగీతపు రికార్డులు. 7-45 గం. తమిళమున వార్తలు. 7-55 గం. తెలుగు టాకీ రికార్డులు. 8-20 గం. క్రైస్తవాలయ సేవ. 8-50ఆంగ్లమున వార్తలు. 9-0 గం. ముగింపు.

2 వ ప్రసారము. మధ్యాహ్నం: 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-55 గం. పిల్లలకై ప్రసారం. 2-0 గం. ఏ. ఐ. ఆర్. వాద్య గోష్టి 2-30 గం. గ్రామఫోను రికార్డులు. 2-45 గం. తమిళమున వార్తలు. 2-50 గం. దుమ్మన్ రికార్డులు. 3-0 గం. ముగింపు.

3 వ ప్రసారం. సాయంకాలం: 5-0 గం. వాద్యసంగీతం. 5-15 గం. శ్రీమతి యం. ఆర్. శ్యామలాదేవి (వీణ గాత్రం). 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రీ కే. యస్. విశ్వనాథశాస్త్రి (గాత్రం). 6-30 గం. గ్రామీయులకై ప్రసారం. 7-0 గం. వార్తా విశేషం. 7-15 గం. హిందూస్థానీ భజన రికార్డులు. 7-30 గం. ప్రకటనలు. 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీమతి యం. ఆర్. శ్యామలాదేవి (వీణ, గాత్రం). 8-30 గం. శ్రీ కే. యస్. విశ్వనాథశాస్త్రి (గాత్రం). 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 10-0 గం. ముగింపు.

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, జనవరి 23:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపు వేళకు ధరలీ క్రిందివిధముగా ఉన్నవి:—

		రూ. అ. పై
బ్రోచ్	(ఏప్రిల్-మే 1941)	179-8-0
,,	(జూలై-ఆగస్టు)	181-0-0
ఉమ్రా	(డిసెం-జనవరి 1941)	149-0-0
,,	మార్చి	148-8-0
,,	మే	150-4-0
బెంగాల్	డిసెం-జనవరి ,,	126-0-0
,,	మార్చి	125-0-0
,,	మే	125-12-0
బ్రోచ్	(ఏప్రిల్-మే) అత్యధికధర	180-4-0
,,	అత్యల్ప ధర	178-12-0

మూడుధర ప్రారంభంలో నిలుకడతో నుండి వ్యాపారం సామాన్యంగా నుండిన కారణమున ధర ఎక్కువగా మారకుండెను. తిరుచూల గిరాకివల్ల కొంత పెరిగి ముగింపు వేళకు నిలుకడతో నుండెను.

రిసీవరుకురావలసిన కమీషన్

సత్యాగ్రహమొనర్చినందులకు రద్దుచేయబడుట

చిత్తూరు సబ్ జడ్జిగారి తీర్పు

చిత్తూరుతాలూకా తుంబుపాళెం ఎస్టేటుకు కోర్టుచే రిసీవరుగా నియమింపబడిన శ్రీ. సుబ్రహ్మణ్యంగారు 10-1-41 తేదీన సత్యాగ్రహముచేసి శిక్షింపబడిరి.

వీరు తనరిసీవరుపదవికి రాజీనామాయిచ్చి తన కమీషనుకుగాను దావాలుచేసియుండిన మనువులో తీర్మానము నెప్పుచు నతడు శాసనమును ధిక్కరించినందున నతనికి చేరవలసిన 7 వందలరూపాలు కమీషనును రద్దుచేయుచు 18-1-41 తేదీన చిత్తూరు సబ్ జడ్జిగారు తీర్పుజెప్పిరి. (జ. వి.)

శ్రీ శాంతానందస్వామి గారు

చిత్తూరు, జనవరి 23:—

చిత్తూరు జీవకారుణ్య సమాజ కార్యదర్శియు, ఎత్తేపల్లిలో ఆనందాశ్రమ స్థాపకులును, ఈబదిసము చిత్తూరుతాలూకా ఎత్తేపల్లి గ్రామమున సత్యాగ్రహమొనర్చినందున పూతలపట్టు సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ కె. రంగారావుగారిచే అరెస్టుచేయబడి డిప్యూటి మేజస్ట్రేటు సయ్యద్ అహమ్మదు బహదూర్‌గారి యెదుట హాజరుపెట్టబడిరి.

ముద్దాయి నేరముచేసినట్లు ఒప్పుకొనిరి. మాజిస్ట్రేటుగారు ముద్దాయికి 3 నెలల కఠినశిక్షను సి. తరగతి నిన్నవిధించిరి. శ్రీస్వాములు వేలూరుజైలుకు పోనిపోబడిరి. (స్వ. వి.)

శ్రీ నరసింహారెడ్డికి 3 నెలలు కఠినశిక్ష

చిత్తూరుతాలూకా చినరపల్లి గ్రామనైతు శ్రీ నారసింహారెడ్డిగారి దినమయూరిలో యుద్ధప్రతికూలవాక్యముల నుచ్చరించినందున అరెస్టుకాబడి డివిజనలో మాజిస్ట్రేటు సయ్యద్ అహమ్మద్ బహదూరుగారి యెదుట హాజరుపెట్టబడిరి. మాజిస్ట్రేటుగారితనిని విచారించి 3 నెలలు కఠినశిక్షను సి. తరగతినిన్ని 50 రూపాయలు అపరాధమును విధించిరి. అపరాధము చెల్లింపనియెడల మరి రెండు నెలలు శిక్షను విధించిరి.

ఎమ్. సుబ్రహ్మణ్య మొదలియారుకు 4 నెలలు కఠినశిక్ష

చిత్తూరు, జనవరి 23:—

బాలసుబ్రహ్మణ్యమొదలి యను కార్మికయువకుడు నిన్నటిప్రొద్దున చిత్తూరులో సత్యాగ్రహమొనర్చినందున చిత్తూరుటవున్ పోలీసువారిచే అరెస్టుకాబడి జనాబ్ డిప్టి మాజిస్ట్రేటు సయ్యద్ అహమ్మద్ బహదూరుగారి యెదుట హాజరు పెట్టబడెను.

మాజిస్ట్రేటుగారు ముద్దాయిని విచారించి 4 నెలలు కఠినశిక్షను, సి. తరగతినిన్ని విధించిరి.

కాకినాడ

కొత్త మాధవరావుగారు

కాకినాడ, జనవరి 23:—

నిన్నను పంచదారు గ్రామంలో (కాకినాడ తాలూకా), పిఠాపురం వాస్తవ్యుడు వర్తకుడు శ్రీ కొత్త మాధవరావుగారు సత్యాగ్రహం చేయుటవల్ల పోలీసువారు అరెస్టుచేసి కాకినాడ సబ్‌డివిజనల్ మేజస్ట్రేటు యెదుటపెట్టిరి. వివారణ ఫలితముగా ఆయనకు ఆరునెలలు కఠినఖైదున్ను, రూ 500 లు జుర్మానాయున్ను, జుర్మానా యివ్వనియెడల మరి మూడు మాసములు కఠిన శిక్షయున్ను విధింపబడెను. 'సి' క్లాసు యివ్వబడెను. (స్వ. వి)

విజయనగరం

విజయనగరం, జనవరి 23:—

నిన్నటిదినము విశాఖపట్నం జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు, శ్రీపాశల వాటి వెంకట నరసింహరాజుగారు విజయనగరంలో సత్యాగ్రహము చేసిరి. పట్టణ పోలీసు సబుయిన్‌స్పెక్టరుగారు వారిని అరెస్టుచేసి మజిస్ట్రేటుయెదుట తీసుకొనిపోయిరి. వారికి కలెక్టరుగారు 1 సంవత్సరము కఠినఖైదున్నూ, (సి) తరగతియున్నూ శిక్షవిధించిరి. శ్రీ రాజుగార్ని కెల్లవారు జామున పూసపాటిప్యాసింజరులో జిల్లూరు జయిలుకు తీసుకొని వెళ్లిరి. (ఆ. వి.)

శ్రీ అడ్డేవల్లి సత్యనారాయణ మూర్తిగారికి శిక్ష

8 నెలలు శిక్ష 800 జరిమానా

ఎ. క్లాసు

పొలకొల్లు, జనవరి 23:—

నేడు సాయంకాలము 3 గంటలకు జాయంటు మేజస్ట్రేటు విచారణ సందర్భములో శ్రీ సత్యనారాయణమూర్తిగారిని ఆరోగ్యము సరిగా వున్నదా అని అడుగగా "నన్ను ఆరోగ్యము విషయమై చెప్పవలసిన అవసరము లేదని సమాధానము చెప్పిరి. 8 మాసముల కఠిన శిక్షయున్ను, రూ 500/- జుర్మానాయున్ను విధిస్తూ, జుర్మానా యివ్వకపోతే 2 మాసముల శిక్ష అదనముగా అనుభవించవలసినదిగా విధించిరి. ఎ. క్లాసు రికమెండు చేసిరి. (స్వ. వి.)

వినోబాభావేకు శిక్ష

యుద్ధప్రతికూలప్రసంగం చేసిన నేరం

3 నేరాలకు 6 నెలలు శిక్ష

వర్ధా, జనవరి 23:—

శ్రీ వినోబాభావేగారు వర్ధా, సేవాగ్రామ్, నగజారి లందు యుద్ధప్రతికూల ప్రసంగాలు చేసిన నేరమునకై దేశరక్షణ నిబంధనలక్రింద వారిపైనేబడిన కేసు విచారణ నేడు జరిగెను. విచారణ ఒకగంటనేపు సాగెను.

తాను ఆ ప్రసంగాలు గావించినట్లు ఒప్పుకొనుచూ వినోబాగారు వాఙ్మూలం దాఖలుచేసినమీదట తీర్పు వాయిదా వేయబడెను.

వర్ధా, జనవరి 24:—

గాంధీజీ నియమించిన మొట్ట మొదటి సత్యాగ్రహి యగు వినోబాభావేగారు ఇవ్వల 3 మాసముల శిక్ష అనుభవించి తిరిగి సత్యాగ్రహంచేసిరి. సేవాగ్రామం, వర్ధా, నాగజీరా అను 3 వూళ్ళలో యుద్ధప్రతికూలోపన్యాసములు నూడుచేసిరి. నేడు ఈ 3 నేరాలకు 6 నెలలు విడిఖైదు విధింపబడెను. బి. క్లాసు ఖయిదీలలో చేర్చబడిరి. నాగపూరు జెయిలుకు పంపబడిరి. బీహారురాష్ట్ర సత్యాగ్రహుల 3 వ జాబితాలో 400 పేర్లు కలవు. గాంధిమహాత్ముడు ఆజాబితాను ఆమోదించెను. (అ. ప్రె.)

సంయుక్తరాష్ట్రం

బెనారెసుకాంగ్రెసువాదులకు శిక్షలు

బెనారెసు, జనవరి 23:—

శ్రీ జగన్‌నారాయన్ మరి బేగారీవాళ్ళ అరెస్టుచేయబడిరి.

సత్యాగ్రహోద్యమం సందర్భమున యీ క్రిందివారికి చెరి 6 నెలల కఠినశిక్ష విధింపబడెను.

శ్రీయుతులు గౌరీశంకర్ మిశ్రా, ఉమాశంకర్ తివారీ, కంటాప్రసాద్ విద్యార్థి, ఆద్యప్రసాద్‌సింగ్, బిహారిసింగ్, ఈశ్వరచంద్రసింగ్, బలరామమిశ్రా, వస్తీగరమిశ్రాగార్లు. పైవారికి జరిమానాలుకూడా విధింపబడి వాటిని చెల్లించనియెడల మరి కొంతకాలం శిక్షలు విధింపబడెను.

బెనారెసునగర కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ గోపినాథ్ పతన్‌గారివాళ్ళ సత్యాగ్రహం చేసినందుకు అరెస్టుచేయబడిరి.

డా॥ యశ్వంతరావుమాతేగారికి శిక్ష

ఝాన్సీ, జనవరి 23:—

గతవారం అరెస్టుఅయిన సెక్రెటరీ కాంగ్రెసు కార్యదర్శి డా॥ యశ్వంతరావు మాతేగారికి 9 నెలల కఠినశిక్ష రూ 200 లు జరిమానా, దానిని చెల్లించనియెడల మరి మూడు నెలలశిక్షను నగరమేజిస్ట్రేటు విధించెను. వారికి నిన్నతరగతి యివ్వబడెను.

శ్రీ ద్వివేదిగారికి 1 సం॥ కఠినశిక్ష

శ్రీ కాశీప్రసాద్ ద్వివేదిగారికి 1 సం॥ కఠినశిక్ష విధింపబడెను.

తాకూరు హరిసింగుకు శిక్ష

డేరాఘాజీ, జనవరి 23:—

సత్యాగ్రహంచేసిన జిల్లాకాంగ్రెసు సభ్యులు శ్రీ కెంగుడు, శ్రీ తాకూరు హరిసింగుగార్లకు యీదినం చెరి 9 నెలల కఠిన శిక్ష రూ 50 జరిమానా దానిని చెల్లించనియెడల మరి 3 నెలల శిక్ష విధింపబడెను.

యోత్మల్ సత్యాగ్రహులకు

రూ. 500 జరిమానా

యోత్మల్, జనవరి 23:—

శ్రీ సత్యారావు, శ్రీ గోధాశిగార్లకు సత్యాగ్రహ నేరమునకుగాను కోర్టు ముగిసే వరకు శిక్ష రూ. 500 జరిమానా విధింపబడెను.

పంజాబు

లాహోరు జన 23:—స్థానిక కాంగ్రెసు కమిటీ ప్రముఖనాయకుడు శ్రీ మునిలాలుగారు, శ్రీ గిరూస్పందు అను కాంగ్రెసువాదియును సత్యాగ్రహం చేసినందుకు యీదినం అరెస్టుచేయబడిరి.

ఝాంగ్, జన 23:— జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ బసంతలాలు రలాజ, ప్రచురణ కార్యదర్శి శ్రీ అమరనాథ్ గహాగల్, శ్రీ రామకిషన్‌గార్లు దేశరక్షణ నిబంధనల క్రింద యీ దినం అరెస్టు చేయబడిరి.

మధ్యరాష్ట్రం

శ్రీ కన్యాలాలు అగర్వాలాగారికి శిక్ష

నాగపూరు, జనవరి 23:—

ఎల్లిచిపూరుటవున్ కాంగ్రెసుకమిటీ అధ్యక్షుడు శ్రీ కన్యాలాలు అగర్వాల్‌గారికి కోర్టు ముగిసేవరకు శిక్ష రూ. 200 జరిమానా విధింపబడెను.

అర్జునిటవునుకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ భామాలాలు మిశ్రాగారు సత్యాగ్రహంచేయగా యీవారం అరెస్టుచేయబడిరి.

గోండియావాసులు శ్రీ జ్వంతసింగ్, శ్రీ డాడా ప్రభుదాస్‌గార్లు సత్యాగ్రహం చేశారు.

సత్యాగ్రహం చేసినందుకు జరిమానా విధింపబడ్డ మాజీ న్యాయవాదులు శ్రీ మాధవరావు తిక్రే, శ్రీ వి. బి. మిండేగార్లు మరల సత్యాగ్రహ మొనర్చిరి.

మహారాష్ట్రం :

శ్రీసురాజ్మల్ మార్వాడి అరెస్టు చేయబడుట

పూనా, జనవరి 23:—

చిందవాడులో యీదినం యుద్ధవ్యతిరేక కేకలువేసి సత్యాగ్రహంచేసిన శ్రీసురాజ్మల్ మార్వాడిగారు సాయంత్రం అరెస్టుచేయబడి యర్రవాడ జెయిలుకు పంపబడిరి.

శ్రీ, యస్. జి. రనెడేగారికి 1 సం. కఠినశిక్ష

శ్రీఅగర్వాల్‌గారికి 6 నెలల విడిఖైదు ఒసగబడెను. శ్రీ యస్. జి. రనెడేగారికి 1 సం. కఠినశిక్ష విధింపబడెను.

గుజరాత్ :

శ్రీమతి గంగాబెన్‌జవారి అరెస్టు

అహ్మదాబాదు, జనవరి 23—

మిస్. పనమాల పరిఖ్, మిస్. చంచల్‌బెన్ మోహనలాల్ భిట్‌గార్లకు కోర్టుముగిసేవరకు శిక్ష చేసి రూ 200 జరిమానా దానిని చెల్లించని యెడల మరి మూడునెలల శిక్ష విధింపబడెను.

శ్రీమతి గంగాబెన్ ఝవేరిగారివాళ్ళ అరెస్టు చేయబడిరి. (అ. ప్రె.)

శ్రీ యస్. యల్. కరండికర్‌గారికి శిక్ష

1 సం॥ కఠిన ఖైదూ

రూ 500 జరిమానా

పూనా, జనవరి 23:—

శ్రీ. యస్. యల్. కరండికర్ యం. యల్. ఏ. గారు (బొంబాయి) పూనా నగర అడిషనలు మేజిస్ట్రేటుచే యీ వారం 1 సం॥ కఠిన శిక్ష రూ 500 జరిమానా దానిని చెల్లించని యెడల మరి 6 నెలల కఠిన శిక్ష విధింపబడిరి. వారు బి. తరగతిలో నుంచబడిరి.

శ్రీ కరండికరుగారు ఆక్షేపణీయమైన ప్రసంగం చేసిన నేరానికి దేశరక్షణ నిబంధనల క్రింద తేది 10 వ తేదీని అరెస్టు చేయబడి అనంతరం జెయిలుపై పడబడిరి.

మేజిస్ట్రేటు విధించిన శిక్ష గూర్చి అపీలు దరఖాస్తు యీవారు శ్రీ కరండికరుగారు సెషన్సు కోర్టులో దాఖలుచేసిరి. సెషన్సు జడ్జి అపీలును దాఖలు జేసికొనిరి.

శ్రీ వామన్ హరోడికేగారికి ఖైదు

హుబ్లీ, జనవరి 23:—

ఉత్తరకనరా జిల్లాకాంగ్రెసు కార్యదర్శి శ్రీ వామన్ హరోడికే, గ్రామ పరిజన సేవా సంఘ కార్యదర్శి శ్రీ ధరణ్ట్రిని గార్లకు చెరి 1 సంవత్సరం కఠినశిక్ష విధింపబడెను.

శ్రీ లమ్మియగప్ప మిరజుకర్‌గారివాళ్ళ సత్యాగ్రహంచేయగా అరెస్టుయిరి.

నాట్యకళాపరిషత్తు

(2-వ పేజీ తరువాయి)

నిర్మాణ కార్యక్రమమునకు గమనంగ ప్రార్థిస్తలు. ఈ క్రింది విషయములుకూడ సభలలో చర్చించి అమలుజరిపినచోకాని పరిషత్తు దాని ఆశయములు సార్థకములు గావు.

1. పరిషత్తువారు వెంటనే పరిషత్సంఘము నొక దానిని ఏర్పాటు చేయవలెను.

2. తత్సంఘంచే వసీసము సంవత్సరమున కు 5, 6 నాటకములైనను ఆదర్శప్రాయములుగనుండునట్లు ప్రదర్శించవలెను.

3. అట్టి సంఘమున ఆరితేరినవారు కొందరు అభినానులు, నేర్చుకొనువారు మొదలగువారు కొందరు నటులుగా నుండవలెను.

4. ఆంధ్రదేశములో ముఖ్య కేంద్రమున (రాజమండ్రి గాని, బెజవాడ గాని) నొక కళాశాలను స్థాపించి అనగపక్షములను అధ్యాపకులుగా నియమించి నాటకకళనుబోధింపచేసి వారివారికి తగిన బహుమానములు, సర్టిఫికేట్లు యిచ్చి ప్రోత్సాహపరుపవలెను.

5. ఆంధ్రదేశములో కనీసము 3 కేంద్రములలోనైనను (విశాఖపట్టణము, బెజవాడ, నెల్లూరు) పరిషత్తువారి ప్రదర్శనశాలల ఆదర్శప్రాయముగా నుండునట్లు నిర్మించి ప్రదర్శనములను జరుపుచుండవలెను.

6. వారధునకుగాని, పక్షమునకుగాని రేడియోలలో నాటకకళ, నాటకములు మొదలగు విషయములపరించి మాటలాడు ఏర్పాట్లుచేయవలెను.

ఇవి అన్ని సాధ్యములా అన్న, యింతకరకు జరుగు విషయములు ఎట్లు సాధ్యములో అట్లే యివికూడ ఒకదానితగువారు నిరంకొనకటి ఏర్పాటుచేయవచ్చు. యీ విధములను, యీ పద్ధతులను, యీ రాజు పోను మొదలగు, వెండిపరదలు తిక్కెట్టుకు సాధ్యమవుచుండవల్ల పనులుఅగుటలేదా? అట్లే వీటికి. కాబట్టి పరిషత్తువారు తమిదాదృశ్యా కొలదూపన చేయక పరి ఆదర్శములు సమలుసరించు ప్రార్థిస్తులు. మన్నింపుదురుగాక.



నీ ఆహారమును, అధిక రుచికరమైనట్టియు, అధిక ఆరోగ్యమైనట్టి ఈ పద్ధతిలో వండుము

పెటెయినుగారిపై జర్మనీ ఆగ్రహం

లావాలుగారిని ఇంకను మంత్రిగా చేర్చుకొననందుకు

జర్మనీ ఆశించినట్లుగా జరుగుచున్నట్లులేదు

లండను, జనవరి 23:—

రూటరు విలేఖరి ఇట్లు వ్రాయుచున్నాడు:—

"లావాలుగారితో రాజీ చేసికొన్నప్పటికి, ఇంకను పెటెయినుగారు వారిని తమ మంత్రివర్గంలోనికి చేర్చుకొననందుకు జర్మనీ ఏనాడ్రహము ప్యారిసు పత్రికలద్వారా వెల్లడిచేయుచున్నది. పెటెయినుగారికిని సంశయించుచుండుటకు కారణమేమనగా పత్రికలా గ్రహముతో ప్రస్తుతము నున్నవి. పెటెయిను గారును, వారి పరిపాలనా విధానమును లావాలుగారిని మోసుచుచేరి గనుక పెటెయిను బృందముపై గల చర్య తీసికొనవలసినదని హెచ్చరించుచున్నవి.

జర్మనీ ఇంకొత్తిడి చేయుచున్నట్లు ఫ్రెంచి పెటెయిను ప్రభుత్వములో కనబడి కలుపచున్నట్లు కనబడును. లావాలు గారు ఫ్రెంచి ప్రజల అయిష్టతకు సరియగుటవల్ల అతడు మంత్రిగా నియమింపబడుటకు జర్మనీ ఒత్తిడి అవసరమైనది.

జర్మనీ ఒత్తిడివల్ల జర్మనులన్నపు లావాలుగారన్నను ద్వేషించి ప్రజలకు మరింత కోపము పుట్టగలదు.

అదేగాక మధ్యధరాసముద్రములో ఫ్రెంచి నౌకాశ్రయములను గమనించవలసి యున్నది. ఫ్రెంచి ప్రజలలో స్వాతంత్ర్య సంపాదనోత్సాహము నెల్లివిరియుచున్నది. అట్టి ప్రయత్నమునకు తమ జోక్యము సహాయము చేయునని పెటెయినుగారితో చెప్పిరని అమెరికా సంయుక్తరాష్ట్రములు నాయకులు స్పష్టముగా తెలియచేయుచున్నవి. కాబట్టి ఫ్రెంచివారు లావాలను భారము క్రమక్రమముగా తగ్గించుచున్నది.

ఫ్రెంచి పార్లమెంటు

బర్లిను, జనవరి 23:—

రహస్యజీవులలోగా ఫ్రెంచి పార్లమెంటు ఏర్పాటు గావింపబడుట జర్మను ప్రభుత్వ ఇష్టాలకు అనుకూలమైనది. యథాప్రకారం పార్లమెంటు ఏర్పడుటకు ఈపార్లమెంటు పనిచేయు చుండును.

జాగ్రత్త! అనేక నకలీ రకములు బయలుదేరినవి
జేమ్సు విమ్లా నీలగిరి తైలం అతి స్వచ్ఛమైనది. సకల వ్యాధులకు.
అందమైన మరకతాల సీసాలలో యుండును.
సోల్ ఏజంట్సు:—కల్లేపల్లి కనకరాజు బ్రదర్సు, విజయనగరం.

ఆంధ్రపత్రిక

1941 సం॥ జనవరి 24 తేది శుక్రవారము

25 సం॥ అనుభవ మనగా వస్తునాణ్యతి
జేమ్సు భృంగామల తైలం కండ్ల అభ్యంగమును తొలగించి మెదడునకు మేధాశక్తినొసగును.
ఆయుర్వేదశాస్త్రానుసారముగా చేయబడినది.
సోల్ ఏజంట్సు:—కందుకూరు లక్ష్మణస్వామి, డోర్.

గుంతకల్లులో సత్యాగ్రహము

పోలీసువారు సత్యాగ్రహిని అరెస్టు చేయలేదు

ఇప్పటికి బళ్లారిజిల్లాలో 6 మంది సత్యాగ్రహులు అరెస్టు కాలేదు

బళ్లారిజిల్లా కాంగ్రెస్ సభ్యుడును, ఆ జిల్లా ఆంధ్రప్రాంత సేమకల్లు గ్రామ కాంగ్రెస్ సభ్యుడును శ్రీ హారికృష్ణ రామశర్మగారు 21-1-41 తేదీన, తమ స్వగ్రామమగు సగర డోణయందు, సాయంకాలం 4 గంటలకు, సత్యాగ్రహ మొనర్చిరి.

పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్, జనాబ్ అబ్దుల్ కరీంసాహెబుగారు, సిబ్బందితో హాజరుండియు అరెస్టు చేయలేదు. బళ్లారి జిల్లాలో అరెస్టు చేయబడిన సత్యాగ్రహులలో వీరు జరవవారు శ్రీ రామశర్మగారు, కాలిన పల్లెపల్లెకు యుద్ధప్రతికూల ప్రచారమొనర్చుచు, ఢిల్లీకి వెళ్లుచున్నారు.

కొద్దిరోజులక్రితం రాయదుర్గంనందు అరెస్టు కాబడిన సత్యాగ్రహి శ్రీ హనుమన్నగారు గుంతకల్లునందుసహా మొన్న సత్యాగ్రహమొనర్చి ఈ నాడు కళ్యాణపురం మద్దికెరలమీదుగా ఢిల్లీకి వెళ్లిరి.

ఉరవకొండ సత్యాగ్రహి అరెస్టు

నిన్న ఇచ్చట సత్యాగ్రహ మొనర్చిన ఉరవకొండ సత్యాగ్రహి శ్రీ బుక్కిట్ల బసప్పగారు మొదట అరెస్టు కాబడలేదు. పల్లెలలో ప్రచార మొనర్చుటకు వాపసు ఉరవకొండకు సాయంకాలం వెళ్లిరి. కాని సబ్ ఇన్‌స్పెక్టరుగారు సిబ్బందితో కారులో రాత్రి ఉరవకొండకు వచ్చి, మే బాయి సత్యాగ్రహిని అరెస్టుచేసుకొని యిచటికి వచ్చి కడపకు రైలుతో విచారణార్థం పంపియున్నారు. (బ. వి.)

బళ్లారిలో సత్యాగ్రహం

జిల్లా కాంగ్రెసు కార్యదర్శి అరెస్టుచేయబడలేదు

(స్వకీయ విలేఖరి)

బళ్లారి, జనవరి 23:—

కురుగోడు గ్రామములో నేడు సత్యాగ్రహ మొనర్చిన కే. రామచంద్రప్పగారు, జిల్లా కాంగ్రెసు (కర్ణాటక) కార్యదర్శి అరెస్టుచేయబడలేదు.

ఆదవాని డివిజనులో సత్యాగ్రహ మొనర్చినవారాగ్రంథరింతవరకూ అరెస్టుకాబడలేదు. రామచంద్రప్పగారితో వీరిసంఖ్య ఏడు వరకు వచ్చినది. కురుగోడు శిరిసప్ప పోలీసు సర్కిలులో నుండుటచేత, ఆదవాని పోలీసు డెప్యూటీ సూపరింటెండెంటుగారి అధికారమునకు లోనైవున్నది.

బళ్లారిజిల్లా సూపరింటెండెంటు అధికారము క్రిందనున్న రాయదుర్గములో ఒక సత్యాగ్రహి తన న్యూసెన్సు ఆక్టుక్రింద శిక్షింపబడెను; రాయదుర్గము తాలూకాలో ఇంతవరకూ అయిదురు సత్యాగ్రహులు డిఫెన్సు రూల్సుక్రింద శిక్షింపబడిరి.

అరెస్టుకాబడినవారు, కాలినడకను ఢిల్లీకి వెళ్లెదరనియు, దీనినిగూడ ముందుగా అధికారులకు తెల్పెదరనియు తెలిసినది.

భీమవరం

అరెస్టు - శిక్షలు

భీమవరం, జనవరి 23:—

ఈరోజున మధ్యాహ్నం 12 గంటలకు కొత్తపేట స్థలమున శ్రీ పెనుమెత్స వెంకట్రాజుగారు శివరావుపేటలో సత్యాగ్రహంచేయగా భీమవరం పోలీసువారిచే అరెస్టుకాబడి భీమవరం సబ్ డివిజనల్ మాజిస్ట్రేటువారిచే 4 మాసములు కఠినశిక్షరూ 400 జరిమానా విధించబడి (స) తరగతికి సిఫార్సు చేయబడ్డారు. జరిమానా చెల్లించనిచో మరి 3 మాసములు శిక్ష.

నడింపల్లి తిరుపతిరాజుగారు

ఈరోజునే తణుకుతాలూకా వేలంగి గ్రామంలో శ్రీనడింపల్లి తిరుపతిరాజుగారు సత్యాగ్రహం చేయగా అరెస్టుకాబడి పర్సాపురం సబ్ డివిజనల్ మాజిస్ట్రేటు వారిదగ్గర విచారణ నిమిత్తం తీసుకొనిపోబడిరి. (స్వ. వి.)

అమలాపురం

సత్యాగ్రహులకు శిక్షలు

అమలాపురం, జనవరి 23:—

నిన్నటిరోజున శ్రీ గోళేటి సూర్యనారాయణ, అవిడిలోను, వన్నెచింతలపూడి కాపురస్థులైన నడింపల్లి సూర్యనారాయణరాజుగారు, అనంతవరం కాపురస్థులైన నూకల సుబ్బారావుగారున్నూ వారిస్వగ్రామములలో సత్యాగ్రహము చేయగా పోలీసువారువారిని అరెస్టుచేసి అమలాపురం డివిజనల్ మేజిస్ట్రేటుగారి వద్దకు తీసుకొనివచ్చిరి. అందరును వారివారి నేరములకు ఒప్పుకొనగా వారికి యీ దిగువ శిక్షలు విధింపబడెను.

(1) శ్రీ జి. సూర్యనారాయణగారికి 6 మాసములు కఠినశిక్షయు రు. 200 లు జరిమానాయును, లేనిచో మరి 3 మాసములు కఠినశిక్ష.

(2) శ్రీ సూర్యనారాయణరాజుగారికి 2 మాసములు కఠినశిక్షమాత్రమే.

(3) శ్రీ నూ. సుబ్బారావుగారికి 2 మాసములు కఠినశిక్షయు రు 50/-లు జరిమానాయు, లేనిచో మరియొకమాసము కఠినశిక్ష.

ముద్దురను నిన్న సాయంత్రమే రాజమండ్రి తీసుకువెళ్లిరి. (స్వ. వి.)

శ్రీకాకుళం

చెండి అప్పలసూరిగారు

కణుగులవలస, జనవరి 23:—

శ్రీకాకుళంతాలూకా కణుగులవలస గ్రామవాస్తవ్యులును ఆంధ్రప్రావిన్షల్ కాంగ్రెసు మెంబరు అయిన శ్రీ చెండి అప్పలసూరిగారు 22-వ తేదీని ఉదయం 11 గంటలకు శ్రీకాకుళం రోడ్డు ఆమదాలవలస దేవాలయము వద్ద సత్యాగ్రహముచేయగా శ్రీకాకుళం సర్కిల్ ఇన్‌స్పెక్టరువారు అరెస్టుచేసి శ్రీకాకుళం సబుకలెక్టరువారియెదుట నిలిపిరి. శ్రీ కలెక్టరువారు బంగాళావద్ద విచారణసలిపి నాలుగు నెలలు కఠిన శిక్ష రూ 100 లు జరిమానా జరిమానా యివ్వనిచో 5 వారములు కఠినశిక్షవిధించి బి. క్లాసు యిచ్చి పొందూరు రైలుస్టేషనువద్ద స్యూనంజరులో సిక్కించి రాయపేలూరు సెంటరు జైలునకు పంపిరి. (ఒ. వి.)

దీవితాలూకా

అవనిగడ్డ, జనవరి 23:—

నేటివుదయం 8-30 గంటలకు అవనిగడ్డ శివారు బందలాయదెర్వులో ఆంధ్రపత్రికా విలేఖరి శ్రీ నిరుగోలు రాధాకృష్ణయ్యగారు యుద్ధ వ్యతిరేక వాక్యములు పలికినందున శ్రీబందరు సర్కిలు యిన్‌స్పెక్టరుగారు అరెస్టుచేసి విచారణ నిమిత్తం బందరు జాయింటు మేజిస్ట్రేటుగారి వద్దకు చల్లపల్లి మకాంకు తీసుకొని వెళ్లిరి. (స్వ. వి.)

ఉరవకొండ సత్యాగ్రహము

ఉరవకొండ, జనవరి 22:—

ఈనెల 20 వ తేది సోమవారం ఉదయం 10-30 గం॥ కు శ్రీ. యం. వి. నరసింహులుగారు ఉరవకొండలో హాస్పిటల్ సమీపమునుండు బయలు ప్రదేశమునందు యుద్ధ ప్రతికూల ప్రచారపు కేకలువేసినందున, హెడ్ కానిస్టేబిల్‌గారు వెంటనే అరెస్టుచేసి, మధ్యాహ్నం 1-30 గం॥ కు గుత్తికి తీసికొని వెళ్లిరి. శ్రీ డిప్యూటీ కలెక్టరు దొరగారు విచారణసల్పి 4 నెలలు కఠినశిక్ష, సి క్లాసుయిస్తు రు 100-0-0 నూరు రూపాయలు జరిమానా చెల్లింపనిచో మరి యొక నెల శిక్ష అనుభవించునట్లు తీర్పుచెప్పిరి. శుక్రవారం వరకు గుత్తి సబ్ జైలునందు వుంచునట్లు చేసినారు.

కడప జిల్లా

వి. ఆర్. సత్యనారాయణ గుప్తగారు

కడప, జనవరి 23:—

ఈ దినము రాజంపేట వాస్తవ్యులు పంచాయతీబోర్డు సభ్యులును, జమ్ములు విశిష్టరు అగు శ్రీ వి. ఆర్. సత్యనారాయణ గుప్తగారు పాలిగ్రామములలో యుద్ధప్రతికూల కేకలువేసి, సత్యాగ్రహ మొనర్చిరి. వారిని రాజంపేట సబ్ ఇన్‌స్పెక్టరుగారు వెంటనే అరెస్టుచేసి జాయింటు మేజిస్ట్రేటుగారైన శ్రీ కె. శ్రీనివాసన్ ఐ. సి. యస్. గారి యెదుట హాజరు పెట్టిరి. జాయింటు మేజిస్ట్రేటు 4 మాసములు కఠినశిక్షయు; రు. 300/- జరిమానాయును, జరిమానా చెల్లించనిచో మరి 3 నెలలు కఠినశిక్షయు యొసగిరి. "బి" క్లాసు ఇచ్చిరి.

బి. వెంకట సుబ్బారెడ్డిగారు

ఈదినమే రాజంపేట తాలూకా పెనగ గ్రామవాస్తవ్యులగు శ్రీ బి. వెంకటసుబ్బారెడ్డిగారు బాగిరెడ్డిపల్లి గ్రామంలో సత్యాగ్రహ మొనర్చినందులకు రాజంపేట జాయింటు మేజిస్ట్రేటుగారు ఇవనికి 6 నెలలు కఠినశిక్ష యొసగిరి.

వీరిద్దరిని ప్రభుత్వమువారినుండి ఉత్తరువు వచ్చువరకు రాజంపేట సబ్ జైలులోనే యుంచెదరు:—

తూ॥ గో॥ కాంగ్రెసు కార్యాలయం సోదా

పూర్తి వివరాలు

(స్వకీయవిలేఖరి)

కాకినాడ, జనవరి 23:—

నేటి యుదయము గం 9 లకు పోలీసు సర్కిలు ఇన్‌స్పెక్టరు పోలీసువారితోవచ్చి యిచ్చటి కాంగ్రెసు ఆఫీసును సోదా చేసెను. వారంటు చూపబడెను. జిల్లాకార్యదర్శి దర్శనందరాజుగారును తదితర కాంగ్రెసువారును గలరు. విదప అధ్యక్షుడు శ్రీ మంతెపాక రంగయ్యనాయుడుగారును కబురు తెలియగా వచ్చిరి. డిఫెన్సురూల్సు క్రింద అభ్యంతరముగానుండు కాగితములుండునేమోయని, ముఖ్యముగా ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమువారు సత్యాగ్రహము నిమిత్తము సత్యాగ్రహులకు పంపించునట్టి యుత్తరములు దొరకునేమో యని, యీ శోధన జరిగినట్లు తెలియుచున్నది. అట్టి కాగితములేమియు దొరకలేదు. జిల్లా కాంగ్రెసు సంఘపు నెల 9 రు సర్క్యులరున్ను మీటింగు నోటీసులున్ను రంగయ్యనాయుడుగారి సంతకముగలవానిని పోలీసువారు తీసికొనివెళ్లిరి. తరువాత వెంటనే కాకినాడ టౌను సబ్ ఇన్‌స్పెక్టరు రంగయ్యనాయుడుగారిలో గిలియంతయు శోధించిరి. "అభ్యంతరపు" కాగితము లేమియు దొరకలేదు. ఏమియు పోలీసువారు తీసుకువెళ్లలేదు.

తెనాలి తాలూకా

అరెస్టులు - శిక్షలు

తెనాలి, జనవరి 23:—

తెనాలి తాలూకా ఆలపాటి గ్రామంలో శ్రీ చుండూరు వెంకయ్యగారును, జంపని గ్రామంలో శ్రీ కోగంటి అప్పయ్యగారును, కంచర్లపాలెం గ్రామంలో శ్రీ చుక్కపల్లి వీరయ్యగారును గాంధీమహాత్ముని ఆజ్ఞానుసారం యుద్ధప్రతికూలవాక్యములు బహుచు సత్యాగ్రహము గావించిరి. తెనాలి డిప్యూటీ కలెక్టరు ఆర్. డి. పాలుగారు విచారించి ఇండియా రక్షణచట్టం ప్రకారం పై ముగ్గురికి ఒక్కొక్కరికి 4 మాసముల కఠినశిక్ష విధించిరి. పై ముగ్గురును గుంటూరు సబ్ జైలునకు తీసికొనిపోయిరి.

సవరణ

15-1-41 వ తేదీన సత్యాగ్రహ మొనర్చిన శ్రీ రావి అమ్మయ్యగారికిని శ్రీ నన్నపనేని వెంకటరావుగారికిని 6 వారముల సాధారణ శిక్షయు 500 లరూపాయిలు ఒకొక్కరికి జరిమానాయును, శ్రీ సత్తికొండ రామబ్రహ్మంగారికి 6 వారముల కఠినశిక్షయు 500 లరూపాయిల జరిమానాయును విధించిరి. (స్వ. వి.)

గుంటూరుకు పంపబడిన సత్యాగ్రహులు

1 రావెళ్ల బాపయ్య, 2 కామినేని పున్నయ్య, 3 ముసునూరి వ్యాసులు, 4 కాకుమాను వెంకట రామయ్య, 5 తమ్మా అప్పిరెడ్డిగార్లు. (స్వ. వి.)

నంద్యాల

బండారు నీలన్నగారు

నంద్యాల, జనవరి 23:—

శిరువెళ్ల తాలూకా యందలి మద్దూరు గ్రామమున బాగలమర్రి గ్రామ వాస్తవ్యులగు శ్రీయుత బండారు నీలన్నగారు నిన్నటి మధ్యాహ్నమున యుద్ధ వ్యతిరేక నినాదముల గావించి సత్యాగ్రహ మొనర్చుటచే అరెస్టు గావింపబడి స్థానిక జాయింటు మేజిస్ట్రేటుగారి యెదుట హాజరు పర్చిరి.

సాయంత్రమున జాయింటు మేజిస్ట్రేటుగారు శ్రీయుత నీలన్నగారిని విచారించి ఇండియా రక్షణచట్టము క్రింద నాలుగు మాసముల కఠినశిక్ష, రు 60/- జరిమానాయున్ను, జరిమానా చెల్లించనిచో మూడు మాసముల అదనపు కఠినశిక్షయున్ను విధించి, సి. క్లాసు నొసంగిరి.

కుప్పం

శ్రీ బి. రంగస్వామి నాయుడుగారు

కుప్పం, జనవరి 22:—

కుప్పం గ్రామంలో చిత్తూరుజిల్లా కాంగ్రెసుసంఘ సభ్యులు శ్రీ బి. రంగస్వామి నాయుడుగారు సత్యాగ్రహమొనర్చిరి. శ్రీ వారిని కుప్పంటౌను సబ్ ఇన్‌స్పెక్టరు అరెస్టుచేసిరి. వెంకటగిరికోటలో మకాంచేసియుండు చిత్తూరు రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు వారియెదుట హాజరుపరచిరి. రెవెన్యూ డివిజనల్ ఆఫీసరువారు శ్రీ నాయుడుగారికి 6 మాసములు కఠినశిక్ష 50 రూపాయలు జరిమానా విధించిరి. జరిమానా చెల్లించనిచో మరి రెండు నెలలు శిక్షనను భవించవలసినదిగా తీర్పుచెప్పిరి. తదనంతరం వారిని రాయవేలూరు తీసుకవెళ్లిరి. (స్వ. వి.)

అనంతపురము

శిక్షలు - అరెస్టులు

రాజశేఖరరెడ్డి, శేషయ్యశెట్టి

అనంతపురము, జనవరి 23:—

20 వ తేదీ సాయంకాలము అనంతపురము తాలూకా సలకంచెర్వులో సత్యాగ్రహ మొనర్చిన శ్రీ టి. రాజశేఖరరెడ్డిగారిని పోలీసులు అరెస్టుచేసుకొని అనంతపురమునకు తీసుకొనివచ్చిరి.

21 వ తేదీ సాయంకాలము చక్రాయపేట బండమీదపల్లి గ్రామములో శ్రీ కల్లమడి శేషయ్యశెట్టిగారు ప్రజాసమూహము ఎదుట యుద్ధవ్యతిరేకవచనములాడి సత్యాగ్రహ మొనరించినందున అరెస్టు చేయబడి అనంతపురమునకు తీసుకొనివచ్చిరి.

సబ్ డివిజనల్ మేజిస్ట్రేటుగారు కళ్యాణదుర్గం కాంపులో నుండుటచే పై ఇద్దరు సత్యాగ్రహులను అచటికి తీసుకొనిపోయిరి. విచారణ అనంతరము రాజశేఖర రెడ్డిగారికి 4 నెలల సి. క్లాసు కఠినశిక్ష వేయబడెను. శేషయ్యశెట్టిగారికి 4 నెలల బి. క్లాసు శిక్షయున్ను పైగా 100 రు.లు జుల్మానా విధింపబడెను.

మానేపల్లి తిమ్మారెడ్డి

హిందూపురం తాలూకా, మానేపల్లి గ్రామములో 21-1-41 దేదీ సత్యాగ్రహ మొనర్చినయం. తిమ్మారెడ్డిగారిని అనంతపురం సబ్ డివిజనల్ మేజిస్ట్రేటుగారు కల్యాణదుర్గం క్యాంపులో విచారణజరిపి నాలుగునెలలశిక్ష విధించిరి.

శ్రీ ఎ. నారాయణప్ప అరెస్టు

అనంతపురము మునిసిపల్ కౌన్సిలు సభ్యులును, పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడును నగు శ్రీ ఎ. నారాయణప్పగారు నిన్న సాయంకాలము అనంతపురము జార్జి పేటలో సత్యాగ్రహ మొనర్చిరి. నారాయణప్పగారు తక్షణమే అరెస్టు చేయబడలేదు గాని రెండు గంటల తర్వాత వారి యింటియందు అరెస్టు చేయబడి ఈ దినము ఉదయము కల్యాణ దుర్గం క్యాంపులో నున్న అనంతపురము సబ్ డివిజనల్ మేజిస్ట్రేటుగారి వద్దకు విచారణ కొరకు తీసికొనిపోబడిరి. (స్వ. వి.)

జమ్మలమడుగు

విచారణలు-శిక్షలు

జమ్మలమడుగు, జనవరి 22:— ఈదినం జమ్మలమడుగు డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేటుగారు, కొండాపురం క్యాంపునందు, 19 వ తేది ప్రొద్దుటూరులో సత్యాగ్రహ మొనర్చిన శ్రీ ఎద్దుల వెంకటనారాయణరెడ్డి, 21 వ తేది ఉమ్మారెడ్డిపల్లెలో సత్యాగ్రహమొనర్చిన శ్రీ కె. పి. నరసింహులుశెట్టి (తా॥ కాం॥ కం॥) 22 వ తేది పెద్దశెట్టిపల్లెలో సత్యాగ్రహ మొనర్చిన ఎద్దుల వెంకటసుబ్బారెడ్డిగార్లను విచారించి యొక్కొకరికి ఆయిదేసి మాసముల కఠినశిక్ష విధించిరి. శ్రీ వెంకటసుబ్బారెడ్డిగారికి మాత్రం రూ. 200/- జరిమానా విధించిరి. పై ముగ్గురిని జమ్మలమడుగు సబ్ జైలు నందు రిమాండులో నుంచియున్నారు. (స్వ. వి.)

మదనపల్లి

టి. బి. సుబ్బరావుగారికి శిక్ష

మదనపల్లి, జనవరి 23:—

టి. బి. సుబ్బరావు అను యువకుడు మదనపల్లిలో యీవేళ మధ్యాహ్నం యుద్ధవ్యతిరేక కేకలుపేసి సత్యాగ్రహం చేసినందున పోలీసు ఇన్‌స్పెక్టర్ కోదండరామనాయుడుగారు అరెస్టుచేసి, జాయింటు మేజిస్ట్రేటు శ్రీ ఎం. శేషాద్రి, ఐ. సి. యస్. గారి యెదుట హాజరుపెట్టిరి. శేషాద్రిగారు విచారణచేసి రెండు నెలలు కఠినశిక్షయు సి క్లాసును యొసగిరి. సుబ్బరావును వెల్లూరు జైలునకు తీసికొనిపోయిరి. (స్వ. వి.)

ఏలూరు

ఏలూరు, జనవరి 23:—

గుండుగొలను గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వి. సత్యనారాయణగారు నేడు ఉదయం గుండుగొలను గ్రామంలో సత్యాగ్రహ మొనర్చిరి. భీమడోలు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ జె. వెంకయ్యనాయుడుగారు వారిని రెఅస్టుగావించి ఏలూరు సబ్ డివిజనల్ మాజిస్ట్రేటుగారి యెదుట హాజరుపర్చిరి. వారికి 4 మాసములు కఠినశిక్ష సి క్లాసు యొసగబడెను. (స్వ. వి.)

(మిగత ఆంధ్రదేశ సత్యాగ్రహ వార్తలను 7 వ పేజి చూడుడు)

"బావుంది, బావుంది.....
ఓవల్టయిన్
రస్కులవంటివి ఇంకోటి లేదు"
మీ పిల్లలను "ఓవల్టయిన్" రస్కుల పరమ శ్రేష్ఠమైన లాభములను పొందనిండు. అవి సహితనములోను, బాల్యములోను, బలమునిచ్చును. భవిష్యత్తులో ముఖముగా పనికివచ్చు మంచి పండ్లు అందమైన నోరు యొసగును.
పండ్లు వచ్చుసమయములో, కరకరలాడు "ఓవల్టయిన్" రస్కులు స్వభావ సిద్ధముగ కొరుకుట అలవాటుచేయుటకు చిగుళ్లనుంచి తేలికగాను, సుఖముగాను పండ్లు వచ్చుటకు తోడ్పడును.
పొట్టతీయని గోధుమపిండితో తయారుచేయబడిన పష్టికరమగు "ఓవల్టయిన్"రస్కులలో అవసరమైన విటమిన్లు ఆరోగ్యము నిచ్చు యితర ఆహారపదార్థములు ఎక్కువగా కలవు.
'ఓవల్టయిన్' రస్కులు
'OVALTINE' RUSKS
అన్ని స్టోరులలోను, కెమిస్టులవద్దను దొరుకును.
డిస్ట్రిబ్యూటర్సు:—గ్రహాముస్ ట్రేడింగ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్., 16, బ్యాంకు స్ట్రీట్, బొంబాయి మరియు కలకత్తా, కరాచీ, మద్రాసు, రంగూన్.
RV/6/41



ఆఖరు తరుణము—ఒక్కొక్క గడియారము రూ 5/-
క్రొత్తడిజైన్లు, 5 సం॥లు గ్యారంటీ. క్రోమియం కేసులో రూ 5/- 10 సం॥ గ్యారంటీ. 4 జూయల్సు రోల్డుగోల్డు స్టేటెడ్ గడియారం రూ 7/- లు. ప్యాకింగు తపాలాఖర్చులు రూ 0-10-0. ఒకసారి 3 గడియారములకు పోస్టేజి ఉచితము. 6 గడియారములకు ఒక చేతిగడియారం ఉచితము. గడియారం నెంబరును వ్రాయుము. పనిచేయనట్లు 7 రోజులలో నిరూపించిన ఖరీదువాపసు. క్యాటలాగు ఉచితము.
H. DAVID & Co., (Sec. 13) Post Box No. 11424, CALCUTTA.

బ్లూ గిలెట్ బ్లేడ్లు


● శ్రేష్ఠమైనవి—మరియు చవకైనవి! సుఖమైన క్షౌరము? మితవ్యయముతో కూడిన క్షౌరము? అనే బ్లూ గిలెట్స్ మీకు యిచ్చేది. ఆ పరుసైన అంచులు మీకు ప్రతి క్షౌరము సుఖముగాను, సులభముగాను, మెత్తగాను చేయును. ఇది ఎక్కువకాలం పని చేయుట చే మీకు ఎక్కువ క్షౌరములు చేసుకొనుటకు వీలయి డబ్బును ఆదా చేయును.
1.B.3.

ఇన్‌స్యూర్ చేయుడు || ఏజంటుగ నుండుడు
అంతటను అందరిచేతను మొదటిరకపు కంపెనీలలో నొకటి యని భావింపబడుచున్న మా కంపెనీలో!
ఈ మనుష్యజీవితమున 'మనము పీని నిటుల చేయవలెనని నిర్ణయించుకొని, ఆ నిర్ణయప్రకారము ప్రవర్తించుటే జీవిత పరమార్థము, అట్టి నిర్ణయ విషయములలో ధన మార్జించుట యనునదొకటి. అనుకొన్నటుల ధనార్జన చేసి, దానిని బందోబస్తుచేయవలసినయెడల సులభవాయిదాలలో జీవితభీమాకు డబ్బు చెల్లించుటే సరియైన మార్గము.
ఒక్కొక్క సంవత్సరమును వేలకొలది పెద్దలు తమ వృద్ధాప్యమునకును, తమ్ము నమ్ముకొని యుండు వారకులకును ఉపయోగపడుటకై మిక్కిలి దృఢమైనదియు, సర్వజన ప్రీతిని బొందినదియు నైన
'ఇండస్ట్రియల్ అండ్ ప్రూడెన్షియలు'లో
ఇన్‌స్యూర్ చేసి తద్వారా వారి ద్రవ్య ధారమునకు పునాది వేయుచున్నారు.
ఆలస్యముచేయవలదు!
వివరములకు వ్రాయుడు:—
The Industrial & Prudential Assce. Co, Ltd.
స్థాపితము: 1913
ప్రధాన కార్యాలయము: బొంబాయి.
మద్రాసు బ్రాంచి 167, మౌంట్‌రోడ్డు.

Printed Published & by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street Madras.